మన ప్రియతమ ప్రధాన మంత్రి
శ్రీ. నరేంద్ర మోదీ గారికి
స్వాగతం.. సుస్వాగతం..!
గౌ॥ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ. బిశ్వ భూషణ్ హరిచందన్ గారు, గౌ॥ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారి సమక్షంలో రూ.10,742 కోట్ల వ్యయంతో చేపట్టిన వివిధ ప్రాజెక్టులకు నేడు విశాఖపట్నంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్న గౌ॥ ప్రధాన మంత్రి శ్రీ. నరేంద్ర మోదీ గారు

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

మన ప్రియతమ ప్రధాన మంత్రి
శ్రీ. నరేంద్ర మోదీ గారికి..
స్వాగతం.. సుస్వాగతం..!
బహిరంగ సభ
నేడు ఉదయం 10:30 గంటలకు విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో..


epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
12-11-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 282, పేజీలు : 10+4 వెల : 6.50

ఆంధ్రప్రదేశ్ ప్రగతికి అండగా నిలుస్తూ..
వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి విశాఖపట్నం విచ్చేస్తున్న
మన ప్రియతమ ప్రధాన మంత్రి
శ్రీ. నరేంద్ర మోదీ గారికి
స్వాగతం.. సుస్వాగతం..!


గౌ॥ శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి


గౌ॥ శ్రీ. నరేంద్ర మోదీ
భారత ప్రధాన మంత్రి

గౌ॥ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ. బిశ్వ భూషణ్ హరిచందన్ గారు,
గౌ॥ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారి సమక్షంలో
రూ. 10,742 కోట్ల వ్యయంతో చేపట్టిన వివిధ ప్రాజెక్టులకు
నేడు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్న
గౌ॥ ప్రధాన మంత్రి శ్రీ. నరేంద్ర మోదీ గారు
విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఉదయం 10 : 30 గంటలకు బహిరంగ సభ..



## శంకుస్థాపనలు

రూ. 460 కోట్లతో విశాఖపట్నం రైల్వే స్టేషన్ ఆధునికీకరణ

రూ. 3,778 కోట్లతో రాయ్‌పూర్ - విశాఖపట్నం
ఎకనమిక్ కారిడార్ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణ పనులు

రూ. 566 కోట్లతో కాన్వెంట్ జంక్షన్ నుంచి షీలానగర్ వరకు రహదారి నిర్మాణ పనులు

రూ. 152 కోట్లతో విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ ఆధునికీకరణ, అప్‌గ్రేడేషన్

రూ. 2,658 కోట్లతో గెయిల్ ఆధ్వర్యంలో
శ్రీకాకుళం - అంగూల్, నేచురల్ గ్యాస్ పైప్‌లైన్ ప్రాజెక్టు నిర్మాణం..

## ప్రారంభోత్సవాలు

రూ. 211 కోట్లతో పూర్తి చేసిన నరసన్నపేట - పాతపట్నం రహదారి
అభివృద్ధి పనులు జాతికి అంకితం..

రూ. 2,917 కోట్లతో నిర్మించిన
ఓఎన్‌జీసీ - యూ ఫీల్డ్ ఆన్‌షోర్ డీప్ వాటర్ బ్లాక్ ప్రాజెక్ట్ జాతికి అంకితం..



గమనిక: ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు.

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



మౌలానా అబుల్‌కలామ్, వైఎస్ విగ్రహాలకు నివాళులర్పిస్తున్న సిఎం జగన్

# ముస్లింల సంక్షేమానికి మరో రెండడుగులు

స్వాధీనపరిచే కార్యక్రమం చేపట్టామన్నారు. ఇప్పటికే 580 ఎకరాల అన్యాక్రాంతమైన భూమిని స్వాధీనం చేసుకున్నామన్నారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు అన్ని వివరాలను డిజిటలైజేషన్ చేస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 3,772 ఆస్తులకు సంబంధించి డిఫరెన్షియల్ గ్లోబల్ పొజిషనింగ్ సర్వేపూర్తిచేసి వాటికి కంచె వేసే ప్రొటెక్ట్ చేసే కార్యక్రమం కూడా జరుగుతోందని వివరించారు. హిమామ్‌లు, మౌజమ్‌లకు సంబంధించిన వివరాలను డిప్యూటీ సిఎం అంజాద్ బాషా చెప్పారని అన్నారు. నమాజ్‌కు సమయం అవుతున్న నేపథ్యంలో ఇంకా ఎక్కువ సమయం తీసుకోవద్దని ఒకే ఒక్క చిన్న విషయం చెప్పి ముగిస్తానని, ఇవాళ అందరూ ఒక్కటి గుర్తుపెట్టుకోవాలని, ఈ ప్రభుత్వం మీది అనేది గుర్తుపెట్టుకోండి అన్నారు. అన్నిరకాలుగా తోడుగా ఉంటానని మీకుటుంబ సభ్యుడిగా తెలియజేస్తున్నానని అన్నారు. స్థానిక గుంటూరు తూర్పు ఎమ్మెల్యే ముస్తఫా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్‌కు సంబంధించి రూ.287కోట్లు కావాలని అడిగారని, అది ఇప్పటికే మంజూరు చేశామన్నారు. ఆర్వోబీ శంకర్‌విలాస్ సెంటర్ రూ.131కోట్లు కావాలని అడిగారని, దీనికిసంబంధించి అడుగులు వేగంగా పడుతున్నాయని తెలిపారు.త్వరలోనే ఈ ప్రాజెక్టు మొదలవుతుందని తెలిపారు. ముస్లీం కౌన్సెలింగ్‌హాలు, లైబ్రరీసెంటర్ గుంటూరువెస్ట్‌లో కావాలని కోరారని, ఇది కూడా మంజూరు చేస్తున్నానని సిఎం ప్రకటించారు.


## ఏపిపిఎస్సీ గ్రూప్-1, ప్రిలిమినరీ పరీక్ష తేదీల్లో మార్పు

**విజయవాడ,నవంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీపీఎస్సీ గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్ష తేదీల్లో మార్పు చోటు చేసుకుంది. వాస్తవానికి డిసెంబర్ 18న జరగాల్సి ఉంది. ఈ పరీక్షను పాలనా పరమైన కారణాలతో మరో తేదీకి మార్పు చేస్తున్నట్లు ఏపీపీఎస్సీ ప్రకటించింది. ఈ పరీక్ష నిర్వహణకు అధికారులు కొత్త తేదీని నిర్ణయించారు. వచ్చే ఏడాది జనవరి8న గ్రూప్–1 ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించనున్నట్లు ఏపీపీఎస్సీ కార్యదర్శి హెచ్. అరుణ్‌కుమార్ ఓ ప్రకటనలో వెల్లడించారు. ఇంతక ముందు నిర్ణయించిన షెడ్యూల్ టైమింగ్స్ ప్రకారమే ఈ పరీక్ష నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.నిరుద్యోగులు ఎంతోకాలం నుంచి ఎదురు చూస్తున్న గ్రూప్–1 ఉద్యోగాల భర్తీకి సెప్టెంబర్ నెలాఖరులో ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే!.మొత్తం 92 గ్రూప్–1,ఉద్యోగాల భర్తీకి సెప్టెంబర్ నెలాఖరులో ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసింది. మొత్తం 92 గ్రూప్–1పోస్టులను భర్తీచేసేందుకు అక్టోబరు13నుంచి నవంబర్ 5వరకు ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించారు.

# 800 కోట్లు

అంచనా వేసిన గడువుకు కొద్ది రోజులే ఉండటంతో ప్రస్తుతం ట్రెండింగ్ అవుతోంది. 1950 తర్వాత తొలిసారిగా 2020లో ప్రపంచ జనాభా పెరుగుదల ఒక శాతం కంటే తక్కువగా పడిపోయిందని ఐక్యరాజ్య సమితి పేర్కొంది. 2050 నాటికి అంచనా వేసిన జనాభాలో సగానికిపైగా పెరుగుదల కేవలం ఎనిమిది దేశాల్లోనే కేంద్రీకృతమై ఉంటుందని నివేదిక తెలిపింది. అవి కాంగో, ఈజిప్ట్, ఇథియోపియా, ఇండియా, నైజీరియా, పాకిస్థాన్, ఫిలిప్పీన్స్, టాంజానియా. ప్రపంచ జనాభా 2030లో సుమారు 8.5 బిలియన్లకు, 2050లో 9.7 బిలియన్లకు, ఆపై 2080లలో గరిష్టంగా 10.4 బిలియన్లకు చేరుకుని 2100 వరకు ఆ స్థాయిలోనే ఉంటుందని ఐక్యరాజ్యసమితి ఇటీవల అంచనా వేసింది. మెజారిటీ సబ్ సహారా ఆఫ్రికన్ దేశాలు, అలాగే ఆసియా, లాటిన్ అమెరికా, కరేబియన్‌లోని కొన్ని ప్రాంతాలు ఇటీవలి సంతానోత్పత్తి క్షీణత ఫలితంగా జనాభా వైవిధ్యం ఉందని తెలిపింది. దీని కారణంగా పని చేసే వయస్సు జనాభా నిష్పత్తిలో పెరుగుదల తలసరి వేగవంతమైన ఆర్థిక వృద్ధికి అవకాశాన్ని అందిస్తుంది. మన వైవిధ్యాన్ని జరుపుకో వడానికి, మన ఉమ్మడి మానవత్వాన్ని గుర్తించడానికి, జీవితకాలాన్ని పొడిగింపు, మాతాశిశు మరణాల రేటును నాటకీయంగా తగ్గించిన ఆరోగ్యంలో పురోగతిని చూసి ఆశ్చర్యపోవడానికి ఇది ఒక సందర్భం అని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో సుస్థిరత, స్థిరమైన లక్ష్యాల బాధ్యతపై కూడా గుటెరస్ ప్రస్తావించారు. ఇది మన గ్రహం పట్ల శ్రద్ధ వహించడానికి మన భాగస్వామ్య బాధ్యతను గుర్తు చేస్తుంది. ఒకరికొకరు మన కట్టుబాట్లను మనం ఇంకా ఎక్కడ కోల్పోతున్నామో ప్రతిబింబించే క్షణం అని పేర్కొన్నారు.






# హైదరాబాద్ స్కైరూట్ తర్వాత చెన్నై అగ్నికుల్ ప్రైవేట్ ప్రయోగం

## కీలక పరికరాలు అందజేసిన ఇస్రో

**శ్రీహరికోట (తడ), నవంబరు 11 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి ప్రైవేటు రాకెట్ల ప్రయోగాలు మళ్లీ మళ్లీ జరగబోతున్నాయి. ఈ నెల 16లోగా హైదరాబాద్ స్కై రూట్ సంస్థ రాకెట్ ప్రయోగం జరిగిన అనంతరం చెన్నైకి చెందిన అగ్నికుల్ వారి ప్రైవేటు ప్రయోగం షార్‌నుంచి జరగనుంది. ఇది స్కై రూట్ వారి రాకెట్ కన్నా చిన్నది. ఇందులో ఉపయోగించే ఫ్లైట్ టెర్మినేషన్ సిస్టం (ఎఫ్‌టీఎస్) పరికరాలను ఇస్రో శాస్త్రవేత్తలు ఈ సంస్థ నిర్వాహకులకు ఇటీవల అందజేశారు. త్రివేండ్రంలోని విక్రమ్ సారాబాయ్ స్పేస్‌సెంటర్ డైరెక్టర్ ఉన్ని కృష్ణన్ నాయర్, ఇన్ స్పేస్ నిర్వాహకుల ఆధ్వర్యంలో వీటిని అందజేశారు. ఇది సబ్ ఆర్బిటల్ లాంచర్‌గా నిర్వాహకులు తెలిపారు. చెన్నైలోని స్పేస్ టెక్నాలజీ స్టార్టప్ లలో అగ్నికుల్ కాస్మోస్, ఇన్ స్పేస్‌లు కూడా ఉన్నాయి. వీరితో ఒప్పందం ప్రకారం ఇస్రో ప్రైవేటు రాకెట్‌ను శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి ప్రయోగించడానికి సిద్ధమవుతోంది. అయితే దీనికి సంబంధించి సమయం ఇంకా నిర్ధారణ కాలేదు. ప్రస్తుతం తక్కువ ఎత్తులో ప్రయోగించనున్న ఈ రాకెట్‌కు సంబంధించిన ట్రాకింగ్ సిస్టంల గురించి ముందస్తు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

# రాష్ట్ర ప్రణాళికా వైస్ చైర్మన్‌గా మల్లాది విష్ణు

**విజయవాడ, నవంబరు 11, ప్రభాతవార్త :** ఆంధ్ర రాష్ట్ర ప్రణాళికా బోర్డు అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన మల్లాది విష్ణును శుక్రవారం అమరావతి సచివాలయం 5వ బ్లాకులోని ఆయన నూతన చాంబరులో ఏపి ఎమ్మార్పిఎస్ వర్కింగ్‌ప్రెసిడెంట్ మేదర సురేష్ కుమార్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మేదర సురేష్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చూపిన బాటలో నియోజకవర్గ ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉండే అజాత శత్రువు, మన సున్న నాయకుడు, ఎస్సీ,ఎస్టీ, పేద బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందేలా నిత్య ప్రజల మనస్సుల్లో ఉండే నాయకుడు మల్లాది విష్ణువర్ధన్ మరిన్ని ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని, ఆయనకు సముచితస్థానం కల్పించిన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పాల ట్యాంకర్‌ను ఢీకొన్న కారు

మృతి చెందారు. కారు వేగంగా ట్యాంకర్‌ను ఢీకొనడంతో కారు ట్యాంకర్ వెనుకవైపు దూసుకువెళ్ళింది. దీంతో సంఘటనా విషయం తెలుసుకొన్న పోలీసులు అక్కడికి చేరుకొని జెసిబి సహాయంతో అతికష్టంపైన కారును బయటికి లాగా అందులో ఇరుక్కుపోయిన ముగ్గరి మృతదేహాలను వెలుపలికి తీశారు. అనంతరం అతికష్టంపైన సాయంత్రానికి మృతుల వివరాలను తెలుసుకొని బంధువులకు సమాచారం అందించారు. మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు. ఇదిలా వుండగా సంఘటనా స్థలాన్ని చిత్తూరు జిల్లా ఎస్పీ రిశాంత్‌రెడ్డి, ఎఎస్పీ శ్రీనివాసరావు, చిత్తూరు డిఎస్పీ శ్రీనివాసమూర్తిలు పరిశీలించారు. వీరి వెంట చిత్తూరు రూరల్ వెస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరెడ్డిలు వున్నారు.

# లోకేష్ పాదయాత్ర

మూలకారకమని స్పష్టం చేసింది.దీంతో చంద్రబాబు 2019 ఎన్నికల నాటికి బిజెపి, జెఎస్పీలను దూరంగా పెట్టే ఎన్నికలకు వెళ్ళారు.ఈ పరిణామాల నడుమ వైఎస్ జగన్ పాదయాత్రను నిర్వహించడం,పరిమిత కాల ఆందోళనలు నిర్వహించారు.దీని వలన ప్రతికూల ప్రభావం ఉంటుందని ఆయన సన్నిహిత సర్వే సంస్థలు తెలిపినా అమరావతి రాజధాని, పసుపు– కుంకుమ,రైతు రుణాల మాఫీ,పట్టిసీమ, పోలవరం కలిసి వస్తాయన్న చంద్రబాబు తన అనుకూల మాధ్యమాలనే విశ్వసించారు.ఎన్నికల అనంతరం కుడా ఫలితాలు వెల్లడయ్యే వరకు ఆయన అపధర్మ ముఖ్యమంత్రిగానే గెలుస్తాననే నమ్మకంతో కొన్ని నిర్ణయాలు తీసుకునే ప్రయత్నం చేసారు.అయితే ఎన్నికల్లో పూర్తి ప్రతికూలపరిస్థితులు వచ్చాయి,ఈ క్రమంలో చంద్రబాబు తన పాతమిత్రులైన వామపక్షాలు, జెఎస్పీతో కలిసి పొత్తుతో ముందుకు వెళ్తారనే కథనాలు బలీయంగా ప్రచారంలోకి వస్తున్నాయి,బిజెపితో ఆయన జట్టుకట్టే అవకాశాలున్నట్లు చెబుతున్నాయి. ఈ పరిణామాల మధ్య చంద్రబాబు గతంలో తనకు నిర్మోహమాటంగా సలహా ఇచ్చిన కొన్ని సర్వేసంస్థల సూచనలను పాటించాలని నిర్ణయించుకున్నారంటున్నారు.టీడీపీకి జనంలో గతంలో ఉన్న చర్మిషా మళ్లీ రావాలంటే తిరిగి పాదయాత్ర చేపట్టాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం.ఆరోగ్యం పరిస్థితుల రీత్యా ఈ పర్యాయం పాదయాత్ర బాధ్యతను తన కుమారుడు నారా లోకేష్‌కు అప్పగించారంటున్నారు. లభించిన సమాచారాన్ని అనుసరించి,2023 జనవరి 27 నుంచి లోకేష్ పాదయాత్రను ప్రారంభించనున్నట్లు టీడీపీ అధిష్టాన వర్గాల సమాచారం. చిత్తూరు జిల్లా కుప్పం నుంచి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం వరకు లోకేష్ నడవనున్నట్లు సమాచారం. పాదయాత్ర దా ్వరా జగన్ ప్రభుత్వ వైఫల్యాలు,అమరావతినే రాజధానినే కొనసాగించడం వంటి అంశాలపై నారా లోకేష్ ప్రజలకు వివరిస్తారు.

# రూ.15వేల కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపన

కేంద్ర, రాష్ట్ర బలగాలన్నీ కలిపి దాదాపు పదివేల మంది పాలు పంచుకుంటున్నారు. ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాల నుంచి జనాన్ని పెద్ద ఎత్తున తరలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. సభలో ప్రధాని దాదాపు 40 నిమిషాలు ప్రసంగిస్తారని సమాచారం. ప్రధాని విశాఖ పర్యటన ఖరారు అయినప్పటి నుంచి రైల్వే జోన్‌పై కీలక ప్రకటన వచ్చే అవకాశం ఉందనే చర్చ నడుస్తోంది. ఇప్పటికే విశాఖ చేరుకున్న తూర్పుకోస్తా రైల్వే జనరల్ మేనేజర్, రైల్వే స్టేషన్, వాల్తేర్ జీఎం వైర్‌లెస్ కాలనీ, ఇతర స్థలాలను సందర్శించారు. ప్రధాని లేదా రైల్వే మంత్రి రైల్వే జోన్ కార్యాలయాన్ని ప్రారంభించే అవకాశాలున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో విశాఖ వాసులతో పాటు రా ష్ట్ర ప్రజల్లో ఉత్కంఠ నెలకొంది.

# మంచి రోజులు వస్తాయి: పవన్

ఉంది. అయితే మధురై నుంచి విశాఖ చేరుకోవాల్సిన ప్రధాని విమానం ప్రతికూల వాతావరణం కారణంగా గంట ఆలస్యమైంది. దీంతో ప్రధాని ముందుగా పవన్‌తో అరగంటకు పైగా భేటీ అయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ 8ఏళ్ళ తరువాత ప్రధానితో తాము సమావేశమయ్యానని, భవిష్యత్‌లో మంచి రోజులు వస్తాయని అనుకుంటున్నానని ముక్తసరిగా మాట్లాడారు.

# 'ఈజ్ అఫ్ డూయింగ్ బిజినెస్'లో రాష్ట్రం నంబర్ వన్

ఉండాలి. వాల్యూ ఎడిషన్ ద్వారా అది సాధ్యమవుతుందని, 26ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లును 3450 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రాణాళిక రచించింది. దీనివల్ల ప్రతి జిల్లాలో ఉన్న రైతులకు మేలు చేయడమే కాకుండా దాదాపు 33వేల ఉద్యోగాలు కూడా కల్పించగలుగుతాం. ఇందులో ఫేజ్–1కు సంబంధించి 10యూనిట్లు కోసం 1250 కోట్ల పెట్టుబడితో ఏర్పాటుచేసే కార్యక్రమాలకు డిసెంబరు, జనవరిలో శంకుస్థాపన చేయనున్నాం. ఇవన్నీ పూర్తయితే రాబోయే రెండు మూడేళ్లలో మొత్తం 26 అందుబాటులోకి వస్తాయి. తద్వారా రాష్ట్రవ్యాప్తంగా రైతన్నలకు పెద్ద వరంగా మారుతుందని సీఎం జగన్ తెలిపారు. **దేశంలోనే కాదు, ఆసియా ఖండంలోనే అంధ్రప్రదేశ్ నెంబర్ 1 : ఐటీసీ చైర్మన్ సంజీవ్ పూరి :** ఈఫ్లాంట్ తొలిదశ పూర్తయిందని, రెండోదశ కూడా మరో 15 నెలల్లో పూర్తవుతుందని, అది కూడా పూర్తయితే దేశంలోనేకాదు, అసియా ఖండంలోనే అతిపెద్ద సుగంధ ద్రవ్యాల ప్రాసెసింగ్ ఫ్లాంట్ మన రాష్ట్రంలోనే ఉంటుందని ఐటీసీ చైర్మన్ సంజీవ్ పూరి చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సంజీవ్ పూరి ప్రశంసించారు. ఈ ఫ్లాంట్‌ప్రాంతంలో ఉన్న 14 వేల మంది రైతులకు గొప్ప వరంగా మారుతుందని, నవంబరు 2020లో ఈ ఫ్లాంట్ నిర్మాణం ప్రారంభించామని, ఇది నవంబరు 2022 అంటే కేవలం 24నెలల కాలంలోనే ఈ ఫ్లాంట్ నిర్మాణం పూర్తయిందని, అందుబాటులోకి వచ్చిందని వివరించారు. ఇంత వేగంగా అడుగులు పడ్డాయంటే రాష్ట్రప్రభుత్వ సహకారంఎంతఉందనేది అర్థమవుతుందని పేర్కొన్నారు. **సిఎం జగన్ నాయకత్వంలో రాష్ట్రం ముందడుగు: మంత్రి విడదల రజనీ:** మన రాష్ట్రం దేశంలోనే ఇతర రాష్ట్రాల కన్నా అభివృద్ధిలో ఇతర రంగాలలో ముందుందని మంత్రి విడదల రజనీ అన్నారు. తన నియోజకవర్గంలో ఐటీసీ సంస్థ గ్లోబల్ స్పైసస్ ప్రాసెసింగ్ ఫెసిలిటీ యూనిట్ ప్రారంభించడం శుభపరిణామమన్నారు. ఈ సందర్భంగా దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డిని మనం గుర్తుచేసుకోవాలన్నారు. ఈ ప్రాంతానికి స్పైసస్ పార్కురావడానికి కేంద్రాన్ని ఒప్పించి సాధించిన ఘనత అయనదే అన్నారు. అయన అడుగుజాడల్లోనే సిఎం జగన్ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. వైద్యా ఆరోగ్య రంగంలో దేశంలోనే అగ్రగామిగా ఉన్నామని, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో కూడా ముందువరసలో ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కారుమూరి నాగేశ్వరరావు, అంబటి రాంబాబు, పార్లమెంట్ సభ్యులు శ్రీకృష్ణదేవ రాయలు, ఎమ్మె ల్యేలు నంబూరి శంకరరావు, కిలారు రోశయ్య, బొల్ల బ్రహ్మానాయుడు, కాసు మహేష్‌రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివా సరెడ్డి, పిన్నెలి రామకృష్ణారెడ్డి, అళ్ళ రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరెడ్డి,పల్నాడు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్, ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐదుగురికి విముక్తి

దల చేయాలని కోరుతూ దోషులు నళిని, రవిచంద్రన్ తదితరులు సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ బి.వి.నాగరత్నతో కూడిన ధర్మాసనం, పేరరివాళన్ కేసులో తీర్పే వీరికీ వర్తిస్తుందని స్పష్టం చేసింది. వీరిద్దరితో పాటు మిగతా నలుగురు రాబర్ట్ పయాస్, జయకుమార్, మురుగన్, శాంతన్ విడుదలకు కూడా కోర్టు ఆదేశించింది. ఇతర కేసుల్లో వీరికి జైలు శిక్ష అవసరం లేకపోతే, వారిని జైలు నుంచి విడుదల చేయాలని న్యాయస్థానం స్పష్టం చేసింది. వీరిని విడుదల చేసేందుకు తమిళనాడు ప్రభుత్వం సుముఖత చూపడంతో పాటు సోనియా గాంధీ కుటుంబం నుంచి కూడా వ్యతిరేకత రాకపోవడంతో సుప్రీంకోర్టు ఈ కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని, ప్రతివాదులుగా ఉన్న కేంద్రం సహా అందరి అభిప్రాయాలను స్వీకరించిన తర్వాతే దోషుల విడుదలకు ఉత్తర్వులు ఇస్తున్నట్లు కోర్టు స్పష్టం చేసింది. ప్రస్తుతం పేరరివాళన్ మినహా మిగతా ఆరుగురు దోషులు తమిళనాడులోని వేలూరు జైల్లో శిక్ష అనుభవిస్తున్నారు.

1991 ము 21ర తమిళనాడులోని శ్రీపెరంబదూరులో ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న రాజీవ్ గాంధీపై ధను అనే మహిళ ఆత్మాహుతి దాడికి పాల్పడిన విషయం విదితమే. ఈ దుర్ఘటనలో రాజీవ్ గాంధీతో పాటు మరో 14 మంది మృత్యువాత పడ్డారు. ఈ కేసులో ఏడుగురిని దోషులుగా తేలుస్తూ 1998లో వారికి ఉగ్రవాద వ్యతిరేక కోర్టు మరణ శిక్ష విధించింది. అయితే ఆ మరుసటి యేడాదే పేరరివాళన్‌తో పాటు శాంతన్, మురుగన్ మరణశిక్షను జీవితఖైదుగా తగ్గించింది. ఇక సోనియా గాంధీ జోక్యంతో 2000 సంవత్సరంలో నళిని మరణశిక్షను కూడా యావజ్జీవ కారాగార శిక్షకు తగ్గించారు. ఆ తర్వాత మిగతా ముగ్గురికి కూడా మరణశిక్షను జీవితఖైదుకు తగ్గించారు. ఆ విధంగా అందరి మరణ శిక్షను జీవిత ఖైదులుగా మార్చారు. జస్టిస్ బిఆర్ గవాయి, బివినాగరత్నలు న్యాయమూర్తులుగా ఉన్న బెంచ్ తీర్పును వెలువరిస్తూ తమిళనాడు కేబినెట్‌కూడా వారిని ముందస్తు విడుదలకు సిఫారసుచేసిందని అభిప్రాయపడ్డారు. 2018 సెప్టెంబరులోనే కేబినెట్ నిర్ణయాన్ని గవర్నర్‌కు పంపించారని, అయితే గవర్నర్‌పరిశీలన తర్వాత కేంద్రం పరిశీలనకు పంపించారు. గవర్నర్ కేబినెట్ సలహాలను పరిగణనలోనికి తీసుకోవాలిసి ఉంటుంది. ఉగ్రవాదం, విధ్వంసక చట్టాల నిరోధక చట్టంపరిధిలో ఉన్న నిందితుల విడుదల మినహా ఇతరత్రా కేసుల్లో గవర్నర్ తన నిర్ణయాన్ని ప్రకటించవచ్చనిసూచించింది. బెంచ్ ఈసందర్భంగా గత మేనెల 18వ తేదీ విడుదలయిన పెరారివలన్ కేసును కూడా పరిగణనలోనికి తీసుకుని రాజ్యాంగంలోని 142 అధికరణం కింద ఉన్న విశేషాధికారాలను ఉపయోగించింది. రాష్ట్ర ప్రభుత్వం కానీ, కేంద్రానికి కాని ఈకేసులు రిమిషన్‌ఇచ్చేందుకు అధికారాలు లేవు. పెరారివలన్ విడుదలయిన వెంటనే నళిని, రవిచంద్రన్‌లు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇతర నలుగురునిందితులు కూడా వారితో కలిసి వేరువేరు పిటిషన్లు సుప్రీంకోర్టులో దాఖలుచేసారు. వారి జైలుజీవితంలో సంతృప్తికరంగానే గడిపారన్న అభిప్రాయం అధికారులనుంచి వచ్చింది. వారు జైలులో ఉండగానే పోస్టుగ్రాడ్యుయేట్‌డిగ్రీలు, డిప్లొమాలు కూడా ఉత్తీర్ణులయ్యారు. సంతాన్ తన పద్యాలను, వ్యాసాలను కూడా ప్రచురింపచేసుకున్నారు. ఫ్రాన్స్, జర్మనీల్లోకూడా ఆతనికి అవార్డులు వచ్చాయి. ఇక నళిని కేసులో కోర్టు ఆమెను మహిళగా ప్రత్యేక పరిగణనలోనికి తీసుకుని ఇప్పటికే 30 ఏళ్ల జైలులో గడిపారని అందువల్ల విముక్తిని ప్రసాదించవచ్చని భావించింది. తమిళనాడు ఇటీవలే న్యాయవాదులు జోసెఫ్ సాయంతో పిటిషన్ దాఖలుచేసింది. రాష్ట్రకేబినెట్‌నిర్ణయానికి గవర్నర్ బద్దులై వ్యవహరించాలని వాదించింది. కేబినెట్‌నిర్ణయాన్ని ఆమోదించడానికి బదులుగా రెండున్నరేళ్లపాటు ఫైళ్లను తనవద్దనే ఉంచుకున్నారని, ఆ తర్వాత 2021 జనవరిలో రాష్ట్రపతికి పంపించారన్నారు. రాష్ట్రపతికూడా నిర్ణయం ప్రకటించడానికి 21నెలల వ్యవధితీసుకున్నారని,ఈకేసులో మహిళా ఖైదీగా నళిని వెల్లూరుజైలులో 30 ఏళ్లపాటు ఉన్నారని వాదించింది. నళిని సహనిందితులు దాఖలుచేసిన పిటిషన్లను మద్రాస్ హైకోర్టు ఈఏడాదిజూన్‌లోనే కొట్టివేసింది. పెరారివళన్ విడుదలనుపరిగణనలోనికి తీసుకుని గవర్నర్ నిర్ణయం కోసం వేచి ఉండకుండా విడుదలచేయాలనికోరింది. 161అధికరణం కింద గవర్నర్ సంతకం ఉండాల్సిందేనని హైకోర్టు అభిప్రాయపడింది. 142వ అధికరణం కింద విశేషాధికారాలనుప్రయోగించలేమని కూడా స్పష్టంచేసింది. ఇక సుప్రీంకోర్టు ఈకేసులో రాష్ట్రగవర్నర్ కేబినెట్ నిర్ణయం తీర్మానాలను రాష్ట్రపతికి పంపించాల్సి ఉందని రాజ్యాంగంలో ఎక్కడా పొందుపరచలేదని అభిప్రాయపడింది. రాజ్యాంగవిలువలకు ఇలాంటి చర్యలు విరుద్ధం అని వెల్లడించింది. రెండేళ్లపాటు గవర్నర్ తన నిర్ణయాన్ని జాప్యంచేయడంవల్లనే సుప్రీంకోర్టు ప్రస్తుతం రాజ్యాంగంలోని 142 అధికరణంకింద విశేషఅధికారాలు ఉపయోగించి ఆతడికి న్యాయం చేయాల్సి వచ్చిందని బెంచ్ న్యాయమూర్తులు ప్రకటించారు.

## వారం - వర్జ్యం

**12-11-2022 శనివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం

కార్తిక మాసం, కృష్ణ పక్షం, కార్తె విశాఖ

చవితి రా.07-34; ఆరుద్ర పూర్తి

వర్జ్యం మ.03-14 ల 04-59

రా.కా.ఉ.9-00-10.30 వ

యమగండం మ.1-30 ల 3-00 వ

దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** నూతన వాహన యోగం. అనుకోని వార్తలు వింటారు. ఓర్పు చాలా అవసరం.

**వృషభం:** శత్రువులు మిత్రులవుతారు. స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి.

**మిథునం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆకస్మిక ధన ప్రాప్తి.

**కర్కాటకం:** ఖర్చులు అధికం. వృత్తి విద్యా కోర్సుల పట్ల ఆసక్తి ఏర్పడుతుంది.

**సింహం:** వ్యాపారులకు సామాన్యం. కుటుంబంలో ఐకమత్యం కొరవడుతుంది.

**కన్య:** ఉద్యోగులకు స్థానచలనం. ప్రభుత్వ సంబంధమైన పనులు వాయిదా పడతాయి.

**తుల:** వివాదాలు సమసిపోతాయి. బ్యాంకు రుణాలు మంజూరవుతాయి.

**వృశ్చికం:** విద్యార్థులు అధిక శ్రమ చేయాల్సి ఉంటుంది. చర్చలు ఫలిస్తాయి.

**ధనుస్సు:** ప్రముఖులతో పరిచయం ఏర్పడుతుంది. చిరు వ్యాపారులకు లాభం.

**మకరం:** వృద్ధాశ్రమాలకు ఆర్థిక చేయూతనిస్తారు. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

**కుంభం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. ధన యోగం.

**మీనం:** శుభ కార్యాలకు హాజరవుతారు. క్రయ-విక్రయాలు యథాతథంగా ఉంటాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 63.95కోట్లు

మరణాలు-66.12 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 837

మరణాలు - 3

**తెలంగాణలో**

తాజా కేసులు- 47

మృతులు -0


SINGAM KUIL ORANGE FRIDAY
DrawDate on:11/11/22

DAY - SINGAM SERIES Dr No:160
1st Prize Rs.100000/- 643628
2nd Prize Rs.7000/- 23460
3rd Prize Rs.3500/-
21808 23752 31717 36673 41395
53001 54396 57962 95888 96689
4th Prize Rs.200/-
0599 0614 2785 3125 3245 5984 6287
7077 8873 9061
5th Prize Rs.100/-
1823 1897 2528 3226 3336 3675 4834
5729 7581 9197
6th Prize Rs.50/-
0051 1703 3142 5006 6653 7759 9069
0131 1749 3349 5008 6790 7836 9262
0143 1771 3416 5048 6793 8191 9268
0230 1975 3455 5057 6930 8236 9272
0455 2162 3490 5120 7023 8404 9322
0495 2337 3626 5216 7096 8444 9487
0571 2407 4050 5230 7416 8462 9536
0597 2437 4255 5267 7436 8537 9639
0874 2464 4340 5300 7470 8619 9831
1043 2538 4359 5451 7492 8661 9875
1177 2614 4373 5585 7539 8787
1287 2629 4465 5666 7615 8866
1473 2825 4674 5672 7632 8923
1483 2889 4820 6383 7660 8955
1645 2894 4918 6561 7690 9002

DAY - KUIL SERIES Dr No:160
1st Prize Rs.100000/- 521264
2nd Prize Rs.7000/- 36871
3rd Prize Rs.3500/-
29053 34742 38475 40300 79104
85487 94869 95758 96326 96621
4th Prize Rs.200/-
0113 1090 2256 2665 5963 6932 7258
7681 9393 9705
5th Prize Rs.100/-
1161 2817 3316 4421 5065 7762 8426
8492 8596 9702
6th Prize Rs.50/-
0085 1327 2187 3548 5464 7205 8856
0149 1444 2308 3880 5741 7337 8950
0158 1461 2376 4087 5849 7471 9050
0193 1523 2434 4206 5892 7582 9140
0200 1666 2528 4422 5951 7860 9157
0704 1695 2626 4665 5966 7965 9335
0714 1697 2676 4755 6046 8005 9445
0746 1787 2731 4851 6115 8151 9563
0766 1892 2770 4998 6203 8356 9739
0904 1965 2975 5091 6300 8357 9825
0906 1988 3025 5106 6502 8390
0949 1993 3119 5183 6769 8583
0966 2029 3235 5228 6903 8672
1265 2134 3417 5250 6911 8721
1294 2183 3525 5399 6986 8758

ROSA DEER GOLD FRIDAY
DrawDate on:11/11/22

DAY - ROSA SERIES Dr No:160
1st Prize Rs.100000/- 438749
2nd Prize Rs.7000/- 61748
3rd Prize Rs.3500/-
00751 02080 21120 28906 41168
50474 67005 80242 82177 85068
4th Prize Rs.200/-
0571 0778 0854 4319 4386 6369 6601
6734 9465 9613
5th Prize Rs.100/-
0615 1064 1309 2811 3134 4493 6738
7220 9614 9927
6th Prize Rs.50/-
0109 1819 3133 4982 5688 6815 8645
0264 1983 3180 5044 5728 7008 8767
0476 1997 3195 5136 5732 7071 8768
0500 2043 3279 5152 5780 7291 8989
0621 2172 3417 5192 6026 7294 9051
0703 2316 3632 5275 6107 7301 9245
0788 2362 4067 5404 6116 7340 9380
0858 2390 4209 5457 6223 7400 9695
0876 2621 4264 5473 6277 7601 9701
1133 2632 4328 5484 6426 7695 9834
1218 2637 4344 5521 6449 7783
1233 2717 4703 5570 6515 7990
1387 2818 4735 5572 6558 8039
1409 2879 4843 5584 6646 8068
1478 2963 4895 5651 6757 8573

DAY - DEER SERIES Dr No:160
1st Prize Rs.100000/- 141683
2nd Prize Rs.7000/- 98361
3rd Prize Rs.3500/-
06475 14949 17331 18197 33146
38529 51831 52624 87548 91030
4th Prize Rs.200/-
1135 3092 4119 4944 5140 5220 5702
7723 8408 9128
5th Prize Rs.100/-
0117 1359 1363 1389 3857 4040 4220
4496 6625 7430
6th Prize Rs.50/-
0048 1383 2962 4421 6151 7567 8975
0194 1559 2989 4676 6186 7571 9066
0195 1583 3100 4785 6241 7630 9097
0252 1680 3319 4808 6329 7711 9252
0325 1689 3454 4882 6527 7749 9343
0421 1851 3603 4975 6548 7839 9495
0455 2099 3648 5145 6596 8116 9663
0507 2473 3663 5161 6652 8213 9685
0537 2530 3775 5257 6745 8260 9783
0676 2535 3827 5513 6746 8317 9945
0856 2613 3905 5732 6858 8376
0879 2731 4113 5767 6939 8386
0891 2760 4290 5812 7368 8508
1006 2859 4340 5879 7410 8530
1202 2897 4399 5899 7555 8843

THANGAM VAIRAM CHARM FRIDAY
DrawDate on:11/11/22

DAY - THANGAM SERIES Dr No:160
1st Prize Rs.100000/- 936296
2nd Prize Rs.7000/- 78662
3rd Prize Rs.3500/-
16506 16714 22253 23817 38718
56682 74685 76474 86810 95619
4th Prize Rs.200/-
0623 0762 0818 0896 2284 3138 3712
3947 7182 8473
5th Prize Rs.100/-
0182 3278 3305 3681 3807 5461 5545
6671 7653 8249
6th Prize Rs.50/-
0042 1050 3052 4833 6000 7431 8904
0087 1113 3219 5195 6078 7574 8953
0158 1638 3270 5221 6165 7859 9030
0234 1755 3406 5238 6389 8022 9042
0272 2020 3514 5250 6542 8070 9256
0321 2066 3570 5300 6578 8089 9314
0464 2270 4138 5447 6634 8229 9331
0482 2341 4163 5453 6643 8331 9510
0516 2557 4262 5514 6777 8381 9713
0649 2691 4306 5519 6949 8414 9835
0686 2754 4439 5556 7145 8424
0705 2779 4493 5581 7225 8502
0749 2882 4511 5692 7329 8623
0952 2971 4727 5807 7375 8640
1043 2999 4794 5890 7430 8890

DAY - VAIRAM SERIES Dr No:19
1st Prize Rs.50000/- 673485
2nd Prize Rs.7000/- 68369
3rd Prize Rs.3500/-
14752 25167 31156 34195 51635
69936 72662 91940 99238 99817
4th Prize Rs.200/-
0595 0681 1599 3878 7047 7503 7769
8238 9494 9966
5th Prize Rs.100/-
0068 3056 3480 3764 3931 5091 5761
7223 7675 8786
6th Prize Rs.50/-
0011 1233 2727 4413 5943 7765 8929
0016 1309 2773 4894 6205 7830 9019
0157 1329 2810 4940 6466 7842 9195
0542 1553 2910 5076 6850 7902 9310
0589 1590 2916 5125 6981 7986 9403
0619 1666 3061 5141 7130 8027 9512
0645 1787 3239 5274 7333 8052 9592
0709 1886 3496 5320 7345 8107 9688
0801 1919 3557 5344 7389 8169 9818
0823 1952 3753 5493 7446 8297 9959
1036 2013 3806 5559 7529 8473
1048 2347 3946 5573 7597 8552
1174 2381 4040 5658 7607 8564
1184 2682 4312 5722 7697 8617
1203 2684 4364 5805 7699 8923

NALLANERAM MANI CHARM FRIDAY
DrawDate on:11/11/22

DAY - NALLANERAM SERIES Dr No:160
1st Prize Rs.50000/- 827211
2nd Prize Rs.7000/- 91929
3rd Prize Rs.3500/-
07809 39866 40234 46106 52027
52343 91163 95580 96024 99004
4th Prize Rs.200/-
1222 5433 7393 7962 8123 8229 8466
8486 8559 9750
5th Prize Rs.100/-
0047 1533 2002 2309 3619 3655 6127
7437 8231 9321
6th Prize Rs.50/-
0185 2105 3083 4443 5291 6726 8998
0215 2183 3136 4528 5303 6746 9283
0316 2206 3198 4601 5340 6851 9320
0350 2225 3287 4619 5454 7317 9341
0400 2255 3487 4633 5466 7556 9456
0444 2311 3515 4728 5553 7936 9600
0644 2341 3677 4743 5755 7943 9727
0674 2411 3720 4856 5828 8116 9774
0713 2428 3783 4930 5877 8171 9844
0744 2518 3807 4967 5920 8241 9975
0763 2615 3863 4994 5941 8335
1144 2634 4068 5020 6084 8572
1218 2708 4203 5059 6282 8740
1356 2747 4234 5126 6568 8871
1661 2881 4435 5199 6717 8971

DAY - MANI SERIES Dr No:19
1st Prize Rs.50000/- 477191
2nd Prize Rs.7000/- 33273
3rd Prize Rs.3500/-
05195 16332 20889 21571 36087
52822 64484 72395 77056 89660
4th Prize Rs.200/-
0056 0776 1906 3490 3492 4862 8091
8473 9704 9865
5th Prize Rs.100/-
0133 2193 3216 3378 4808 4959 6289
7023 7414 9886
6th Prize Rs.50/-
0061 1439 4018 5425 6614 8252 9500
0082 1801 4156 5529 6779 8327 9526
0089 2269 4205 5738 6831 8331 9563
0233 2346 4319 5779 6851 8347 9643
0291 2455 4462 5809 6902 8480 9644
0358 2487 4819 5925 7082 8573 9783
0370 2503 4839 6026 7267 8713 9895
0567 2960 4857 6060 7391 8742 9926
0672 2966 5043 6079 7567 9062 9930
0799 3110 5084 6139 7592 9067 9936
1126 3150 5120 6141 7674 9144
1154 3529 5262 6232 7756 9228
1329 3657 5324 6378 7765 9343
1348 3804 5328 6470 7884 9394
1434 3909 5397 6589 7922 9494

KUMARAN VISHNU STORM FRIDAY
DrawDate on:11/11/22

DAY - KUMARAN SERIES Dr No:160
1st Prize Rs.50000/- 526548
2nd Prize Rs.7000/- 35326
3rd Prize Rs.3500/-
09332 11272 17595 47836 49831
68526 69590 69706 71435 99318
4th Prize Rs.200/-
0381 0514 0972 1203 3502 3559 5229
5946 8384 9522
5th Prize Rs.100/-
0625 3700 3786 4971 5780 6160 6393
8390 9024 9204
6th Prize Rs.50/-
0012 0870 2366 4339 5891 7577 9025
0018 0926 2633 4380 5899 7632 9341
0047 1005 3014 4388 5960 7722 9487
0216 1047 3097 4450 6041 7786 9514
0261 1052 3242 4512 6045 7827 9660
0277 1073 3263 4785 6164 7841 9746
0284 1137 3398 4915 6561 8034 9811
0300 1428 3477 5067 6579 8072 9855
0477 1587 3596 5249 6594 8239 9898
0586 1815 3768 5253 6631 8461 9937
0632 1829 3787 5476 6920 8676
0652 1883 3801 5511 6971 8858
0665 1961 3911 5754 7114 8872
0681 2016 3971 5821 7253 8877
0762 2263 4148 5877 7374 8928

DAY - VISHNU SERIES Dr No:160
1st Prize Rs.50000/- 843992
2nd Prize Rs.7000/- 52839
3rd Prize Rs.3500/-
24486 30692 31532 51705 64281
64926 67292 78394 79270 92151
4th Prize Rs.200/-
0691 1323 3582 3705 5550 8314 8333
9084 9185 9420
5th Prize Rs.100/-
0461 2293 2647 2891 4527 6237 6551
6929 8717 9593
6th Prize Rs.50/-
0081 1530 3263 4672 5973 7863 8956
0157 1651 3271 4783 6048 7894 8966
0229 1958 3280 4820 6233 7915 9188
0277 2024 3436 5093 6320 7937 9282
0394 2045 3457 5206 6448 8110 9606
0407 2094 3470 5346 6506 8160 9688
0482 2464 3790 5496 6507 8162 9716
0503 2522 3885 5609 6527 8347 9720
0596 2536 4036 5613 6570 8552 9804
0775 2612 4084 5615 6679 8626 9815
0796 2680 4113 5682 6719 8652
1148 2803 4315 5789 6831 8661
1257 3031 4341 5845 6856 8714
1318 3107 4458 5916 7293 8761
1506 3161 4503 5945 7791 8798

SWARNALAXMI LION DIAMOND FRIDAY
DrawDate on:11/11/22

SWARNALAXMI SERIES Dr No:160
1st Prize Rs.50000/- 153347
2nd Prize Rs.7000/- 75634
3rd Prize Rs.3500/-
18706 29634 31533 42230 53440
64392 75114 86223 86825 97537
4th Prize Rs.200/-
0243 0567 0834 0930 2420 3090 3147
6421 8456 9585
5th Prize Rs.100/-
0186 0383 0570 1386 4459 4995 5068
6732 6967 9675
6th Prize Rs.50/-
0332 1863 3704 4658 6029 7317 8887
0367 2279 3813 4766 6236 7385 9470
0401 2296 3874 4875 6277 7430 9475
0819 2324 3899 5004 6398 7478 9521
1049 2368 4098 5028 6559 7602 9547
1321 2447 4118 5044 6602 7641 9576
1334 2658 4124 5089 6645 7688 9690
1422 2867 4170 5205 6670 7775 9709
1634 3034 4171 5328 6769 7880 9814
1647 3165 4256 5442 6801 8014 9856
1659 3185 4286 5473 6940 8164
1679 3338 4463 5476 7093 8328
1689 3450 4541 5515 7189 8586
1787 3582 4602 5806 7267 8599
1845 3590 4622 5871 7277 8684

DAY - LION SERIES Dr No:19
1st Prize Rs.50000/- 574506
2nd Prize Rs.7000/- 63110
3rd Prize Rs.3500/-
17738 28600 39446 39930 41441
52522 63539 74817 85691 96216
4th Prize Rs.200/-
0951 1100 3864 5320 5667 6492 7115
8040 9418 9815
5th Prize Rs.100/-
0685 1941 2030 3053 6282 7386 7658
8641 8727 9614
6th Prize Rs.50/-
0022 1107 2187 4218 5394 7634 8743
0027 1215 2288 4227 5483 7728 8996
0038 1266 2639 4328 5529 7760 9068
0045 1352 2751 4377 5663 7770 9335
0115 1447 2983 4568 6035 7775 9386
0181 1479 3026 4573 6143 7808 9563
0193 1619 3098 4670 6444 7922 9722
0302 1661 3328 4684 6524 7989 9847
0350 1725 3331 4825 6587 7997 9854
0569 1758 3586 4837 6881 8264 9886
0605 1901 3733 4853 6959 8352
0674 1952 3890 4894 7049 8459
0687 1953 3931 5185 7067 8486
0976 1984 4137 5352 7481 8630
1040 2150 4194 5393 7606 8638


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

12-11-2022 శనివారం సంపుటి : 28 సంచిక : 282, పేజీలు : 10+4 వెల : 6.50


భారత్ జోడో యాత్రలో రాహుల్ వెంట ఆదిత్య థాకరే

మా అమ్మమ్మే నా రోల్ మోడల్: రాష్ట్రపతి ముర్ము

9లో

# విశాఖలో ప్రధాని

## మోడీకి విమానాశ్రయం వద్ద ఘనస్వాగతం పలికిన గవర్నర్ హరిచందన్, సిఎం జగన్

**విశాఖపట్నం, నవంబరు 11, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రెండురోజుల పర్యటన నిమిత్తం శుక్రవారంరాత్రి 8.10గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. మధురై నుంచి విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఆయనకు గవర్నర్ విశ్వభూషన్ హరిచందన్, సీఎం జగన్మోహన్‌రెడ్డిలు పుష్పగుచ్ఛాలను అందజేసి ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో స్పీకర్ తమ్మినేని సీతారామ్, డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు, తూర్పు నావికాదళం ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ బిస్వజిత్ దాస్ గుప్తా, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రాజేంద్రనాథ్‌రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ సుభద్ర తదితరులున్నారు. కాగా మధురైలో వాతావరణం అనుకూలించకపోవడంతో ప్రధాని అర గంట ఆలస్యంగా విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. విశాఖ ఎయిర్‌పోర్టు నుంచి ప్రధాని మోడీ ఐఎన్ఎస్ డేగాలో చోళాకు పయనంకాగా, సీఎం జగన్మోహన్‌రెడ్డి పోర్టు గెస్ట్‌హౌస్‌కు చేరుకున్నారు.

**ప్రధానికి ఘనస్వాగతం పలికిన జనం**

నగరంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ రోడ్‌షో అదిరింది. శుక్రవారంరాత్రి విశాఖ ఎయిర్‌పోర్టు నుంచి బయ ల్దేరిన ఆయన షీలానగర్ నుంచి మారుతీ జంక్షన్ వరకు నిర్వ హించిన రోడ్‌షోలో పాల్గొని ప్రజలకు అభివాదం తెలిపారు. ప్రధానితో పాటు కాన్వాయ్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు కూడా పాల్గొ న్నారు. రోడ్డు కిరువైపులా ప్రజలతో ఆ మార్గమంతా మోడీ..మోడీఅంటూ పెద్ద నినాదాలతో మారుమ్రోగింది. ఊహించని స్థాయిలో వచ్చిన జన సందోహంతో ఆ ప్రాంతమంతా కిక్కిరిసిపోయింది. రోడ్డుకిరు వైపులున్న బీజేపీ శ్రేణులకు, ప్రజలకు ప్రధాని మోడీ అభివాదంచేస్తూ కాన్వాయ్ ముందుకు సాగింది. మారుతీ జంక్షన్‌కు చేరుకున్న రోడ్‌షో అనంతరం అక్కడ నుంచి ఐఎన్ఎస్ డేగాలోని చోళా గెస్ట్‌హౌస్‌కు ప్రధాని చేరుకున్నారు.


శుక్రవారం రాత్రి విశాఖ విమానాశ్రయం వద్ద ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న గవర్నర్ హరిచందన్, సిఎం వైఎస్ జగన్

# మంచి రోజులు వస్తాయి: పవన్

## ప్రధాని మోడీతో అరగంటపైగా చర్చలు జరిపిన జనసేన అధినేత

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఐఎన్ ఎస్ చోళలో ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. శుక్రవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో విశాఖ చేరుకున్న పవన్ నేరుగా బీచ్ రోడ్డులోని నోవొటెల్ హోటల్‌కు చేరుకున్నారు. అక్కడ నుంచి ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానంపై ఆయనతో భేటీ అయ్యేందుకు జనసేన రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి నాదేండ్ల మనోహర్‌తో కలిసి ఐఎన్ఎస్ చోళకు చేరుకున్నారు. రాత్రి 8.10నిమిషాలకు ప్రధాని విశాఖ ఎయిర్ పోర్టుకు చేరుకున్నారు. అక్కడ నుంచి ఆయన విశాఖనగర బీజేపీ నేతలు ఏర్పాటు చేసిన రోడ్‌షోలో పాల్గొని ఐఎన్ఎస్ చోళకు చేరుకున్నారు. అప్పటికే అక్కడ వేచియున్న పవన్ ప్రధానికి స్వాగతం పలికారు.ఇదిలా ఉండగా ముందుగా నిర్ణయించిన ప్రోగ్రాంమేరకు బీజేపీ కోర్‌కమిటీతో భేటీ కావాల్సి ≫2

# రూ.15వేల కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని మోడీ శంకుస్థాపన

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** భారత ప్రధాని నరేంద్ర మోదీ విశాఖసభ కోసం విస్తృత ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో ఏర్పాటుచేసిన బహిరంగసభలో సుమారు మూడు లక్షల మంది జనంహాజరవుతారని అంచనాలతో అధికారులు అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర బలగాలకు చెందిన దాదాపు పదివేల పదహారువేల మంది సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. విశాఖపట్నం పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ సుమారు రూ.15వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారు. పాతపట్నం నుంచి సరసన్నపేట మధ్య రెండు లైన్ల రహదారిని ప్రధాని జాతికి అంకితం చేస్తారు. తూర్పు తీరంలో 2917 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసిన ఓఎన్జీసీ యూ ఫీల్డ్, 385 కోట్ల రూపాయలతో గుంతకల్లులో ఐఓసీఎల్ చేపడుతున్న గ్రాస్ రూట్ డిపో నిర్మాణాన్ని ప్రారంభించనున్నారు. విజ యవాడ-గుడివాడ-భీమవరం-నిడదవోలు రైల్వే లైన్, గుడివాడ-మచిలీపట్నం, భీమవరం-నర్సాపురం 221 కిలోమీటర్ల మార్గం తదితర అభివృద్ధి పనుల్ని వేదిక వద్ద నుంచే ప్రధాని ప్రారంభిస్తారు. 7వేల 614 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు ఈ పర్యటనలో మోదీ శంకుస్థాపన చేయనున్నారు. ప్రధాన వేదిక వద్ద దాదాపు 60వేల మంది కూర్చునేలా, మిగిలిన వారు అనుబంధ మైదానంలో డిజిటల్ తెరలద్వారా కార్యక్రమాన్ని వీక్షించేలా ఏర్పాట్లు చేశారు. ప్రధాని భద్రతకు సంబంధించి ≫2

# వచ్చే జనవరి 27 నుంచి లోకేష్ పాదయాత్ర

**విజయవాడ,నవంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ వ్యాప్తంగా 26జిల్లాల్లో పాదయాత్రను నిర్వహించేందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సన్నద్ధమవుతున్నారు.నాలుగువేల కిలోమీటర్లు రమారమీ పాదయాత్రను ఆయన నిర్వహించేందుకు వీలుగా తెలుగుదేశం పార్టీ అధిష్టానం,ఆ పార్టీ వ్యూహకర్తలు ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు.2014 సార్వత్రిక ఎన్నికల కు ముందు అప్పటి ప్రతిపక్షనేత చంద్రబాబు రా ష్ట్రంలో రమారమీ 3500కిలో మీటర్లు పాదయాత్రను నిర్వహించారు.ఆ నేపథ్యంలోనే ఏపీ నుంచి రెండుగా విడిపోయింది.ఆ తరువాత జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ మరణానంతర సానుభూతి పవనాలను సైతం అధిగమించి సీఎం చంద్రబాబు ముఖ్యమంత్రి కావడానికి అవకాశం లభించింది.నిజానికి ఈ ఎన్నికల్లో బిజెపితో పొత్తు,జనసేన నేత పవన్ కలా ్యణ్ సంఘీభావంతోనే చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యారనే ప్రచారం విస్తృతంగా జరిగింది.పార్టీ కేడర్‌లో అత్యధిక నాయకులు ఇదే అభిప్రాయంతో వ్యవహరించారు.చంద్రబాబు అనుకూల మాధ్యమాలు ఇదే విషయాన్ని ఆయన బలీయంగా చెప్పినట్లు సమాచారం.అయితే 2019 ఎన్నికలకు ముందు చంద్రబాబు అత్యంత అంతరంగిక సర్వేసంస్థ2014 గెలుపునకు పాదయాత్రే ≫2

# ముస్లింల సంక్షేమానికి మరో రెండడుగులు

## మూడేళ్ల 4నెలల పాలనలో ముస్లింలకు డిబిటి ద్వారా రూ.10,309కోట్లు జమ

## నాన్ డిబిటి ద్వారా మరో రూ.10వేల కోట్లతో మేలు

## ఇప్పటికే 580 ఎకరాల అన్యాక్రాంతమైన వక్ఫ్‌బోర్డు భూముల స్వాధీనం

## గుంటూరులో మైనార్టీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యాదినోత్సవ కార్యక్రమంలో సిఎం జగన్

**గుంటూరు, నవంబరు 11, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో మరెక్కడా లేనివిధంగా తొలిసారిగా ముస్లింలకు రిజర్వేషన్లు మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి వలనే జరిగిందని చెప్పుకోవటానికి ఆయన కుమారుడిగా గర్వపడుతున్నానని, నాన్న ముస్లింసోదారులు, మైనార్టీలపట్ల ఒక అడుగు ముందుకేస్తే, ఆయన కొడుకుగా మీ జగన్ రెండు అడుగులు ముందుకేస్తున్నాడని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.. వైకాపా ప్రభుత్వంలో పదవులు, సంక్షేమంలో ఏరకరంగా చూసుకున్నా.. స్పష్టమైన మార్పులు కన్పిస్తాయని చెప్పారు. శుక్రవారం గుంటూరు నగరంలోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఏర్పాటుచేసిన మైనార్టీ సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యాదినోత్సంలో సిఎం జగన్ పాల్గొన్నారు. ఈసందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ముస్లిం , మైనార్టీలను ఉద్దేశించి సిఎం సుదీర్ఘ ప్రసంగంచేశారు. మనసు నిండా ఆప్యాయతలు పంచిపెడుతున్న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నా ప్రతి మైనార్టీ సోదరులకు, నా ప్రతిమైనార్టీ అక్కచెల్లెమ్మలకు మీ సోదారుడు , స్నేహితుడు , మీ కుటుంబ సభ్యుడు మీ జగన్ ప్రేమపూర్వక అస్సలామ్ అలైకుమ్..అని పేర్కొన్నారు. జాతీయ విద్యాదినోత్సవం, మైనార్టీ సంక్షేమ దినోత్సవం భారతదేశపు తొలివిద్యాశాఖ మంత్రిగా ఈ దేశంలోనే అనేక ప్రతిష్టాత్మక విద్యా సంస్థలను స్థాపించి భారతరత్న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతిని జరుపుకుంటున్నామని అన్నారు. అబుల్ కలామ్ ఆజాద్ దేశానికి తొలి విద్యాశాఖమంత్రిగా 1947 నుంచి 1958 వరకు అందించిన సేవలు గుర్తుచేసుకుంటూ ఆయన జయంతిని జాతీయవిద్యాదినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఆ మహనీయుని జయంతిని మైనార్టీస్‌డేగా నాటి సిఎం నాన్నగారు వైఎస్ రాజశేఖరరెడ్డి తొలిసారిగా 2008లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రకటించారని గుర్తుచేశారు. గత ప్రభుత్వ హయాంలో కనీసం మైనార్టీలు మంత్రి పదవి ఇవ్వటానికి కూడా మనసురాలేదని అన్నారు. అటువంటి పరిస్థితినుంచి ఈ రోజు వైకాపా ప్రభుత్వంలో ఏరకంగా ఉప ముఖ్యమంత్రి పదవిలో మైనార్టీ సోదరుడు ఉన్నారంటే మార్పు ఏవిధంగా ఉందో గమనించాలని కోరుతున్నానని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ముస్లీం మైనార్టీలకు పలానా మంచి చేయాలనే తపన, తాపత్రయం కన్పించలేదన్నారు. ఎన్నికల సమయంలో ఓట్లు కోసం తప్ప. .ముస్లీం సంక్షేమానికి గత ప్రభుత్వం చేసిందేమీ లేదన్నారు. వైకాపా అధికారంలోకి వచ్చాక మరుసటి రోజు నుంచే ప్రతి అడుగు కూడ మంచి చేయాలి.. ఆ మంచితో ప్రతి గుండెలో చిరస్థాయిగా నిలబడిపోవాలని అడుగులు వేస్తున్నామన్నారు. ఈ మార్పు చూడమని కోరుతున్నానని అన్నారు. వైకాపా ప్రభుత్వం ఏర్పడ్డాక 2019 జూన్ నుంచి ఈ ఏడాది అక్టోబర్ వరకు వివిధ పథకాల కింద కేవలం డీబీటీ విధానంతో ఎక్కడా లంచాలు, వివక్ష లేకుండా కేవలం బటన్ నొక్కుతున్నామని, నా అక్కచెల్లెమ్మల కుటుంబ సభ్యుల బ్యాంకు ఖాతాల్లోకి సంక్షేమ సాయం నేరుగా వెళ్లిపోతుందన్నారు వ్యవస్థలో గొప్ప మార్పు చోటుచేసుకుంటోందన్నారు. కేవలం ఈ మూడు సంవత్సరాల నాలుగునెలల కాలంలోనే డీబీటీ పద్ధతి ద్వారానే 44,13,773 మైనార్టీ కుటుంబ సభ్యుల ఖాతాల్లోకి నేరుగా రూ.10,309 కోట్లు జమ చేయటం జరిగిందన్నారు. నాన్ డీబీటీ పద్ధతిలో చూసుకుంటే, నాన్ డీబీటీ పద్ధతిలో మరో 16,41,622 మైనార్టీలకు సంబంధించి మరో రూ.10వేల కోట్లు మేలు జరిగిందన్నారు. కేవలం ఇళ్లకు సంబం ధించిన ఒక్క విషయంలోనే అక్షరాలా రూ.9,400 కోట్లు అక్క చెల్లెమ్మల చేతుల్లో పెట్టగలిగామన్నారు. ఇలా దేవుడి దయతోనే ఇవన్నీ సాధ్యమయ్యాయని చెప్పారు.

గత ప్రభుత్వ హయాంలో 2014-19వరకు మైనార్టీల సంక్షేమం కోసం చేసిన ఖర్చు కేవలం రూ.2,664కోట్లతో ఉండగా, తమ ప్రభుత్వంలో చేసిన రూ.20వేల కోట్లను పోల్చి చూసుకోవమని సవిన యంగా మనవి చేస్తున్నానని అన్నారు. ప్రతి ముస్లీం చెల్లి, తమ్ముడు చదువుకోవాలని అన్నారు. దేశంతో కాదు ప్రపంచంతో పోటీపడి వీళ్లు గెలవాలని, అలా గెలవాలంటే కచ్చితంగా చదువుఅనే అస్త్రం వీరి చేతుల్లో ఉండాలని అన్నారు. ఆమేరకు విద్యకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రతి ఒక్కరినీ చదవించటంతోపాటు ఉర్దూను కూడా నేర్పిస్తూ, మరోవైపున ఇంగ్లీషులో కూడా తర్ఫీదు ఇచ్చే కార్యక్రమం చేస్తున్నామన్నారు. ప్రపంచంతో పోటీపడి గెలవాలనే ఆరాటంతో అడుగులు వేస్తున్నామన్నారు. మైనార్టీ తోఫాలో పదో తరగతి సర్టిఫికెట్ అనే నిబంధన ఉంటే పదో తరగతి వరకు చదువు తారని, పది పూర్తయిన తర్వాత పైచదువులకు కూడ వెళ్తారన్నారు. చదువుకుంటారనే మంచి ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమంచేస్తున్నామని తెలి పారు. అదేవిధంగా వక్ఫ్‌బోర్డు ఆస్తులను రక్షించాలని ప్రతి అడుగు వేస్తున్నామని సిఎం తెలిపారు. రాష్ట్రంమొత్తం మీద 65,786 ఎరకాల వక్ఫ్ భూమి ఉండగా,పలుచోట్ల అన్యాక్రాంతమైన పరిస్థితులు కన్పిస్తున్నాయని తెలిపారు. వీటిని ఒక పద్ధతి ప్రకారం తిరిగి బోర్డుకు ≫2


శుక్రవారం గుంటూరులో సిఎం జగన్‌కు జ్ఞాపిక అందిస్తున్న ముస్లిం నేతలు


కాణిపాకం పట్నం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం

# పాల ట్యాంకర్‌ను ఢీకొన్న కారు

## కాణిపాకం పట్నం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## ముగ్గురు దుర్మరణం

**తవణంపల్లి, నవంబరు 11 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా తవణంపల్లిమండలం కాణిపాకం పట్నం సమీపంలోని తిరుపతి-బెంగళూరు జాతీయ రహదారిపై శుక్రవారం మధ్యాహ్నం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు దుర్మరణం పాలయ్యారు. జాతీయరహదారిపై ఆగివున్న ట్యాంకర్‌ను వెనుకవైపు నుండి అతివేగంగా వచ్చిన కారు ఢీకొనడంతో భార్య,భర్తతో పాటు కుమారుడు అక్కడిక్కడే మృతిచెందారు. ఒంగోలుజిల్లా నాగులపాడు మండలం ముప్పాల గ్రామంకు చెందిన ఆంజినేయులు కుమారుడు అద్దంకి అశోక్‌బాబు(33) ఉద్యోగ రీత్యా బెంగళూరులో నివాసం వుంటున్నాడు. ఇతను శుక్రవారం భార్య మౌనిక(29), కుమారుడు ప్రభావ్(3) లతో కలిసి సొంత కారులో తమ స్వగ్రామంకు బయలుదేరారు. ఈ నేపథ్యంలో కాణిపాకం పట్నం వద్ద తిరుపతి-బెంగళూరు జాతీయ రహదారిలోని సర్వీసు రోడ్డులో ఆగివున్న పాల ట్యాంకర్‌ను అతివేగంగా వెళ్లి వెనుకవైపు నుండి ఢీకొన్నాడు. ఈ సంఘటనలో కారు పూర్తిగా నుజ్జునుజ్జు కాగా అందులో ప్రయాణిస్తున్న అశోక్‌బాబు, భార్య మౌనిక,కుమారుడు ప్రభవ్‌లు అక్కడికక్కడే ≫2

# రాజీవ్ హత్యకేసు నళిని, మరో ఐదుగురికి విముక్తి



## దోషు లందరిని విడుదల చేస్తూ 'సుప్రీం' సంచలన తీర్పు

## మూడు దశాబ్దాలుపైగా శిక్షలు అనుభవించిన నిందితులు

## పెరరివలన్ విడుదలకు గతంలోనే ఆదేశాలు

## తాజాగా నళిని, రవిచంద్రన్, రాబర్ట్, జయకుమార్, మురుగన్, శాంతన్‌కూ విముక్తి ప్రసాదించిన 'సుప్రీం'



**న్యూఢిల్లీ, నవంబరు 11:** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య కేసులో సుప్రీంకోర్టు శుక్రవారం కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో జీవితఖైదు అనుభవిస్తున్న దోషుల ముందస్తు విడుదలకు సర్వోన్నత న్యాయస్థానం అంగీక రించింది. దోషులు నళిని సహా ఆరుగురిని విడుదల చేయాలని ఆదేశించింది. ఈ కేసులో మూడు దశాబ్దాలకుపైగా జైలు శిక్ష అనుభ వించిన దోషి ఎ.జి.పేరరివాళన్‌కు విడుదల చేయాలని ఈ యేడాది మే 18న సుప్రీంకోర్టు ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. ఆర్టికల్ 142 కింద అసాధారణ అధికారాలను ఉపయోగించి సుప్రీం ఈ ఆదేశాలను వెలువరించింది.ఈ నేపథ్యంలో తమను కూడా ముందస్తుగా విడు ≫2


1991 మే 21 రాత్రి శ్రీపెరంబుదూర్‌లో ఆత్మాహుతి దాడి జరగడానికి కొద్ది క్షణాల ముందు థాను అనే బాంబర్ రాజీవ్ గాంధీని కలుసుకున్న దృశ్యం (ఫైల్)

# ప్రపంచం @ 800కోట్లు

## మరో నాలుగు రోజుల్లో అత్యధిక స్థాయికి చేరుకోనున్న జనాభా

## ఐక్యరాజ్య సమితి వెల్లడి

**న్యూఢిల్లీ, నవంబరు 11:**నవంబరు 15 నాటికి ప్రపంచ జనాభా 8బిలియన్లకు చేరుకుంటుందని ఐక్యరాజ్య సమితి అంచనావేసింది. అంతేకాదు, 2023 నాటికి చైనాను వెనక్కి నెట్టి ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ నిలుస్తుందని పేర్కొంది. ఈ యేడాది జులై 11న ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా విడుదల చేసిన యుఎన్ వరల్డ్ పాపులేషన్ ప్రాస్పెక్ట్స్ 2022లో ఈ అంచనా వేసింది.ఈ ≫2

# 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'లో రాష్ట్రం నంబర్ వన్

## ఆసియాలోనే అతిపెద్ద సుగంధద్రవ్యాల తయారీ ప్లాంట్

## 200కోట్లతో 6.2 ఎకరాల్లో ఏర్పాటు,1500మందికి ఉపాధి: సిఎం జగన్



శుక్రవారం పల్నాడుజిల్లా యడ్లపాడు మండల పరిధిలోని వంకాయలపాడు, మైదవోలు పంచాయితీల పరిధిలో ఐటిసి గ్లోబల్ స్పైసస్ ప్రాసెసింగ్ ఫెసిలిటీ యూనిట్‌ను ప్రారంభించిన సిఎం జగన్‌మోహన్‌రెడ్డి

**యడ్లపాడు(పల్నాడు జిల్లా) నవంబరు 11, ప్రభాతవార్త :** గత మూడు సంవత్సరాల నుంచి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో వరుసగా అంధ్రప్రదేశ్ దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో నిలుస్తోందని, పరిశ్రమలను పెట్టే వాళ్ల అభిప్రాయాలను కూడా అడిగి పరిగణనలోకి తీసుకున్న తర్వాతే ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ మార్కులు ఇస్తున్నారు అని, ఇటువంటి పరిస్తితుల్లో అంధ్రప్రదేశ్ మూడు సంవత్సరాలుగా ఈజ్ అఫ్ డూయింగ్ బిజినెస్‌లో వరుసగా నెంబర్ వన్ స్థానం తీసుకోవడం గొప్ప మార్పునకు నిదర్శమని, ఇక్కడ ఈజ్ అఫ్ డూయింగ్ బిజినెస్ గురించి మాట్లాడవల్సిన అవసరం ఉందని, దీని నుంచి నేను మాట్లాడటం కన్నా ఐటీసి చైర్మన్ సంజీవ్ పూరి అంధ్రప్రదేశ్ ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ గురించి గొప్పగా మాట్లాడారని, అయన నుంచి ఈ మాటలు రావడమే అంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రతి అధికారికి గొప్ప క్రెడిట్ వచ్చిందని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహనరెడ్డి పేర్కొన్నారు. పల్నాడు జిల్లా యడ్లపాడు మండల పరిధిలోని వంకాయలపాడు, మైదవోలు పంచాయితీల పరిధిలో ఉన్న స్పైసస్ పార్కులో ఐటీసీ సంస్థ ఏర్పాటు చేసిన గ్లోబల్ స్పైసస్ ప్రాసెసింగ్ ఫెసిలిటీ యూనిట్‌ను శుక్రవారం సీఎం వైయస్ జగన్‌మోహనరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ వేలాదిమంది రైతులకు మేలు చేసే ఇంత మంచి పరిశ్రమ ఏర్పాటు చేసినందుకు ఐటీసీ బృందానికి అభినందనలు తెలిపారు. ఐటీసీ గ్లోబల్ స్పైసస్ ప్లాంట్ ఇవాళ ఇక్కడ ప్రారంభం అవుతుందని, దాదాపు 200కోట్ల పెట్టుబడి, ఏటా 20వేల టన్నుల మిర్చితో పాటు మరో 15రకాల సుగంధ ద్రవ్యాలను ప్రాసెస్ చేసి ఇక్కడ నుంచి ఎగుమతి చేస్తుందన్నారు. ఐటీసీ స్పైసస్ ప్లాంట్ ప్రత్యక్షంగా, పరోక్షంగా 1500మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు.

**3450కోట్లతో 26 జిల్లాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు :** ఇటువంటి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు మరిన్ని రావాలని ఇప్పటికే కార్యాచరణ చేశాం. 26 జిల్లాలు ఏర్పాటు చేశాం. ప్రతి జిల్లాలో రైతులు స్థానికంగా పండించే పంటలన్నింటికీ మెరుగైన ధర రావాలి. రైతులకు ఇంకా మెరుగైన పరిస్థితులు ≫2

మానవాళికి అద్భుతాలపైన గల అభిలాషయే మూఢనమ్మకాలకు హేతువు.


-ఎసెన్‌బర్గ్

– డేవిడ్ హ్యూమ్

# నేరప్రవృత్తిని కట్టడి చేయలేమా?

చదువు సంధ్యలు పెరిగే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పులు రావాలి. సభ్యతాసంస్కారం పెరగాలి. సాంకేతికంగా అభివృద్ధిచెంది ఆధునిక పరిజ్ఞానం ఆర్జించేకొద్దీమంచి ఏదో, చెడుఏదో గ్రహించే విచక్షణాజ్ఞానం పెరగాలి. కానీ దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామే మోననిపిస్తున్నది. దేశవ్యాప్తంగా ఇటీవల జరిగిన, జరుగుతున్న సంఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న హత్యలు, అత్యాచారాలు సభ్యసమాజం తలవంచుకునేలా చేస్తున్నాయి. కొన్ని సంఘటనలు ఉలిక్కిపరుస్తున్నాయి. మనుషుల ప్రాణాలకే విలువ లేకుండాపోతున్నది. మానవ సంబంధాలనుకూడా పక్కన బెట్టి కర్కశంగా వ్యవహరిస్తున్నారు. మానవత్వం కనుమరుగై రాక్షసత్వంతో వ్యవహరించి గడ్డిపరకను పొలం నుంచి పీకివేసినట్లు అతికిరాతకంగా మట్టుపెడుతున్నారు. చిన్నచిన్న కారణాలు కూడా హత్యలకు దారితీస్తున్నాయి. మరొకపక్క కన్నుకు కన్ను, కాలుకు కాలు అనే అటవీ న్యాయాన్ని కూడా అమలు చేసేందుకు ఏమాత్రం వెనుకాడడం లేదు. మొన్న హైదరాబాద్ శివారులోని నేరేడ్‌మెట్ ప్రాంతంలో రెండేళ్ల కుమారుడు అల్లరి చేస్తున్నాడని కోపంతో ఊగిపోయిన తండ్రి విచక్షణమరిచి కొట్టిచంపాడు. ఇక తమిళనాడులో వెలుగు చూసిన సంఘటన అసలు సమాజం ఎటుపోతుందోననే ఆవేదన చెందక తప్పదు. కన్నతల్లిపైనే దాడిచేసి సజీవంగా పూడ్చివేశాడు ఓ కిరాతకుడు. తమిళనాడులోని విల్లుపురం జిల్లా మొగయూర్ సమీపంలో సితమూర్‌లో యశోద తన కుమారుడు శక్తివేలుతో కలిసి ఉంటున్నది. శక్తివేలు చర్యలకు విసిగివేసారిన ఆయన భార్య పిల్లలతోసహా పుట్టింటికి వెళ్లిపోయింది. ఇక కొడుకును వదిలి వెళ్లలేక ఆయనకు వండిపెట్టుకుంటూ తల్లి యశోద కాలం గడుపుతున్నది. మొన్న మంగళవారం రాత్రి మద్యంమత్తులో వచ్చిన శక్తివేలు తల్లితో గొడవపడి దాడిచేశాడు. ఆయన కొట్టిన దెబ్బలకు స్పృహకోల్పోయింది. మద్యంమత్తులో ఉన్న శక్తివేలు చనిపోయిందని ఇంటివెనుకనే ఒక గుంత తీసి రాత్రికిరాత్రే పూడ్చిపెట్టేశాడు. అయితే విషయం తెలుసుకున్న ఇరుగుపొరుగువారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారు గుంత తవ్వి యశోదను బయటకు తీసేసరికి ఆ మాతృమూర్తి ప్రాణాలు మట్టిలో కలిసిపోయాయి. మొన్న ఒక ప్రబుద్ధుడు కన్న తండ్రినే దారుణంగా హత్యచేశాడు. ఇలాంటివి దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో తరుచుగా జరుగుతున్నాయి. ఇక వివాహేతర సంబంధాల కారణంగా జరుగుతున్న నేరాలు బాగా పెరిగిపోతున్నాయి. భార్యను అడ్డుతొలిగించేందుకు కొందరు భర్తలు హత్యలకు ఒడిగడుతుంటే, భర్తలను అడ్డుతొలగించుకునేందుకు భార్యలు కూడా ఇలాంటి ఘాతుకాలకు పాల్పడుతున్నారు. అంతకుముందు ఒకసారి గచ్చిబౌలి ప్రాంతంలో ఒక మహిళను ముక్కలుముక్కలుగా నరికి సంచిలో మూటకట్టిపడేశారు. చనిపోయింది ఎవరో కూడా తెలుసుకోవడం పోలీసులకు సవాల్‌గా మారుతున్నది. హైదరాబాద్ శివారు ఉప్పల్ ప్రాంతంలో మూడు నెలల చిన్నారి తలను నరికి గుర్తుతెలియని వ్యక్తులు ఒక ఇంటిభవనంపై పడవేసిన సంఘటన అప్పట్లో కలకలం రేపింది. క్షుద్రపూజల కోసం పాపను బలి ఇచ్చి ఉంటారని అనుమానాలు కూడా వ్యక్తమయ్యాయి. గతంలో కడపజిల్లా పొద్దుటూరులో జరిగిన హత్య ఇప్పటికీ మరిచిపోలేకపోతున్నారు. న్యాయస్థానానికి, పోలీసు స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఒక వ్యక్తిని కిందపడేసి మరికొందరు కదలకుండా పట్టుకోగా ఇంకొక వ్యక్తి గొడ్డలితో చనిపోయేవరకు నరికి తాపీగా నడుచుకుంటూపోయాడు. వందలాది మంది చూస్తుండగా అటు ట్రాఫిక్ ఆగి ఉన్నసమయంలో పట్టపగలు ఈ సంఘటన జరిగితే ఏ ఒక్కరు ఆపే ప్రయత్నం చేయకపోగా సెల్‌ఫోన్‌లో వీడియోలు తీశారు. ఇలా వెంటాడి, వేటాడి కర్కశంగా చంపుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. నేరప్రవృత్తి పెరుగుతున్న మాట వాస్తవమే కావచ్చు. క్షణికావేశాలకు, మద్యం, మాదకద్రవ్యాలు తోడవుతున్నమాట కూడా నిజం. మాదకద్రవ్యాలను నియంత్రించడంలో విఫలమవుతున్న పాలకులు మద్యం విషయంలో పెంచిపోషిస్తున్నారు. ఇక చట్టాల్లోఉన్న లోపాలు కూడా నేరస్తుల్లో చట్టంపట్ల భయం, భక్తి సన్నగిల్లేలా చేస్తున్నాయి. దీనికితోడు దర్యాప్తుల్లో పోలీసులు అంత సమర్థవంతంగా వ్యవహరించలేకపోతున్నారు. గతంలో కంటే ప్రస్తుతం శిక్షలశాతం పెరిగినా ఇంకా లక్ష్యాన్ని చేరుకోలేదనే చెప్పొచ్చు. దర్యాప్తులు, విచారణలో జరుగుతున్న జాప్యాలు ఒక కారణం కాగా, అవినీతి, ఆశ్రిత పక్షపాతం, రాజకీయ జోక్యం కూడా కేసులు వీగిపోవడానికి కారణాలౌతున్నాయి. పాశ్చాత్యమోజులో పడి మన సంస్కృతి, సంప్రదాయాలను విస్మరించి మంచి, చెడులను పట్టించుకోకుండా మాదకద్రవ్యాల మత్తులోపడి జోగుతూ ఏం చేస్తున్నారో దిక్కుతెలియని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్న యువకుల సంఖ్య తక్కువేమీ కాదు. ఇలాంటి వారే చేయరాని, చేయకూడని పనులు చేస్తూ పతనం అంచుకు చేరుకుంటున్నారు. తాజాగా తమిళనాడులో జరిగిన సంఘటన ఇందుకు ఉదాహరణగా చెప్పొచ్చు. శాంతిభద్రతలను కాపాడే విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన తరుణమిది. పోలీసులంటే నేరగాళ్లకు సింహస్వప్నంలా ఉండాలి. చట్టం నుంచి తప్పించుకోలేమని, ఏళ్లతరబడి జైళ్లలో మగ్గాలనే భయం ఉండాలి. ఈ నేరాలు నియంత్రించడంలో త్రికరణశుద్ధిగా వ్యవహరించ డంతో పాటు పాలకులు కూడా రాజకీయాలకు అతీతంగా వ్యవహరించితే తప్ప ఈ దారుణాలు ఆగే పరిస్థితి కన్పించడం లేదు.

రచయిత మేధావిలా ఆలోచించాలి. కానీ సగటు మనిషికి అర్థమయ్యేంత సులువుగా రాయాలి.



అరిస్టాటిల్

నమ్మకంతో సేవకునికి రహస్యాలు చెప్పడమంటే క్రమంగా అతనిని యజమానిగా మార్చుకోవడమే అవుతుంది.



డ్రైడెన్

## ప్రజావాక్కు

### సర్టిఫికెట్లు ఆపొద్దు

రాష్ట్రంలో ఇంటర్మీడియేట్, డిగ్రీ ఉన్నత విద్య, వృత్తి విద్యా కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ఉపకార వేతనాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రభుత్వం ఇంకా చెల్లించాల్సి ఉంది. సర్కారు ఒక యేడాది విడుదల చేసి మరోసంవత్సరం నిధులు మంజూరు చేయకపోవడంతో ఆయాకళాశాల్లోని విద్యార్థులు ఒర్జినల్, జిరాక్స్ ధృవపత్రాలు ఇవ్వకుండా విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తోంది. కాలేజీ, లైబ్రరీ, స్పెషల్‌ఫీజు పేరిట ఫీజులుచెల్లించాలని ఆపుతున్నాయి. ప్రైవేట్ ఉద్యోగాల కోసమైనా సర్టిఫికెట్ల పరిశీలన కోసం కనీసం జిరాక్స్ పత్రాలు ఇవ్వడంలేదు. సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను ఇబ్బందికి పెట్టడంబాధాకరం. ఫీజుల పేరిట సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఆయా కళాశాలలు ఇబ్బంది పెట్టొదని ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను బేఖాతరు చేస్తున్నాయి. విద్యార్థుల నుంచి ముక్కుపిండి వసూలు చేస్తున్నాయి. ప్రభుత్వం ఉన్నత విద్యా మండలి, ఆయాకళాశాలలపె చట్టరీత్యాచర్యలు తీసుకోవాలి. ఇబ్బందిపెట్టే విద్యాసంస్థలకు నోటీసులు జారీ చేయాలి.

-తలారి గణేష్, వెల్లంకి యాదాద్రి జిల్లా

### సమైక్యపోరాటమే పరిష్కారం

**ఇప్పటం** గ్రామంలో అక్రమంగా ఇళ్ల కూల్చివేతపై జనసేన ఘాటుగా స్పందిస్తే మిత్రపక్షమైన బిజెపిలో కనీస స్పందన కరవైంది. రాష్ట్రంలో అరాచక పాలనకి వ్యతిరేకంగా జనసేన శ్రేణులు పోరాటం చూస్తుంటే మిత్రపక్షంగా ఉన్న బిజెపి వారు పాలకపక్షంతో లాలూచి రాజకీయం చేస్తూ ఏ సందర్భంలోనూ జనసేనకు కనీసం తన సంఘీభావాన్ని తెలపడానికి కూడా ముందుకు రావడం లేదు. ఇప్పటికైనా జనసేన అధినేత తన మిత్రులెవరో, మిత్రులుగా నటిస్తున్నదెవరో సమీక్షించుకోవాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### గవర్నర్ స్థానం వివాదాలకు నెలవు!

**కేరళలో**ప్రభుత్వానికి, గవర్నర్‌గారికి మధ్య వివాదం పెరుగుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో అక్కడి కేబినెట్ ఒక ఆర్డినెన్స్ తీసుకువచ్చింది. విశ్వవిద్యాలయాల ఛాన్సలర్‌గా గవర్నర్‌నితొలగిస్తున్నట్టు ఆఉత్తర్వుల ఆమోదంగవర్నర్ పేరు మీదుగానే జరగాల్సి ఉన్నందున ఆయనేసంతకం పెట్టాల్సి ఉంటుంది. కాబట్టిప్రభుత్వం ఆయన్నేఅభ్యర్థిస్తోంది. తనకు తానే ఆఛాన్సలర్ కుర్చీ నుండి తొలగించుకునే ఆర్డినెన్స్‌కు సంతకం చేసి ఆమోదించమని. చిత్రంగా ఉంది కదూ! వారధిగా ఉండాల్సిన గవర్నర్ స్థానం ఇలా వివాదాలకు నెలవు కావడం శ్రేయస్కరం కాదు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### భూతాపం తగ్గింపునకు కట్టుపడాలి

**రాబోవు** దశాబ్దకాలంలో భూతాపం తగ్గింపునకు అగ్రదేశాలు సహా అన్ని దేశాలు కట్టుపడాలి. ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో ఈజిప్ట్‌లో జరుగుతున్న వాతావరణ సదస్సులో ప్రధానంగా గ్లోబల్‌వార్మింగ్‌ప్రభావం, గ్రీన్‌హౌస్ వాయువులతగ్గింపు, భూతాపం తగ్గించేందుకు వివిధ దేశాలు భవిష్యత్తు కార్యాచరణ ప్రకటించి భూమిపై ఉష్ణోగ్రతల నియంత్రణకు కృషి చేయాలి. గతంలో ప్యారిస్‌ఒప్పందం అమలు 1. డిగ్రీల సెంటిగ్రేడ్ ఉష్ణోగ్ర తలను తగ్గించే లక్ష్యానికి అగ్రదేశాలు ఏమాత్రం ప్రయత్నం చేయలేదు. ఐక్యరాజ్యసమితి కూడా అగ్రదేశాల వైపు కన్నెత్తి చూడడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వివిధ దేశాల ప్రభుత్వాధినేతలుకూడా తమరాజకీయ ప్రయోజనాలను పక్కన పెట్టి భూతాపంతగ్గింపునకు నూరుశాతం కట్టుపడాలి. కాలుష్యాన్ని వెదజల్లే పారిశ్రామిక సంస్థలపై ఉక్కుపాదం మోపాలి.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### ప్రభుత్వ అలసత్వం

**గుజరాత్** మోర్బి వద్ద తీగల వంతెన కూలిన దుర్ఘటన ఇటీవలి చరిత్రలో కనీవిని ఎరుగనిది. బ్రిటిష్‌కాలం నాటి ఈ వంతెనకు ఇటీవల మరమ్మతులు చేసి కొద్ది రోజుల క్రితమే రాకపోకలకు అనుమతించారు. ఈ వంతెనకు పూర్తిస్థాయిలో మరమ్మతులు జరగకుండానే ట్రాఫిక్‌కి అనుమతించారన్న ఆరోపణలు దురదృష్టకరం. తీగలవంతెన అతిసున్నితమైనది. అయినప్పుడు ఇంకా ఎన్నో జాగ్రత్తలు తీసుకోవాల్సింది. ఒకసారి వంద మందిని మాత్రమే అనుమతించగల వంతెనపైకి ఐదువందల మందిని అనుమతించడంఅధికారుల నిర్లక్ష్యవైఖరికి నిదర్శనం. ఈవంతెన మరమ్మతులను హడావుడిగా పూర్తి చేశారనీ, పెద్దఎత్తున అవినీతిచోటుచేసుకుందని, పూర్తిస్థాయి పరీక్షలు నిర్వహించకుండానే సందర్శకుల అనుమతికి తెరిచారన్న కథనాలపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయి విచారణ జరిపించాలి. పురాతన కట్టడాలపై ఏ ప్రభుత్వమైనాఅలసత్వం ప్రదర్శించడం సరికాదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఒక్క క్షణం ఆలోచించండి!

**ఈ మధ్యకాలంలో** కొందరు ఒంటరిగా బస్టాప్‌లలో ఉన్న ఆడ వాళ్లతో అసభ్యంగా ప్రవర్తిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారు కొందరు ఆడవాళ్లు ధైర్యంగా ఇటు వంటి వారికి బుద్ధిచెబుతున్నా, చాలామంది ఎందుకొచ్చిన గొడవలే అని మౌనంగా భరిస్తున్నారు. ఇలా ఆడవాళ్లను వేధించే వాళ్లు ఇలాంటి పరిస్థితి తమ తోబుట్టువులు, కుటుంబ సభ్యులకు ఎదురైతే ఎలా ఉంటుందో ఒక్కసారి ఆలోచిస్తే ఇక ఇటువంటి తప్పు ఎప్పుడూ చేయరు.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# విశ్వసనీయత లోపమే కాంగ్రెస్‌కు శాపం!

**కాంగ్రెస్ పార్టీ నేటికీ సజీవంగా ఉందంటే మొన్నటి మునుగోడు ఎన్నికల్లో అభ్యర్థికి ఇరవైమూడువేల ఓట్లకుపైగా వచ్చాయంటే ఆనాడు స్వాతంత్య్రసమరంలో పెద్దలుచేసిన త్యాగం, ఆతర్వాత ఇందిరాగాంధీ పేదప్రజల అభ్యున్నతికి చేపట్టిన సంస్కరణలు నేటికీ కొన్నివర్గాల మనస్సుల్లో స్థానంసంపాదించిపెట్టాయి. ఆ వర్గాలుకూడా కొందరి నాయకులచేష్టలతో, ప్రవర్తనలతో క్రమేపీదూరమైపోతున్నాయి. పార్టీ బలహీనమైపోతున్నది. ఇప్పటికైనా కాంగ్రెస్‌పెద్దలు ఆలోచించాలి. తమను ఒకనాడు ఆదరించిన వర్గాలే ఇప్పుడెందుకు దూరమవుతున్నాయో, విశ్వసించడంలేదో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసు కుంటే వారికేఅర్థమవుతుంది. ఆ కోణంలో ఆలోచించకుండా తమగొప్ప తమకు తుమ్మెద.. అన్నట్లు వ్యవహరించుకుంటూ ముందుకుపోతే రాబోయేరోజుల్లో జెండాపట్టుకోవడానికి కూడా మనిషి దొరక్కపోవచ్చు.**

దామెర్ల సాయిబాబ

ఓటమి అనేది కుంగిపోవాల్సిందికాదు. మరింత మెరుగైన స్థితికి చేరుకోవడానికి పనికివచ్చే నిచ్చెన అన్నారు పెద్దలు. ఎంతో అనుభవంతో చెప్పిన మాటలు అవి. గతంలో ఎందరో పెద్దలు పరాజయంపాలై అందులో నుంచి పాఠాలు నేర్చుకొని తిరిగి నూతనోత్సాహంతో కదనరంగంలోకి దిగి లక్ష్యాన్ని సాధించారు. అయితే పరాజయం పాలుకావడానికి కారకులు, కారణాలు, తప్పిదాలు, పొరపాట్లు కూలంకషంగా చర్చించి భవిష్యత్తులో అలాంటివి మళ్లీమళ్లీ దొర్లకుండా చర్యలు చేపట్టి ముందుకు అడుగులు వేసిన నాడే అవి నిచ్చెనలా పనిచేస్తుంది. లక్ష్యాలను సాధించగలుగుతారు. తెలంగాణలో వరుసగా అవమానకర పరాజయాల పాలవుతున్న తర్వాత కూడా కాంగ్రెస్ పార్టీ ఆ దిశలో అడుగులు వేయకపోవడం దురదృష్టకరం. గత ఏడెనిమిదేళ్లుగా కాంగ్రెస్‌పార్టీ తెలుగురాష్ట్రాల్లో గడ్డుపరిస్థితి ఎదుర్కొంటున్నది. 2014 అసెంబ్లీ ఎన్నికల నుండి వరుసపరాజయాలపాలు కావడానికి కారణాలు ఏమిటి? కారకులు ఎవరు? ఎక్కడ పొరపాట్లు జరుగుతున్నాయి? తదితర అంశాలు లోతుగా చర్చించి ఈ ఓటములతో గుణపాఠాలు నేర్చుకొని అడుగులువేయాలి. కానీ ఆకోణంలో రాష్ట్రనేతలు కానీ, అటు కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ అధిష్ఠానవర్గం కానీ అంతగా ఆలోచించడం లేదేమోననిపిస్తున్నది. గెలుపు ఓటములు సహజమే కావచ్చు. కానీ అవమానకర వరుస పరాజయాల మాటేమిటి? ఇవన్నీ పట్టించుకోకుండా ఎన్నికల లోపాలు, అధికార దుర్వినియోగం, మద్యం, డబ్బు పంపిణీ వంటి పరనిందలతో కాలం గడుపుతున్నారేమోననిపిస్తున్నది. మొన్నటి మునుగోడు ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ఘోరపరాయజంపాలైంది. 2018 ఎన్నికల్లో తొంభై ఏడువేలకుపైగా ఓట్లుసాధించి విజయదుందుభి మోగించినకాంగ్రెస్ పార్టీ ఈసారి అదే మునుగోడులో ఇరవైమూడువేల తొమ్మిది వందలకు పరిమితమై డిపాజిట్ గల్లంతయిందంటే ప్రజలకు ఎంత దూరమైపోతున్నదో అర్థం చేసుకోవచ్చు. మొన్న హుజురాబాద్‌లో అదే పరిస్థితి. అది కాంగ్రెసు సీటుకాదని సర్ది చెప్పుకొన్నారు. కానీ అంతకు ముందు సాధారణఎన్నికల్లో వచ్చిన ఓట్లు ఎన్ని? ఉప ఎన్నికల్లో వచ్చిన ఓట్లుఎన్నో పరిశీలిస్తే వారి మనసులకే అర్థమవుతుంది. మునుగోడు ఎన్నికలు అటు బిజెపి, ఇటు టిఆర్‌ఎస్ ప్రతిష్టాకరంగా తీసుకున్నాయి. ఎలాగైనా మును గోడు కైవసం చేసుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి, టిఆర్‌ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పటిష్టమైన వ్యూహాన్నే రూపొందించారు. పధ్నాలుగు మందిపైగా మంత్రులు, ఎనభై మందికి పైగా శాసన సభ్యులతోపాటు పార్టీ యంత్రాంగాన్ని మొత్తాన్ని మోహరించారు. మరొకపక్క నిరుపేద, రైతులకు, వృద్ధులకు చేయూతనిచ్చేవృద్ధాప్య పింఛన్, రైతుబంధు, రైతుబీమా, కళ్యాణలక్ష్మి లాంటి పథకాలతో పాటు ఇరవై నాలుగు గంటలు కరెంటు నిరంతరాయంగా అందివ్వడం లాంటి కార్యక్రమాలు ప్రకటించి అమలు చేస్తున్నారు. చేసినవి, చేయబోయేవి చెబుతూ ఇంటింటికి వెళ్లి టిఆర్‌ఎస్ కార్యకర్తలు, నేతలు ప్రజలను తమదైన శైలిలో అభ్యర్థించారు. కొన్ని పథకాలు అసంపూర్తిగా ఉన్నా కళ్లముందు కన్పిస్తున్నాయి. మొత్తం మీద టిఆర్‌ఎస్ శ్రేణులు చావోరేవో అన్నట్లుగా మునుగోడుయుద్ధంలో పనిచేశారు. బిజెపి ఆస్థాయిలో లేకపోయినా గట్టి ప్రయత్నమే చేసింది. ముఖ్యంగా ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు గ్రామగ్రామానికి తిరిగి ఓటర్లను కలుసుకుని వారిని ఆకర్షించేందుకు గంటలతరబడి వారితో గడిపారు. కేంద్రమంత్రులు, పార్లమెంటు సభ్యులు పార్టీ పెద్దలు కాలికి బలపం కట్టుకొని తిరిగారు. కాంగ్రెస్‌కు సంబంధించి ఆ స్థాయిలో ప్రయత్నం జరగలేదని చెప్పొచ్చు. కాంగ్రెస్ అభ్యర్థి పాల్వాయి స్రవంతి దాదాపు ఒంటరిపోరు చేశారనే చెప్పొచ్చు. అప్పుడప్పుడు పిసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితోపాటు మరికొందరు నేతలు రోడ్‌షోలు, సభలు, కొన్ని సమావేశాల్లో ఆమెతోపాటుపాల్గొని ప్రసంగించినా కాంగ్రెస్ పార్టీకి ఆర్థిక, అంగబలం లోటుకన్పించింది. గెలుపుకోసం కాంగ్రెస్‌వాదులంతా సమైక్యంగా త్రికరణశుద్ధిగా పనిచేయలేదని చెప్పొచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా నల్గొండ జిల్లాలో బలం ఉన్న భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## ఒక్క మాట

కీలకమైన ఈ తరుణంలో ముఖంచాటేసి విదేశీపర్యటనకు వెళ్లారు. ఇక పిసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై ఉన్న కోపంతో కొందరు, టిఆర్‌ఎస్‌తో ఉన్న లోపాయికారి సంబంధాలతో మరికొందరు, వ్యక్తిగత అవసరాల కోసం ఇంకొందరు, ఇలా కాంగ్రెస్ నేతలు ఏదో ముఖం చూపించి ప్రచారంలో హాజరేసుకున్నారే తప్ప మనస్ఫూర్తిగా కాంగ్రెస్ అభ్యర్థికి చేయూతనివ్వలేదని చెప్పొచ్చు. ఇలాంటి కారణాలు ఎన్నో కాంగ్రెస్‌పై విశ్వాసాన్ని సన్నగిల్లేలా చేశాయి. కాంగ్రెస్‌కు ఓటువేస్తే గెలిచిన తర్వాత ఏదో కారణాన్ని చూపి ప్రత్యర్థిపార్టీలో కలిసిపోతారనే ప్రచారం పట్ల ప్రజల్లో నమ్మకం రానురాను పెరిగి పోతున్నది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పద్దెనిమిది స్థానాలు గెలుచుకోగా ప్రస్తుతం ఐదుగురు ఎమ్మెల్యేలు మాత్రమే కాంగ్రెస్‌పార్టీలో ఉన్న విషయాన్ని పలువురు గుర్తుచేస్తున్నారు. అందుకే అన్నింటికంటే నమ్మకం అనేది ఎంతో ముఖ్యం. ఇది లోపించిన నాడు ఎన్నిమాటలు చెప్పినా, మరెన్ని పథకాలు ప్రకటించినా, నిరుపయోగం. విశ్వసనీయత అనేది ఒక సంఘటనతోనో, ఒక్కరోజులోనో ఏర్పడేదికాదు. ఎంతో కాలంగా నిశితంగా పరిశీలించి ప్రవర్తన, చెప్పేమాటలు, చేసే పనులు, అన్నింటిని బేరీజు వేసుకున్నతర్వాతనే ఒకవ్యక్తిపై అభిప్రాయం ఏర్పడుతుంది. నమ్మకం, విశ్వసనీయత ఏర్పర్చుకోవడం ఎంతకష్టమో, అది పోగొట్టుకోవడం అంత సులభం. ఒక్కక్షణం చాలు. విశ్వసనీయత లేకపోతే సాక్షాత్తు భగవంతుడు దిగివచ్చి చెప్పినా నమ్మరనే విషయాన్ని చెప్పడానికి ఎన్నో పౌరాణిక ఉదంతాలు ఉన్నాయి. వ్యాసభారతంలో సాక్షాత్తు శ్రీకృష్ణభగవానుడే ఈ విషయాన్ని లోకానికి చాటిచెప్పాడు. కురుక్షేత్ర యుద్ధంఅనంతరం పాండవులకు రాజనీతి బోధించమని శ్రీకృష్ణుడు అంపశయ్యపై ఉన్న భీష్మాచార్యున్ని కోరుతాడు. అవసాన దశలో ఉన్న తాను ఎలా చెప్పగలనని, మాట్లాడే శక్తి లేదని, అయినా తనకు అవేవీ గుర్తురావడం లేదని, తన అసక్తతను వ్యక్తంచేశారు. జ్ఞాపక శక్తితోపాటు సంపూర్ణ ఆరోగ్యం, అన్ని ఇస్తానని కృష్ణుడు కోరగా, అవన్నీ నాకు ఇచ్చి నాతో చెప్పించడం కన్నా మీరే చెప్పవచ్చుకదా అని భీష్మాచార్యుడు బదులిచ్చాడు. కౌరవ, పాండవుల పోరు జరుగుతున్నప్పుడు యుద్ధభూమిలోనే అర్జునుడికి భగవద్గీతబోధించాను. కానీ ప్రయోజనం లేకుండాపోయింది. మీ జీవిత అనుభవంతో రాజ నీతిని వడబోసి చెబితే అది వారికి ఉపయోగపడుతుంది. భావితరాల కోసం నిలిచిపోతుందని కృష్ణుడు భీష్ముడి ఔన్నత్యాన్ని చెప్పకనే చెప్పాడు. ఇచ్చిన మాటకోసం రాజ్యాన్ని త్యజించడమే కాదు ఆజన్మంతా బ్రహ్మాచారిగా, ఆదర్శజీవితం గడిపిన భీష్ముడిపై పాండవులకే కాదు, ఆ సామ్రాజ్యంలోని ప్రజలకు కూడా అపారమైన విశ్వాసం, నమ్మకం. ఆ కారణంగానే భీష్ముడితో రాజనీతిని శ్రీకృష్ణుడు చెప్పించాడు. ఇది విశ్వసనీయతకు ఉన్న ఉదాత్తత. తెలంగాణలోనే కాదు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి విశ్వసనీయత తగ్గిపోతున్నది. కోల్పోయిన విశ్వసనీయతను తిరిగి సాధించేందుకు ప్రజల్లో అభిమానం పెంపొందించేందుకు ఇప్పుడిప్పుడే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అందులో భాగంగానే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ జోడోయాత్ర ప్రారంభించారు. ప్రజల ఆదరణ లభిస్తున్నది కూడా. చివరిగా ఒక్కమాట. కాంగ్రెస్ పార్టీ నేటికీ సజీవంగా ఉందంటే, మొన్నటి మునుగోడు ఎన్నికల్లో అభ్యర్థికి ఇరవైమూడువేల ఓట్లకుపైగా వచ్చాయంటే ఆనాడు స్వాతంత్య్ర సమరంలో పెద్దలు చేసిన త్యాగం, ఆ తర్వాత ఇందిరాగాంధీ పేద ప్రజల అభ్యున్నతికి చేపట్టిన సంస్కరణలు నేటికీ కొన్ని వర్గాల మనస్సుల్లో స్థానం సంపాదించి పెట్టాయి. ఆ వర్గాలు కూడా కొందరినాయకుల చేష్టలతో, ప్రవర్తనలతో క్రమేపీ దూరమైపోతున్నాయి. పార్టీ బలహీనమైపోతున్నది. ఇప్పటికైనా కాంగ్రెస్ పెద్దలు ఆలోచించాలి. తమను ఒకనాడు ఆదరించిన వర్గాలే ఇప్పుడు ఎందుకు దూరమవుతున్నాయో, విశ్వసించడం లేదో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకుంటే వారికే అర్థమవుతుంది. ఆ కోణంలో ఆలోచించకుండా తమగొప్ప తమకు తుమ్మెద...అన్నట్లు వ్యవహరించుకుంటూ ముందుకుపోతే రాబోయే రోజుల్లో జెండా పట్టుకోవడానికి కూడా మనిషి దొరక్కపోవచ్చు. ●

# మానవ హక్కుల అమలు అంతంత మాత్రమే!

కనుక ఎల్లారెడ్డి

మానవ హక్కులు పేరులోనే మానవుడి పేరు జొప్పించడంతో వీటికి విశేష ప్రాధాన్యత ఏర్పడింది. ఇవి అందరికి ఉపయుక్తంగా ఉన్నాయి. కాబట్టి సార్వజనీనమైనవి. 1948లో ఐక్యరాజ్యసమితి మానవ హక్కులను ప్రకటించింది. ఒక లక్ష్యంతో ఈ ప్రకటన ఐక్యరాజ్యసమితి చేసింది. విశ్వమంతా ఒకే కుటుంబం అనే భావన ప్రజల్లో బాగా నాటుకుపోయేటట్లు చేసింది. ఐక్యరాజ్యసమితి చొరవతోనే ఇవి విశ్వవ్యాప్తం అయ్యాయి. ఒక గుర్తింపువచ్చింది. వీటికి గొప్ప ఆశయాలు ఉన్నాయి. వాటిలో ప్రధానంగా రక్షణపొందే స్వేచ్ఛ, అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటం ప్రధానమైన ఆశయాలు. వ్యక్తులలో నిబిడీకృతమైన నైపుణ్యాలను వినియోగించుకునే స్వేచ్ఛ, ఆశయాలు బహు ఉత్తమంగా ఉన్నాయి. అయితే ఆచరణలో ఏవీ ఉండడం లేదు. ప్రతిచోట మానవ హక్కులకు అన్యాయమే జరుగుతోంది. మా హక్కు మాకు కావాలి అని నినదించడం చూస్తూనేఉన్నాం. ఇటీవల ఒకప్రైవేట్‌సంస్థ ఉద్యోగులను తొలగించడం దుమారం రేపింది. ఇది ఆ సంస్థలోనే కాదు నేడు చాలాసంస్థలలో ఉద్యోగులను తొలగించే ప్రక్రియ ఉంది. అలా తొలగించబడిన ఉద్యోగులకు తదుపరి ఎక్కడా ఉద్యోగంరాక, కుటుంబాలను పోషించుకోలేక సతమతమవుతున్నారు. కొన్ని కుటుంబాలలో ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు. ఈవిధంగా జరగడం వారి హక్కును హరించడమే ఇక్కడ మానవ హక్కులుఎక్కడా? ఇది చూసే ఐక్యరాజ్యసమితి హక్కుల అధ్యక్షుడు వొల్కర్ టక్కర్ మానవ హక్కులు ఉద్యోగుల నైపుణ్యాలను గౌరవించడం ప్రధానం అని పేర్కొన్నారు. సంస్థ నుంచి ఉద్యోగులను తొలగించడం ద్వారా ఆయనస్పందిస్తూ ఉద్యోగులను తొలగించడంలో వారుఅభద్రతాభావంతో ఉంటారని, వారి కుటుంబాలు వీధినపడతాయని ఇది మంచి పద్ధతికాదని ఆసంస్థ నూతన యజమాని తెలియచేశారు. ఉద్యోగులను తొలగించాలి అనుకుంటే ముందుగా వారికి చెప్పి మీరు ఆరు నెలల్లోగా మరో ఉద్యోగం చూసుకోండి అని అప్పటి వరకు వారికి వచ్చే వేతనం ఇవ్వాలి. ప్రస్తుతం కొన్ని సంస్థలు అవేమీ ఇవ్వడంలేదు. ఇది ఎక్కువగా ఎక్కడ ఉందంటే భారత్‌లో కొన్నిరాష్ట్రాలలో ప్రైవేట్ సంస్థలలో పనిచేసేవారు ముఖ్యంగా బోధనాసంస్థలలో పనిచేసేవారు తమ హక్కులను కోల్పోతున్నారు. ఇక్కడ యాజమాన్యం వారిహక్కులు అణగద్రొక్కడం శోచనీయం. సదరు ఉద్యోగినెలలో మధ్యలో కొన్ని కారణాలవల్ల డ్రాప్ అయితే అంతవరకు అతనికి రావాల్సిన బకాయిలు చెల్లించాలి. ఇవేమీ సంస్థలు చేయడంలేదు. అంతవరకు అతను చేసిన శ్రమ అంతా నిరుపయోగం. ఏమైనా ప్రశ్నిస్తే వారు మధ్యలో వెళ్లారు మాకు, మాసంస్థకు నష్టంఅని యాజమాన్యం చెప్పడం, దానికి కొందరు ఉద్యోగులు ఎదురుతిరగడం, కొందరు మౌనంగా ఉంటున్నారు. ఇంకా కొన్నిసంస్థలలో ఉద్యోగి ఉండగానే అతనిస్థానంలో మరొకరిని చేర్చుకోవడం చూస్తే ఇక మానవ హక్కులు ఎక్కడ సమర్థవంతంగా పనిచేస్తున్నాయి? అనే ప్రశ్న ఉదయిస్తోంది. ఉద్యోగి తనంతట తానే తొలగిపోతే అతను పనిచేసిన దానికి వేతనం ఇవ్వాలి. తదనంతరం సంస్థ వారిస్థానంలో మరొకరిని నియమించుకోవచ్చు. ఇదంతా ఒక ఎత్తైతే కంపెనీ పని భారం తగ్గించుకోవాలని, లేక పొదుపు చర్యలు తీసుకోవాలని తలంచినప్పుడు కొన్ని ప్రముఖసంస్థలు ఉద్యోగులను తొలగించడం వారి హక్కులను కాలరాయడమే ఈ వివక్షతొలగాలి. అందుకే సంస్థలలో తప్పుడుప్రచారం ఉండకూడదని టర్క్ పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి హక్కును గౌరవించాలి. ఉద్యోగిని గౌరవప్రదంగా చూసుకోవాలి. ఉద్యోగులేసంస్థలకు మూలస్తంభం వంటివారు. ఊపిరి వారే, ఉద్యోగులే లేకపోతే సంస్థలు ఆగిపోతాయి. ●

# ఉద్యోగ సంఘ నేతలు విమర్శలకు అతీతులా?

డాక్టర్ కోలాహాలం రామ్ కిశోర్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడే 1956లో, ఆ తర్వాత కూడా తెలంగాణ ఉద్యోగులు అనేక ఇబ్బందులు పడ్డారు. వారు ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర ఏర్పాటును ఎంతమాత్రం అంగీకరించలేదు. వారి అనుమానాలు, అపోహలు, భయాలను ఖాతరు చేయకుండానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. పెద్దమనుషుల ఒప్పందం నియమాలు, హామీలను లక్ష్యపెట్టలేదు. ఆంధ్రపాలకులు తెలంగాణ ఉద్యోగులకూ అనేక ఇబ్బందులు కలిగించారు. చివరకు వారి ప్రోద్బలంతోనే 1969 తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంగా పోరాటం ప్రారంభమైంది. ఉద్యమ సమయంలో తెలంగాణ ఉద్యోగులు పోలీసుల లాఠీదెబ్బలు, జైళ్లలో నిర్బంధాలుఎదుర్కొన్నారు. వారి వీరోచిత పోరాటంతోనే తెలంగాణలో అన్నివర్గాల ప్రజలనూ, రాజకీయ పార్టీలనూ, నాయకులనూ ఏకం చేసి ప్రత్యేక రాష్ట్ర ఉద్యమబాట పట్టించారు. 2001లో కూడా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రసమితి ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ ఉద్యమంలో ఉద్యోగులు సబ్బండ వర్గాలను కలుపుకొని రాస్తారోకోలు, రైలురోకోలు సాగరహారం, వంటావార్పు, ధర్నాలు, మిలియన్ మార్చ్ ఒకటి కాదు అనేక వినూత్న పోరాట విధానాలను చేపట్టారు. కవులు, కళాకారులు, మేధావులు, విద్యార్థులు మిగతా అన్నివర్గాల వారి తోడ్పాటుతో రాష్ట్ర సాధనాకృషి ఫలించింది. ఈ సందర్భంగా యన్.జి.ఓల పాత్ర మరువలేనిది. 1956 మొదలు నేటి వరకు ఉద్యోగ సంఘ నాయకులు ఆయా ప్రభుత్వాలతో సంప్రదించి అనేక ఉద్యమరూపాలలో పోరాడి అనేక ఘనవిజయాలు సాధించిన మాట నిజం. ఆ పోరాటాలు ఉద్యోగుల ఉద్యమ చరిత్రలో నిలిచిన మాట కూడా నిజం. అయితే బిజెపి రాష్ట్ర నాయకుడు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు తెలంగాణ ఉద్యోగుల గురించి కాదు. కొందరి ఉద్యోగ సంఘ నాయకుల ప్రవర్తన గురించి మాత్రమే. మునుగోడు యన్.జి.ఓ కార్యాలయంలో టి.ఆర్.ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌కు అనుకూలంగా యన్.జి.ఓ రాష్ట్ర అధ్యక్షుడు మామెండ్ల రాజేందర్ సమక్షంలో జిల్లా అధ్యక్షుడు మంత్రవాది శ్రవణకుమార్ బహిరంగ మద్దతు తెలిపి రాజకీయ ప్రసంగం చేయడం అభ్యంతకరం. ఉద్యోగ సంఘ నాయకులకు రాజకీయ ప్రసంగాలు దేనికి? అంత ఉత్సాహం ఉంటే ఉద్యోగాలకు రాజీనామా చేసి టి.ఆర్.యస్‌పార్టీ తరపున ప్రచారం చేస్తే ఎవరికీ అభ్యంతరం ఉండదు. తెలంగాణ యన్.జి.ఓ నాయకులు ప్రభుత్వానికి సంప్రదింపుల ద్వారా నివేదికలు సమర్పించి తమ న్యాయమైన డిమాండ్‌లు సాధించాలి. అవసరమైతే వివిధ పోరాటాల మార్గాల ద్వారా దశలవారీగా ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించుకోవాలి. అంతేకానీ తమ సొంత ట్రాన్స్‌ఫర్లు, తమ అనుచరుల అక్రమ ప్రమోషన్లు, ఇతర ఆర్థిక ప్రయోజనాల కోసం తమ వ్యక్తిత్వాన్ని, సాటి ఉద్యోగుల ప్రయోజనాలకు గండి కొట్టరాదు. ముఖ్యంగా తెలంగాణ యన్.జి.ఓ సంఘ నాయకులు ఈ సమస్యలు పరిష్కారించలేదని ఉద్యోగులు తమ బాధను వ్యక్తం చేస్తున్నారు. అవి ఏమిటంటే ఒకటో తేదీన జీతం రావడం లేదు. 317 జి.ఓతో భార్యా భర్తలను విడగొట్టారు. వారి సమస్యలు పట్టించుకోలేదు. బదలీలు, పదోన్నతులు రావటం లేదు. పండితు



లు, పిఈటిల హామీలు నెరవేర్చడం లేదు. ఉద్యోగులకు అనేక సమస్యలున్నా పట్టించుకోకుండా ప్రభుత్వంతో యూనియన్ నాయకులు రాసుకపూసుకు తిరుగుతూ, తమతమ అనుచరుల ప్రయోజనాల కొరకే కృషిచేస్తున్న టిజిఓ, టిఎన్జీఓ ఉద్యోగ సంఘాల నాయకులు చిన్న చిన్న విమర్శలకే అసహనం ప్రదర్శించడం చూస్తుంటే నవ్వొస్తుంది. మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంలో డిఏ ఇవ్వకున్నా ఇచ్చినట్టు, ఉద్యోగుల కోర్కెలన్నీ సి.యం అంగీకరించినట్టు ప్రకటించడాన్ని ఏమనాలి? రాష్ట్రం డి.ఏ.లు ప్రకటించకపోయినా కిమ్మనని ఉద్యోగ సంఘాల నాయకులను ఏమనాలి? ఉద్యోగుల సరెండర్ లీవులు, ఇతర సప్లిమెంటరీ బిల్లులు, మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు నెలల తరబడి పెండింగ్ పెట్టినా కిమ్మనని ఉద్యోగ సంఘాల నాయకులను ఎలా ఉపేక్షించాలి? ఒకే స్థానంలో నాలుగైదేళ్లుగా పనిచేయిస్తూ బదలీలు జరపకుండా ఇబ్బందులు పెడుతున్నా స్పందించని ఉద్యోగ సంఘాల నాయకులను ఏమనాలి? 10వ తారీఖు వరకూ జీతాలు రాకపోయినా చీటికిమాటికి వెళ్లి ప్రతీదానికి ఒకరోజు వేతనం విరాళంగా ప్రకటించే నాయక గణాన్ని ఏమనాలి? పీఆర్సీని మూడేళ్ల ఆలస్యం చేసి మొత్తం ఐ.ఆర్.సి.ని తీసేస్తే, ఒక సంవత్సరం ఆరియర్స్ ఇవ్వకుండా, ఇచ్చే ఆరియర్స్‌ని కూడా 12 విడతలుగా ఇచ్చి, పిఆర్సీ అనామలిస్ గురించి చర్చించని వారని ఏమనాలి? భార్యాభర్తలను ఒకే దగ్గర పనిచేసేటట్లు చూస్తామని ఇచ్చిన హామీపై అమలుకై ప్రశ్నించని వారిని ఏమనాలి? 317 జి.ఓను ఆదరాబాదరగా రూపొందించడం, అమలులో ఉద్యోగ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురాకుండా, హడావిడిగా అమలు చేస్తుంటే పట్టించుకోకుండా ఏమీ చేయలేక, ఉద్యోగుల మరణాలకు, ఆవేదనకు కారణమైన నాయకులను ఏమనాలి? నేటికీ 317 జి.ఓ అమలు పూర్తి కానేలేదు. ఆర్టీసీ ఉద్యోగులు తమఉద్యోగాలు పణంగా పెట్టి, ఆత్మహత్యలు చేసుకున్నా సాటి ఉద్యోగులకు నైతిక మద్దతు తెలపని వారినేమనాలి? విఆర్వో లాంటి రెవెన్యూ ఉద్యోగులను తీసేసివారిని వేరే డిపార్ట్‌మెంట్లకు విసిరేసినా పట్టించుకోని, చర్చించడానికి ఆలోచన చేయని వారిని ఏమనాలి? రిటైర్డ్ ఉద్యోగులకు దక్కాల్సిన ప్రయోజనాలను, బెనిఫిట్స్‌ను, అరియర్స్‌ను నెలలు నెలలుగా ఇవ్వకపోయినా పరిష్కరించకపోయే వారిని ఏమనాలి? ఉద్యోగుల పని ప్రదేశాలలో సరైన వసతులు, సదుపాయాలు లేకపోయినా ప్రశ్నించని వారినేమనాలి? మెడికల్ రీయింబర్స్‌మెంట్లు క్లెయిమ్స్, ట్రీట్మెంట్స్, కాంపన్సేషన్ విషయాలలో ఎన్నో సమస్యలున్నా పరిష్కరించలేని వారినేమనాలి? ప్రభుత్వాలు వస్తుంటాయి పోతుంటాయి. ఉద్యోగులు మాత్రం ప్రభుత్వ అవసరాలకు తగ్గట్టు వారివిధులు నిర్వర్తిస్తారు. అసలు సంఘాలు ఉన్నదే సభ్యుల సమస్యల పరిష్కారం కోసం. అయితే ఇప్పటివరకు ఎన్ని సమస్యలు పరిష్కరించారు? శ్వేత పత్రం విడుదల చేసి రాజకీయ నాయకుల కామెంట్స్ మీద స్పందించండి! రాజకీయ పార్టీల నాయకుల వలే ఉద్యోగ సంఘ నాయకులు మాట్లాడటమేమిటి? ప్రభుత్వానికి, అధికార పార్టీకి గుడ్డిగా మద్దతు తెలుపుతూ, ఎన్నికల సమయంలో అధికార పార్టీ తరపున ఆత్మీయసమ్మేళనాలను జరిపేటమేమిటి? భుజాలు తడుముకోవడమాని, ఉద్యోగుల, పెన్షనర్ల బాగు కోసం ఆలోచన చేసి, పెండింగ్ సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించడం మంచిది. పైగా సర్వీసు రూల్స్ జి.ఓ.ఎమ్ఎస్.నెం.77, జి.ఎ.ఎస్‌సి నెం.19(1) ప్రకారం నేరంకూడా. ఉద్యోగులు రాజకీయ పార్టీలతో ప్రత్యక్ష సంబంధాలు కలిగిఉండరాదు. రాజకీయ పార్టీలలోసభ్యత్వం స్వీకరించరాదు. ఎన్నికలలో ప్రచారం చేయరాదు. ఈ విషయాలు ఎన్.జి.ఓ నాయకులకు తెలియదనుకోవాలా? ●




"ఉత్తమమైన రవాణా, అనుసంధానం, ఉత్పాదకత, స్థిరత్వం మరియు భద్రత కొరకు భవిష్యత్ తరం మౌలిక సదుపాయాల కల్పన కొరకు మా ప్రభుత్వం నిరంతరం శ్రమిస్తున్నది."

**నరేంద్ర మోది,** ప్రధానమంత్రి

# రూ. 2,300 కోట్ల పెట్టుబడితో 3 జాతీయ రహదారి ప్రాజెక్టులకు శంఖుస్థాపన

**'మెదక్-సిద్దిపేట-ఎల్కతుర్తి' సెక్షన్ లో పేవ్డ్ షోల్డర్స్‌తో రెండు వరుసల రహదారి విస్తరణ**
(NH-765DG I పొడవు : 134 కి.మీ I వ్యయం: ₹ 1461 కోట్లు)

**'బోధన్-బాసర-భైంసా' సెక్షన్ లో పేవ్డ్ షోల్డర్స్‌తో రెండు వరుసల రహదారి విస్తరణ**
(NH-161BB I పొడవు : 56 కి.మీ. I వ్యయం: ₹ 644 కోట్లు)

**'సిరొంచ - మహదేవ్‌పూర్' సెక్షన్ లో పేవ్డ్ షోల్డర్స్‌తో రెండు వరుసల రహదారి విస్తరణ**
(NH-353C I పొడవు : 17 కి.మీ. I వ్యయం: ₹ 163 కోట్లు)

- 2014 నుండి తెలంగాణలో జాతీయ రహదారుల పొడవు రెండింతలు పెరిగింది.
- ప్రధాన మంత్రి ప్రస్తుత చొరవ, దీర్ఘ దృష్టితో తెలంగాణకు అత్యాధునిక మౌలిక సదుపాయాలతో మరింత మెరుగు పరుచుట.
- తెలంగాణ అభివృద్ధికి రూ. 6500 కోట్ల వ్యయంతో ఎకనామిక్ కారిడార్‌ల నిర్మాణం.
- హైదరాబాద్ చుట్టు 350 కి.మీ. పొడవైన రీజనల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్) నిర్మాణంతో అనుసంధానం.
- హైదరాబాద్ నగరంలో రూ.3821 కోట్లతో ఫ్లైఓవర్లు & ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం.
- 207 కి.మీ. పొడవైన ఆధునిక జాతీయ రహదారుల నిర్మాణంతో తెలంగాణ అభివృద్ధి కోసం భారత ప్రభుత్వ ప్రయత్నాలు మరింత వేగవంతం.
- తెలంగాణలోని వ్యవసాయ, వస్త్ర మరియు పాల ఉత్పత్తి ప్రాంతాలకు మెరుగైన జాతీయ రహదారులతో అనుసంధానికి 3 ప్రాజెక్టులతో నిర్ధారణ.
- హైదరాబాద్ వరంగల్ ఇండస్ట్రియల్ కారిడర్, కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను అనుసంధానించే ప్రాజెక్టుల ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు.
- తెలంగాణ మరియు మహారాష్ట్ర మధ్య అంతర్రాష్ట్ర కనెక్టివిటీని బలోపేతం చేయడం.
- బొగ్గు గనులు మరియు థర్మల్ పవర్ ప్లాంట్ ప్రాంతాలకు సులువైన మార్గం లభ్యం.
- బలమైన జాతీయ రహదారుల అనుసంధానం ద్వారా మేడారంలోని ప్రసిద్ధ గిరిజన పుణ్యక్షేత్రం (సమ్మక్క-సారక్క) మరియు బాసరలోని సరస్వతి ఆలయానికి త్వరగా చేరుకోవడానికి మెరుగైన సౌకర్యం.

## శ్రీ నరేంద్ర మోదీ
**ప్రధాన మంత్రి**
వారి అమృత హస్తాల మీదుగా

అధ్యక్షత వహించువారు

**డా. తమిళసై సౌందరరాజన్**
గవర్నర్, తెలంగాణ

**శ్రీ కె.చంద్రశేఖర్ రావు**
ముఖ్యమంత్రి, తెలంగాణ

**జి. కిషన్ రెడ్డి**
కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మరియు ఈశాన్య ప్రాంతం అభివృద్ధి శాఖ మంత్రివర్యులు

**శ్రీ వేంకటేశ్ నేత బోర్లకుంట**
పార్లమెంటు సభ్యుడు

**శ్రీ బండి సంజయ్ కుమార్**
పార్లమెంటు సభ్యుడు (లోక్‌సభ)

**శ్రీ కోరుకంటి చందర్**
శాసన సభ సభ్యుడు

**12 నవంబర్, 2022 (శనివారం) మధ్యాహ్నం 2.30 గం॥లకు**
**NTPC, రామగుండం నందు, తెలంగాణ**

DD న్యూస్‌లో ప్రత్యక్ష ప్రసారంలో చేరండి

# జనాభా ప్రాతిపదికన దేశంలో బిసి రిజర్వేషన్లు పెంచాలి

## - బిసిలకు పెద్ద పీట వేస్తున్న ఘనత సిఎం జగన్‌దే

## - రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య



ఆర్ కృష్ణయ్యను సన్మానిస్తున్న బిసి సంఘం జిల్లా అధ్యక్షులు చక్రధర్ యాదవ

**అనంతపురం, నవంబర్ 11 ప్రభాతవార్త బ్యూరో** జనాభా ప్రతిపాదికన దేశంలో బిసి రిజర్వేషన్లను పెంచాలని రాజ్య సభ సభ్యులు, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. అనంతపురం నగరానికి విచ్చేసిన ఆయన అనంతపురం నగరంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బిసిలకు రాజ్యాధికారం కల్పించాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో రాజ్యాంగ బద్ధ పదవులతోపాటు నామినేటెడ్ పదవుల్లో సైతం రిజర్వేషన్లను కల్పిస్తున్న ఘనతను సాధిస్తున్నారన్నారు. బిసిల అభివృద్ధి బాటలో పయనించాలంటే విద్యతోపాటు రాజకీయంగాకూడా రాణించాలని అప్పుడే చైతన్యవంతులైన బిసి సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. బిసిలను గతంలో పాలించిన నేతలు ఓటు బ్యాంకుగా వాడుకున్నారు తప్పా వారికి సరైన ప్రాధాన్యతను కల్పించలేక పోయారన్నారు. అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బిసిలకు రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తుండటంతోపాటు అన్ని కులాలకు కార్పోరేషన్లు ఏర్పాటు చేసి వాటికి పాలక వర్గాలను ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నారు. బిసిలు ఓటర్లు మాత్రమే కాదని, లీడర్లుకావాలన్న లక్ష్యంతో సర్పంచులు, ఎంపిటిసిలు, ఎంపిపిలు జడ్పి చైర్మన్లు, మేయర్లు వంటి పదవులలో సముచితస్థానం కల్పించి నాయకత్వ బాధ్యతలను అప్పగించారన్నారు. రాజకీయంగా వాటా ఇవ్వడంతోపాటు బడ్జెట్‌లో కూడా వాటాకల్పించి బిసిలకు అండగానిలుస్తున్నారనికొనియాడారు. 49 సంవత్సరాల పాటు బిసి సమస్యలపై తన పోరాట ప్రస్తానంలో ఎందరో ముఖ్యమంత్రులనుచూశానని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లాంటి ముఖ్యమంత్రి తొలిసారిగా చూస్తున్నాన్నారు. బిసి బిల్లు పార్లమెంట్‌లోప్రవేశ పెట్టి చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. బిసిల అభ్యున్నతి కోసం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న కృషిని చూసి ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు ఆయనపై ఆరోపణలు చేస్తున్నారని బిసిలు ఎవరూ వారి మాటలను నమ్మవద్దని సూచించారు. బిసిలకు అన్నింటిలో సమాన హక్కులు కల్పించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వాదించాలని కోరారు. అంతకు మునుపు కనకదాసు జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. అంతకు మునుపు బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చక్రధర్ యాదవ్ నివాసానికిఆయన విచ్చేసి తేనేటి విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో బిసి కులాల జేఏసి రాష్ట్ర కన్వినర్ రమేష్‌గౌడ్, నాయకులు జోగి రాజేంద్ర, బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు అధిక ప్రాధాన్యత

### రూ.450 కోట్లతో 10 వేల మందికి లబ్ది కల్గేలా ప్రణాళిక- రాయలసీమ జిల్లాల్లో చిత్తూరు జిల్లా అగ్రస్థానం - చిత్తూరు జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు అనుకూల వాతావరణం - రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ కార్యదర్శి చిరంజీవి చౌదరి

**చిత్తూరు, నవంబర్ 11** ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ-2025ను ఆమోదించిందని, దీని ద్వారా ప్రతి జిల్లాలో సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుకు చర్యలు తీసుకొంటున్నామని రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ కార్యదర్శి చిరంజీవి చౌదరి అన్నారు. చిత్తూరు ఆర్‌అండ్‌బి అతిధి గృహంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్రంలో 2020-25 సంవత్సరాలకు గాను 450 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 10 వేల మందికి లబ్ది చేకూర్చేవిధంగా ఈ పథకం రూపొందించడం జరిగిందన్నారు. ఈ పథకం కింద ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 835 మందికి రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ పథకం కింద చిత్తూరు జిల్లాలో ఇప్పటి వరకు 64 మందికి రుణాలు మంజూరు చేయగా రాయలసీమ జిల్లాల్లో చిత్తూరు జిల్లా ఈ పథకంలో అగ్రస్థానంలో నిలిచిందన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ-2025లో భాగంగా మొదటి దశలో ప్రతి జిల్లాలో ప్రధానంగా పండిస్తున్న పంటలకు సంబంధించి 10 పెద్ద సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధ పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం ద్వారా క్వాలిటీ సర్టిఫికేషన్, ప్రొడ్యూస్ సర్టిఫికేషన్, బ్రాండింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్, స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్, వర్కింగ్ క్యాపిటల్, మౌళిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు అందించడం జరుగుతుందన్నారు. దీని ద్వారా రాష్ట్రంలో అక్కడక్కడ ప్రస్తుతం అనధికారికంగా నిర్వహిస్తున్న ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను అధికారికంగా నిర్వహించుకోవడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. అలాగే ప్రతి జిల్లాకు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా హార్టికల్చర్ ఆఫీసర్‌ను నియమించడం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టుకు అయ్యే మొత్తం వ్యయంలో 60:40 నిష్పత్తిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భాగస్వాములుగా వుంటాయన్నారు. అలాగే ఈ పథకం కింద ఆహార శుద్ధి సంబంధిత వ్యాపారాలు నిర్వహిస్తున్న స్వయం సహాయక సంఘాలకు విత్తనం, మూలధనం నిమిత్తం 40 వేల రూపాయలు గ్రాంట్ రూపంలో ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే బ్యాంకుల ద్వారా రుణలు సైతం పొంది యూనిట్లను ఏర్పాటు చేసుకోవచ్చునన్నారు. యూనిట్‌ల ఏర్పాటుకు అవసరమైన డిపిఆర్‌లను సిద్ధం చేసుకోవడానికి ఫుడ్ ప్రాసెసింగ్ డిపార్ట్‌మెంట్ సిద్ధంగా వుంటుందన్నారు. రానున్న రోజుల్లో ఎంఎస్‌ఎంఇ కింద ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెద్ద ఎత్తున ఏర్పాటు చేసుకొనే అవకాశం వుంటుందన్నారు. దీని ద్వారా రైతులకు ఆదాయం లభిస్తుందని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. జిల్లాలో ప్రస్తుతం తేనె ప్రాసెసింగ్ యూనిట్‌లో ప్రతి నెలా 500 నుండి 700 కిలోలను ప్రాసెసింగ్ చేసి ప్రైవేటు కంపెనీల ద్వారా మార్కెటింగ్ చేస్తున్నామన్నారు. ప్రైమరీ, సెకండరీ ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిందన్నారు. దీని ద్వారా రైతులు తాము పండించిన పంటలకు ఎక్కువ శాతం మార్కెటింగ్ చేసుకొనే అవకాశం లభిస్తుందన్నారు. చిత్తూరు జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు అవకాశాలు ఎక్కువగా వున్నాయని దీనిని సద్వినియోగం చేసుకొంటే జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతో పాటు రైతులకు మరింత మేలు జరుగుతుందన్నారు.

# పార్టీ జెండాలు, బ్యానర్ల తొలగింపుపై సోమువీర్రాజు ఫైర్

## జివిఎంసి అధికారుల తీరుపై అసహానం

**ప్రభాతవార్త, విశాఖపట్నం :** ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతాపార్టీ అధినేత సోమువీర్రాజుకు కోపం వచ్చింది. అంతే నడిరోడ్డుపై జీవీఎంసీ అధికారులపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అందుకు కారణం లేకపోలేదు. శనివారం, ఆదివారాల్లో భారత ప్రధాని నరేంద్ర మోదీ విశాఖ పర్యటన నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసింది. దీనికి ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి భారీగా జనసమీకరణకు వైసీపీ, బీజేపీ ప్రణాళికలు సిద్ధం చేసుకుని అమలు పరుస్తున్నాయి. కాగా ప్రధాని పర్యటన నేపథ్యంలో నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు జీవీఎంసీ సర్వశక్తులూ ఒడ్డుతోంది. అన్ని జంక్షన్లు లైటింగ్‌తో శోభను సంతరించుకున్నాయి. ప్రధాని సభ సక్సెస్‌ను తమ ఖాతాలో వేసుకునేందుకు వైసీపీ, బీజేపీ పోటీ పడుతున్నాయి. ఇందులో భాగంగా ప్రధాన కూడళ్ళలో బీజేపీ జెండాలు, బ్యానర్లు, వాల్‌పోస్టర్లతో నగర బీజేపీ ముంచెత్తింది.



దీంతో అధికార పార్టీ వైసీపీ జీవీఎంసీ అధికారులను రంగంలోకి దింపి బీజేపీ జెండాలను, బ్యానర్లు, వాల్ పోస్టర్లను తొలగించేందుకు శనివారం సాయం త్రం రంగంలోకి దిగి సిరిపురం జంక్షన్ సర్కిల్‌లో బీజేపీ జెండాలను తొలగింస్తోంది. ఈ సమాచారం అందుకున్న రాష్ట్ర పార్టీ అధ్యక్షులు సోమువీర్రాజు హుటాహుటిన సిరిపురం చేరుకుని జెండాలను తొలగిస్తున్న జీవీఎంసీ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. ఒక దశలో అధికారులపై తీవ్ర స్థాయిలో ఫైర్ అయ్యారు. జాతీయ పార్టీ జెండాలను ఎలా తొలగిస్తారంటూ మండిపడ్డారు.

తాము ముందుగా కమిషనర్‌తో మాట్లాడిన తరువాతనే జెండాలను ఏర్పాటు చేశామని ఇప్పుడెలా తొలగిస్తారంటూ నిలదీశారు.

జీవీఎంసీ వాహనంలోని పార్టీ జెండాలు, బ్యానర్లను తానే స్వయంగా కిందకు లాగి సర్కిల్‌లో అలంకరించమని పార్టీ క్యాడర్‌ను ఆదేశించారు.

# ఢిల్లీ లిక్కరు స్కామ్‌లో సిఎం జగన్‌కు ముడుపులు అందాయి: సిపిఐ రామకృష్ణ

**విజయవాడ,నవంబరు11, ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి రాష్ట్ర సమితి కార్యదర్శి,మాజీ ఎంఎల్ఏ కె.రామకృష్ణ తీవ్ర ఆరోపణలు చేసారు.ఎంపీ విజయసాయిరెడ్డి అత్యంత సమీప బంధువు శరత్ చంద్రారెడ్డికి ఈ స్కామ్‌లో 30శాతంపైగా భాగసా వ్యమ్యం ఉన్నట్లు విచారాణాధికారులు ప్రకటించారన్నారు.శుక్రవారం రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ శరత్‌చంద్రారెడ్డి నుంచి జగన్‌కు భారీగా ముడుపులు అందాయన్నారు.రూ.9వేల కోట్లుకు పైగా ముడుపులు జగన్ తీసుకున్నట్లు అభియోగాలున్నాయన్నారు.ఇవన్నీ ఏపీ సీఐడీకి కన్పించలేదా ? అని ప్రశ్నించారు,కేసుల నుంచి,ఇతర అభియోగాలనుంచి బయటపడేందుకు సీఎం జగన్ నానా తంటాలు పడుతున్నారన్నారు.ఏపీకి ప్రత్యేక హోదా,విశాఖ స్టీల్



ప్లాంటును ప్రైవేటీకరణ చర్యలకు సంబంధించి కేంద్రాన్ని నిలదీయాల్సిన సీఎం జగన్ ప్రధాని మోడీ ముందు తలలు వంచుతున్నారన్నారు,విశాఖలో స్టీల్ ప్లాంట్ కార్మికులకు అరెస్ట్ చేయడం దారుణమన్నారు.ప్రజా సంఘాల నేతలను గృహ నిర్బంధం చేసారని మండిపడ్డారు.ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాలని మోడీని జగన్ డిమాండ్ చేయాలన్నారు.విశాఖ స్టీల్ ప్లాంట్‌పై మోడీతో ప్రకటన చేయించాలన్నారు.సీఎం జగన్ అనుసరిస్తున్న నిరంకుశ విధానాలకు కాలం చెల్లనున్నదన్నారు.ప్రజలు తమ హక్కులపై ఉద్యమించే హక్కులను కాలరాయడం సరికాదన్నారు.

# అధ్యాపకులు కొత్తపద్ధతుల్లో బోధనకు సన్నద్ధం కావాలి



## తిరుపతి పద్మావతి వర్సిటీ స్నాతకోత్సవంలో గవర్నర్ హరిచందన్

**తిరుపతి,నవంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** మారుతున్న కాలానికి అనుగుణంగా ఉమ్మడి బోధన, వర్చువల్ లర్నింగ్, ఉపన్యాసాల ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థల మధ్య విజ్ఞానాన్ని పంచుకోవాలని ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర గవర్నర్,తిరుపతి పద్మావతి విశ్వవిద్యాలయం ఛాన్సలర్ బిశ్వభూషణ్ హరిచందన్ పిలుపు నిచ్చారు. అధ్యాపకులు కొత్తపద్ధతుల్లో బోధనకు సన్నద్ధం కావాలని అన్నారు. భారతీయ ఉన్నత విద్యాసంస్థలలో తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం 24వ స్థానంలో నిలవడం, 2021-22 ఫార్మశీ విభాగంలో 42వ ర్యాంకు సాధించడం సంతోషమన్నారు. పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం 19,20వ స్నాతకోత్సవం శుక్రవారం మధ్యాహ్నం జరిగింది. ఈ వేడుకకు కులపతి హోదాలో గవర్నర్ హరిచందన్ పాల్గొన్నారు. ఈ విశ్వవిద్యాలయం విద్యార్థినులను దేశ నిర్మాణ కర్తలుగా శిక్షణ ఇవ్వాలనే స్థాపించిన లక్ష్యాన్ని సాధించి జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకునే విధంగా ఉందని అన్నారు. ఎన్ఈపి 2020 విద్యార్థులలో సామర్థ్యాన్ని మెరుగు పరచడానికి, వంద శాతం బాలికలు పాఠశాలల్లో నమోదుకు అవకాశం వంటి చట్టాలు ఉన్నాయని చెప్పారు. ఇప్పటికే ఈ విశ్వవిద్యాలయం నుండి 6వేలమందికిపైగా విద్యనభ్యసించి ప్రపంచ వ్యాప్తంగా ఉన్నత స్థాయిల్లో ఉన్నారనడానికి గర్వకారణంగా ఉందని గవర్నర్ అన్నారు. డిగ్రీ పట్టాలు అందుకున్న వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డి.జమున,రిజిస్ట్రార్ ఆచార్య మమత చేతుల మీదుగా కూచిపూడి కళాకారిణి డాక్టర్ పద్మజారెడ్డికి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేశారు. ఇంకా 71మందికి పిహెచ్‌డిలు,ముగ్గురు ఎంఫిల్, 1902మంది వివిధ కోర్సుల్లో పట్టాలు అందుకున్నారు. వీరిలో అత్యున్నత ప్రతిభ కనబరచిన విద్యార్థినులకు బంగారు పతకాలు, బుక్‌ప్రైజ్‌లు, నగదు అవార్డులను 108మందికి అందజేశారు. కాగా బిఇడి విద్యావిభాగంలో ప్రతిభ కనబరచిన అంధ విద్యార్థిని కె.హేమలతకు బంగారుపతకం గవర్నర్ హరిచందన్ ప్రదానం చేసి ప్రత్యేకంగా అభినందించారు.



# ఏడుకొండలవాడా.. ఎప్పటికి నీ దర్శనం

## - జోరువానలోనూ తగ్గని భక్తులు

**తిరుమల,నవంబర్ 11ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం.. వరుసగా రెండవశని,ఆదివారాలు సెలవులు రావడంతో శుక్రవారం ఉదయానికే కలియుగవైకుంఠం తిరుమల భక్తులతో పోటెత్తింది. గత రెండు రోజులుగా సాధారణంగా ఉన్న భక్తులు శుక్రవారం ఉదయానికి అనూహ్యంగా పెరిగారు. కొండపై వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్- 2లో కంపార్టుమెంట్లన్నీ నిండిపోయాయి. పెరిగిన భక్తుల రద్దీతో స్వామివారి సాధారణ సర్వదర్శనానికి 24గంటలు సమయం పడుతోంది. సమయ నిర్దేశిత సర్వదర్శనం టోకెన్లు, 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ ఆన్‌లైన్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సుమారు ఐదు గంటల సమయం పడుతోంది. భక్తులకు టిటిడి అధికారులు సకల సౌకర్యాలు కల్పించినా కొండపై కురుస్తున్న జోరు వర్షంతో చలిగాలిపెరిగింది. సాయంత్రానికి సర్వ దర్శనంలో 50వేలమంది భక్తులు మహాలఘులో ఇష్టదైవాన్ని దర్శనం చేసుకున్నారు. కంపార్టు మెంట్లలో భక్తులకు అన్నప్రసాదాలు అందిస్తున్నారు.

# విద్యలో సైద్ధాంతిక నిర్మాణంతోనే సమాజం అభివృద్ధి

## - ఎఎన్‌యు విసి ప్రొఫెసర్ రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబరు11,** ప్రభాతవార్త: దేశంలో విద్యావ్యవస్థలో సంస్కరణలు తీసుకొచ్చిన భారతరత్న మౌలానా అబుల్‌కలాం ఆజాద్‌ను ప్రతీ ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఏఎన్‌యు వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ అన్నారు. నేటి విద్యావ్యవస్థ తరగతి గదినుంచి సమాజంలోకి వెళ్ళినప్పుడు విద్యకు పరమార్థం ఉంటుందన్నారు. అటువంటి మార్పులు తీసుకువస్తేనే మౌలానా ఆజాద్‌కు నిజమైన నివాళి అర్పించినట్లౌతుందని పేర్కొన్నారు. విద్యలో సైద్ధాంతిక నిర్మాణం జరగాలని సూచించారు. విద్యాద్వారానే సమాజంలో మార్పు వస్తుందని వివరించారు. దేశంలో ఉన్న గొప్ప సంఘసంస్కర్తలు ఎన్నో సంస్కరణలు చేశారని కొనియాడారు. వాటిని ముందుకు తీసుకెళ్ళాలంటే ప్రతీ ఒక్కరు బాధ్యత తీసుకోవాలన్నారు. అలాగే మైనారిటీస్ సంక్షేమానికి కృషిచేయాలన్నారు. సామాజికంగా వారిని అబివృద్ధిలోకి తీసుకురావాలని పేర్కొన్నారు. శుక్రవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని విద్యావిభాగం ఆధ్వర్యంలో భారత తొలి విద్యాశాఖా మంత్రి మౌలానా అబుల్‌కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ విద్యా దినోత్సవం, మైనార్టీ దినోత్సవంలు జరిగాయి. ఈ వేడుకలకు విభాగాధిపతి ఆచార్య పి.బ్రహ్మాజీరావు అధ్యక్షత వహించారు. కీలకోపన్యాసకులుగా పాల్గొన్న విజయవాడలోని ఇగ్నో రీజనల్ డైరెక్టర్ ఆచార్య కె.సుమలత పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ ప్రవేశపెట్టిన నిర్బంద విద్య, బాలికా విద్య, మౌలిక విద్య విధానాలు సమాజానికి. విద్యార్థుల అభ్యున్నతికి ఎలా దోహపడ్డాయో వివరించారు. నూతన జాతీయ విద్యావిధానం ద్వారా విద్యా విధానంలో మార్పులు వస్తాయని




ఆశాభావం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో భారత్ విద్యారంగంలో ఇరత దేశాలకు విశ్వగురువుగా నిలుస్తుందని పేర్కొన్నారు.
ఈ వేడుకల్లో ఆర్ట్స్ కళాశాల డీన్ డా॥ఎం.ఎస్తేరు సునీల, బిఓఎస్ ఛైర్మన్ డాక్టర్ జె.ఆర్.ప్రియ దర్శిని, డా॥ సరోజ, డా॥టి.విమల, అధ్యాపకులు డా॥ ఎం. వసంతరావు, డా॥సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# కడియద్ద బాణసంచా తయారీ కేంద్రంలో భారీ విస్ఫోటం, ముగ్గురు మృతి, ఒకరికి గాయాలు

**తాడేపల్లిగూడెం,నవంబర్11,ప్రభాతవార్త** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం కడియద్ద గ్రామంలో బాణసంచా తయారీ కర్మాగారంలో గురువారం రాత్రి సంభవించిన భారీ విస్ఫోటనంలో ముగ్గురు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడి రాజమండ్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. భూకంపం వచ్చినంత తీవ్రస్థాయిలో జరిగిన ఈ విస్ఫోటనానికి కారణాలు ఏమిటి? అసలు కారకులెవరు? అనేది చర్చనీయాంశమయింది. గురువారం రాత్రి ప్రమాదం జరిగిన వెంటనే స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ,ధర్మాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ వి.ప్రశాంతి, డిఐజి, ఎస్.పి. తదితర జిల్లా ఉన్నతాధికారులు రాత్రికి రాత్రే హుటాహుటిన సంఘటనా స్థలాన్ని సందర్శించి సహాయక చర్యలు పర్యవేక్షించారు. ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ తక్షణమే సమాచారాన్ని ముఖ్యమంత్రికి అందించడంతో మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియోను కూడా ప్రకటించారు. ఈ భారీ విస్ఫోటనంతో బాణసంచా తయారీ కర్మాగారంలో పని చేస్తున్న వారిలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. మరొకరు ఆసుపత్రికి తీసుకువెళుతుండగా మరణించారు. తీవ్రంగా గాయపడిన ఒక వ్యక్తి చికిత్స పొందుతున్నారు. పేలుడు ధాటికి ఆ ప్రాంతంలో ఉన్న కొబ్బరిచెట్లు, సిమెంటు ఇటుకలు, రేకులు వంటివి ఎగిరిపడ్డాయి. అలాగే మృతుల అవయవాలు తెగిపడి మాంసం ముద్దల్లా చెల్లాచెదురుగా పడ్డాయి. శుక్రవారం ఫోరెన్సిక్ నిపుణులు వచ్చి సంఘటనా స్థలంలో నమూనాలు సేకరించారు. అయితే ఈ ఘోర ప్రమాదానికి కారణాలు ఏమిటనేదానిపై చర్చ జరుగుతోంది. వాస్తవానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం 15 కేజీలకు మించి ఈ బాణసంచా తయారీ కేంద్రంలో నిల్వ ఉంచకూడదు. తయారైన సరుకు ఎప్పటికప్పుడు బయటకు వెళ్లిపోయినా ముడి సరుకు 15 కేజీలు మాత్రమే ఉండాలి. తయారైన సరుకు అయినా, తయారీకి ఉపయోగించే ముడి సరుకు అయినా 15 కేజీల లోపు మాత్రమే ఉండాలి. కాని ఇక్కడ భారీ మొత్తంలో క్వింటాళ్లు కొలదీ తయారైన సరుకుతో పాటు ముడి సరుకు కూడా అక్రమంగా నిల్వ చేసినట్లు తెలుస్తోంది. ఈ కారణంగానే ప్రమాదం జరగగానే ఆ నిల్వలు పేలడంతో భారీ శబ్దాలతో పాటు మంటలు ఎగిసిపడ్డాయని, అలాగే పేలుడు ధాటికి మృతుల శరీరం తునాతునకలై అవయవాలు తెగిపడ్డాయని భావిస్తున్నారు. దీంతోపాటు సంఘటన స్థలంలో ఉన్న కొబ్బరి చెట్లు, రేకులు,



సిమెంటు ఇటుకలు వంటివి కూడా ఎగిరిపడ్డాయి. అంతే కాకుండా కడియద్ద గ్రామంతో పాటు తాడేపల్లిగూడెం పట్టణంలో సైతం ఈ పేలుడు శబ్దానికి భూకంపం వచ్చినంత తీవ్రత కనిపించింది. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన వారు ఇక్కడ పని చేస్తున్నారు. అనుమతికి మించి భారీ మొత్తంలో బాణసంచాతో పాటు ముడి సరుకు నిల్వ చేసినా సంబంధిత అధికార యంత్రాంగం పట్టించుకోకపోవడం ప్రమాదానికి కారణమనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మామూళ్ల మత్తులో అధికార యంత్రాంగం నిద్రపోవడంతోనే ఇంత భారీ విస్ఫోటనంతో పాటు ముగ్గురు ప్రాణాలు పోవడానికి కారణమని ఆరోపిస్తున్నారు. బాణసంచా తయారీకి, బాణసంచా విక్రయాలకు గత కొన్ని దశాబ్దాలుగా జిల్లాలో తాడేపల్లిగూడెం ప్రధాన కేంద్రంగా విరాజిల్లుతోంది. అటువంటి ఈ ప్రాంతంలో సంభవించిన కడియద్ద విస్ఫోటనంతో బాణసంచా తయారీదారులు, వ్యాపారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఏ సమయంలో ఏ ప్రమాదం ముంచుకొస్తుందోననే ఆందోళన వ్యక్తమవుతోంది. కడియద్ద ప్రమాదంతో ఇప్పటికే తయారీదారులు, వ్యాపారులు సరుకును రహస్య ప్రదేశాలకు తరలించి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కడియద్ద విస్ఫోటనంతో అయినా అధికార యంత్రాంగం కళ్లు తెరచి తాడేపల్లిగూడెం పరిసర ప్రాంతాల్లో బాణసంచా తయారీ కేంద్రాలు, వ్యాపారుల నిల్వ కేంద్రాలపై తనిఖీలు చేస్తే ప్రజలకు మేలు జరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# పెనమలూరు తహసీల్దార్ బద్రు తమ్ముడు చంటి ఇంట్లో ఎసిబి సోదాలు

**ఎ కొండూరు, నవంబరు 11, ప్రభాతువార్త'** కృష్ణాజిల్లా పెనమలూరు మండల తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్న గుగులోతు బద్రు నాయక్ ఆదాయానికి మించిన ఆస్తులు కలిగి ఉన్నాడనే ఫిర్యాదు మేరకు విజయవాడ ఎసిబి రేంజ్ డిఎస్‌పి ఆదేశాల మేరకు ఎసిబి సిఐ నాగరాజు, సిబ్బంది ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కుమ్మరికుంట్ల తండా గ్రామంలో బద్రు నాయక్ తమ్ముడు గుగులోతు చంటి ఇంట్లో శుక్రవారం ఉదయం సోదాలు నిర్వహించారు. ఈ సోదాలో తహశీల్దార్ బద్రునాయక్ అతని భార్య, తల్లి, బ్రదర్ పేరున ముఖ్యమైన విలువైన ఒరిజినల్ డాక్యుమెంట్లను గుర్తించినట్లు ఈ ఒరిజినల్ డాక్యుమెంట్లకు సంబంధించి బద్రు తమ్ముడు చంటి ఇంట్లో సోదాల్లో రూ.30లక్షల విలువైన ఒరిజినల్ డాక్యుమెంట్లను సీజ్ చేసినట్లు సిఐ నాగరాజు తెలిపారు. నగదు, బంగారం లభించలేదని విలేకరులు అడిగిన ప్రశ్నకు సిఐ నాగరాజు బదులిచ్చారు. ఇంకా పెనమలూరు, తహశీల్దార్ అత్తమామలకు చెందిన మైలవరం నియోజకవర్గం రెడ్డిగూడెం మండలం కుదప గ్రామంలోని ఇళ్లతోపాటు 7 చోట్ల తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎసిబి రేంజ్ ఆఫీస్‌లో బద్రునాయక్‌పై కేసు నమోదయినట్లు ఆ కేసుకు సంబంధించి సెర్చ్ వారెంట్‌లతో ఈ సోదాలు నిర్వహిస్తున్నట్లు సిఐ నాగరాజు తెలిపారు. ఈ కుమ్మరికుంట్ల తండా గ్రామంలో బద్రునాయక్ తమ్ముడు చంటి ఇంట్లోనే రూ.30లక్షల విలువైన ఒరిజినల్ డాక్యుమెంట్లు స్వాధీనపర్చుకోవడం గమనార్హం. ఈ తహసీల్దార్ బద్రునాయక్ ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండల తహసీల్దార్ కార్యాలయంలో 2005కు ముందు జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ ప్రమోషన్‌పై నందివాడ మండలానికి వెళ్లారు. ఒక సామాన్య గిరిజన కుటుంబంతో పుట్టి చదువుకుని ఉద్యోగం సంపాదించి తహసీల్దార్ హోదాల్లో ఉండి ఈ విధమైన అక్రమార్జనకు పాల్పడటం ఒక్క కుమ్మరికుంట్ల తమ్ముడు చంటి ఇంట్లోనే రూ.30లక్షల విలువైన ఆస్తి ఒరిజినల్ డాక్యుమెంట్లు లభించడం చూస్తే ఇంకా మరో 7 చోట్ల నిర్వహించే తనిఖీలో ఈ తహసీల్దార్‌కు చెందిన అక్రమాస్తుల విలువ రూ.కోటిపైనే ఉంటుందని మండల ప్రజలు భావిస్తున్నారు.

# దేవుని లడ్డూప్రసాదంపై రగడ! బరువులో రాజీలేదంటున్న టిటిడి !!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కోట్లాదిమంది హిందూ భక్తుల ఆరాధ్యదైవమ్ ...సప్తగిరుల్లో వెలసిన శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటి పవిత్రత ఉన్న లడ్డూప్రసాదం బరువు,నాణ్యతపై భక్తులు రగడ మొదలుపెట్టారు. ఎంతో విశిష్టత,ప్రాధాన్యత ఉన్న దేవుని లడ్డూప్రసాదం ట్రేలలో నుంచి భక్తులకు పంపిణీ చేసే సమయంలో కొందరు కౌంటర్లలోని సిబ్బంది తక్కువశాతం లడ్డూలను "ఎగిల్లు"తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే ఇదేమీ వాస్తవం కాదనే విషయాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయ వర్గాలు, అధికారులు కొట్టిపారేశారు. స్వామివారి లడ్డూలను ఎంతో పవిత్రంగా బూందీపోటులో తయారుచేసి ఆ తరువాత లడ్డూలను ట్రేలలో లడ్డూ వితరణశాలకు అత్యంత పారదర్శకంగా సిసికెమెరాల పర్యవేక్షణలో తరలిస్తారని ,నాణ్యతలో,బరువులో రాజీలేదని ఖరాఖండిగా టిటిడి వర్గాలు స్పష్టం చేశాయి. కొన్ని సందర్భాల్లో తాజా లడ్డూలును ట్రేలలో పెట్టేసమయంలో వాటికి అతుక్కుపోయి కొంతవరకు తునిగిపోవడం వంటివి జరిగితే తప్ప మిగిలిన సమయాల్లో లడ్డూల పరిమాణంలో తేడా ఉండదనేది తెలుస్తోంది. దేశంలోని అన్ని ప్రముఖ ఆలయాల్లో ప్రసాదంగా అందించే లడ్డూల కంటే తిరుమల శ్రీవారి లడ్డుకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. దేశవిదేశాల నుంచి నిత్యం కొండకు వచ్చే భక్తులు దివ్యమంగళరూపం దర్శనం తరువాత తమ జన్మధన్యమైందని భావించి ప్రసాదంగా లడ్డూలను తమవెంట పవిత్రంగా తీసుకెళతారు. తిరుమల లడ్డూకు ఉన్న పవిత్రత, రుచి,నాణ్యత ఏలడ్డూలకు లేదు. తిరుమలకు వచ్చిన భక్తులకు అన్ని రకాల దర్శనాలకు ఇచ్చే ప్రసాదం లడ్డూల బరువు 160గ్రాముల నుంచి 180గ్రాముల వరకు ఉంటుంది.ప్రోక్తంలడ్డు (175 గ్రాములు 50 రూపాయలు) అధికమొత్తంలో నెయ్యి, సారపప్పు, ముంతమామిడి, ఎండుద్రాక్ష, యాలకులు,కుంకుమపువ్వుతో కలిపి ఈ లడ్డూలను తిరుమలలో రోజుకు 4లక్షల వరకు తయారుచేస్తున్నారు. భక్తుల సంఖ్యకు తగ్గట్లు టిటిడి లడ్డూల ఉత్పత్తిపై దృష్టి సారించిన నేపథ్యంలో ఓ భక్తుడు సోషల్‌మీడియా వేదికగా దుష్ప్రచారం చేశారనేది టిటిడి వాదన. అయితే కొంతవరకు లడ్డూలు తునిగిపోయినటువంటివి కూడా భక్తులకు కౌంటర్లలోని సిబ్బంది పంపిణీ చేస్తున్నారనడంలో వాస్తవం లేకపోలేదు. ఇదిగాక వెంకన్న ప్రసాదాల్లో కల్యాణోత్సవం భక్తులకు, ఇతర ఆర్జితసేవలకు 100 రూపాయలకు అందించే వడ ప్రసాదం కూడా చాలావరకు విరిగిపోయినవి కౌంటర్లకు చేరుతున్నాయనేది టిటిడి సిబ్బంది సమాచారం. తిరుమలలో దేవదేవునికి ప్రత్యేక సందర్భాల్లో 750గ్రాముల బరువుతో ఆస్థానం లడ్డూలను తయారుచేసి అత్యంత ప్రముఖులకు, ఆలయ గౌరవ అతిధులకు మాత్రమే ఇస్తారు. ఇక కల్యాణోత్సవం ఆర్జితసేవలో పాల్గొనే భక్తులకు సుమారు 700గ్రాముల బరువు ఉన్న కల్యాణలడ్డు(పెద్దలడ్డు) ,సాధారణ భక్తులకు కూడా 200 రూపాయలకు విక్రయిస్తున్నారు. అయితే చిన్నలడ్డూలు మాత్రమే ఇలా ఎప్పుడో ఒకసారి సమస్యలు ఎదురవుతుంటాయనేది వినిపిస్తోంది. ఏది ఏమైనా భక్తుల నుంచి విమర్శలు వచ్చినపుడు టిటిడి వర్గాలు ఇటువంటి వాటి సమస్యలు ఎదురుకాకుండా చర్యలు తీసుకుంటే భక్తులు సంతృప్తి చెందే అవకాశం లేకపోలేదు.

# గుంటూరు మెడికల్ కళాశాల ప్లాటినమ్ జూబ్లీ పైలాన్‌ను ఆవిష్కరించిన సిఎం జగన్



**గుంటూరు, నవంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు మెడికల్ కళాశాల స్థాపించి 75 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా శుక్రవారం గుంటూరు మెడికల్ కళాశాల ఆవరణలో ప్లాటినం జూబ్లీ పైలాన్‌ను సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర వైద్యఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి విడదల రజనీ, రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున, వైద్యఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎంటి కృష్ణబాబు, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, డాక్టర్ వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ డాక్టర్ శ్యాంసుందర్, నగరపాలక సంస్థ మేయర్ కావటి మనోహర్‌నాయుడు, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, ఎమ్మెల్యేలు మేకతోటి సుచరిత, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, డాక్టర్ ఉండవల్లి శ్రీదేవి, కిలారి వెంకట రోశయ్య, మహమ్మద్ ముస్తఫా, మద్దాళి గిరిధర్, ప్రభుత్వ సమగ్ర ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మావతి దేవి పాల్గొన్నారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి దేవి గుంటూరు మెడికల్ కళాశాల ఏర్పాటు చేసి 75 సంవత్సరాల్లో గత మూడు సంవత్సరాలు మెడికల్ కళాశాల చరిత్రలోనే గోల్డెన్ పీరియడ్ అని, కళాశాలలో అన్ని కేడర్ల ప్రమోషన్లు, ఖాళీల భర్తీతోపాటు నూతనంగా డిపార్ట్‌మెంట్స్ ఏర్పాటుచేసి 32 పీజీ సీట్లు, ఎనిమిది సూపర్ స్పెషాలిటీ సీట్లు పెంచినందుకు కళాశాల తరపు సిఎం జగన్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఏపి జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ది ఫాదర్స్ హెల్తీ విజన్ అండ్ ది సన్స్ గోరిస్ మిషన్ నినాదంతో దివంగత సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి, రాష్ట్ర సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రాలతో కూడిన ప్లే కార్డులు ప్రదర్శించారు. జూనియర్ డాక్టర్ల స్టైఫండ్ పెంచినందుకు సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపి దివంగత సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి డాక్టర్‌గా ఉన్నప్పటి చిత్రపటాన్ని సిఎంకు అందించారు. కార్యక్రమానికి హాజరైన మెడికల్ కళాశాల విద్యార్థుల దగ్గరకి వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పలకరించగా, జైజగన్ అంటూనినాదాలు చేస్తూ సిఎంతోకరచాలనం చేయటానికి మెడికల్ కళాశాల విద్యార్థులు ఉత్సాహం చూపారు. ఈకార్యక్రమంలో మెడికల్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఉమాజ్యోగి, చంద్రకళా, జిల్లా పరిషత్ సిఇఒ శ్రీనివాసరెడ్డి, గుంటూరు మిర్చియార్డు ఛైర్మన్ చంద్రగిరి ఏసురత్నం, అధికారులు పాల్గొన్నారు.

# గుంటూరులో సిఎం జగన్‌కు ఘనస్వాగతం పలికిన మహిళలు

## సిటీలో రోడ్లకిరువైపులా బారులుతీరిన ప్రజలు, విద్యార్థులు

**గుంటూరు, నవంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:** భారతదేశ తొలి విద్యాశాఖా మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 135వ జయంతిని పురస్కరించుకని గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో రాష్ట్రస్థాయి మైనారిటీల సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యాదినోత్సవంలో పాల్గొనేందుకు విచ్చేసిన సిఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డికి ఇక్కడ పోలీసు కవాతు మైదానంలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద ఘన స్వాగతం లభించింద. మంత్రి మేరుగ నాగార్జున, ' మండలి' చీఫ్ విప్ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి, గుంటూరు మేయర్ కావటి మనోహర్‌నాయుడు, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ, జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్, జిల్లా ప్రజాపరిషత్ ఛైర్‌పర్సన్ హెనీ క్రిస్టీనా, శాసన మండలి ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్యవరప్రసాద్,ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, మురుగుడు హనుమంతరావు, కలలతా, లక్ష్మణరావు, ఎమ్మెల్యేలు మేకతోటి సుచరిత, మహమ్మద్ ముస్తఫా, మద్దాళి గిరిధర్, అన్నాబత్తుని శివ కుమార్, ఉండవల్లి శ్రీదేవి తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. సిఎంకు పుష్పగుచ్ఛాలు అందించిన వారిలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ ఛైర్మన్ మందపాటి శేషగిరిరావు, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ దేవళ్ల రేవతి, అప్కో ఛైర్మన్ చిల్లపల్లి నాగేశ్వరరావు రాష్ట్ర కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ ఛైర్మన్ మండేపూడి పురుషోత్తం., రాష్ట్ర కృష్ణబలిజ, పూసల కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ కోలా భవానీ, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ ముంతాజ్ పఠాన్, మార్కెట్ యార్డు ఛైర్మన్ చంద్రగిరి ఏసురత్నం, జిడిసిసిబి ఛైర్మన్ రాంతశెట్టి



సీతారామాంజనేయులు, డిసిఎమ్మెస్ ఛైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్లు వనమా బాల వజ్రబాబు, సజీలా, వైకాపా నేతలు మర్రి రాజశేఖర్, మోదుగుల వేణుగోపాలరెడ్డి ఉన్నారు. అనంతరం సిఎం వైఎస్ జగన్ పోలీసు కవాతు మైదానం నుంచి ప్రత్యేక బస్సులో రోడ్డుకిరువైపులా ఉన్నా విద్యార్థులకు, ప్రజలకు అభివాదం చేస్తూ శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఏర్పాటు చేసిన సభావేదిక వద్దకు చేరుకున్నారు.

# అట్టహాసంగా రెవెన్యూ క్రీడా ఉత్సవాలు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, నవంబర్ 11, ప్రభాతవార్త :** పని ఒత్తిడి నుండి బయట పడాలంటే ప్రతిరోజు వ్యాయామం క్రీడల్లో పాల్గొనడం వంటివి చేయాలని పలువురు వ్యక్తులు సూచించారు.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా 6వ రాష్ట్ర రెవెన్యూ క్రీడా,సాంస్కృతిక ఉత్సవాలు-2022 శుక్రవారం ప్రారంభమయ్యాయి.ఏపిఆర్ఎస్ఏ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సిసిఎల్ఏ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, జి.సాయిప్రసాద్,ప్రత్యేక ఆహ్వానితులుగా అంతర్జాతీయ షటిల్ బ్యాట్మింటన్ క్రీడాకారిని,ఒలింపియన్,డిప్యూటీ కలెక్టర్ పి.వి.సింధూ,అతిథులుగా ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడలు మరియు యువజన సేవల ప్రిన్సిపాల్ సెక్రటరీ అయిన డాక్టర్ వాణి మోహన్,బాపట్ల జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్,శాప్ ఎండి డాక్టర్ ఎం.ప్రభాకర్‌రెడ్డి,ఏపి ఎన్జీవో సంఘ రాష్ట్ర అధ్యక్షులు బండి శ్రీనివాసరావు,ఏపి జేఏసి అమరావతి సెక్రటరీ జనరల్ వై.వి.రావు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏపి ఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు మాట్లాడుతూ 6వ రాష్ట్ర రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవాలు-2022,గుంటూరు జిల్లా ఆచార్య నాగార్జున యూనివర్సిటీ క్రీడా ప్రాంగణంలో రెవెన్యూ క్రీడలు నిర్వహించుటకు అనుమతించి పూర్తి సహాయ సహకారాలు అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.వర్సిటీ క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటుచేసి,మాకు మంచి వసతులు ఏర్పాటుచేసిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఏపి రాష్ట్ర క్రీడలు మరియు యువజన సేవల ప్రిన్సిపాల్ సెక్రటరీ డాక్టర్ వాణిమోహన్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి ఒత్తిడిని అధిగమించడానికి ముందుగా ఆరోగ్యంతో ఉండాలని తేలికపాటి వ్యాయామాలు చెయాలని సూచించారు.ప్రతిరోజూ క్రీడలు ఆడుట వలన ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చన్నారు.శాప్ ఎండి డాక్టర్ ఎం. ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ 2018వ సంవత్సరంలో కాకినాడలో జరిగిన రెవెన్యూ క్రీడల్లో నేను స్వయంగా పాల్గొన్నానని,ఉద్యోగులులా కాకుండా నిజమైన క్రీడాకారులుగా,పూర్తి క్రీడా స్ఫూర్తితో రెవెన్యూ క్రీడలు జరగటం సంతోషకరమన్నారు.అంతర్జాతీయ షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి,ఒలింపిక్ మెడలిస్ట్,డిప్యూటీ కలెక్టర్ పి.వి.సింధూ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సర్వ సాధారణమని,ఒత్తిడిని జయించడానికి క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని రెవన్యూ శాఖలో డిప్యూటీ కలెక్టర్‌గా ఉన్నందుకు చాలా గర్వపడుతున్నానన్నారు.ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సీసీఎల్ఏ జి.సాయిప్రసాద్ మాట్లాడుతూ తీవ్రమైన ఒత్తిడితో అనుక్షణం పనిలో నిమగ్నమయ్యే రెవెన్యూ ఉద్యోగికి ఇటువంటి క్రీడలు కాస్తంత ఉల్లాసాన్ని ఇస్తాయన్నారు.ఉద్యోగులు మార్చ్‌ఫాస్ట్ చేస్తున్న తీరు పూర్తిస్థాయి



క్రీడాకారులు మార్చ్‌ఫాస్ట్ చేస్తున్నట్లు గా అద్భుతంగా ఉందని క్రీడాకారులు చెప్పారు.కార్యక్రమంలో ఏపి జేఏసి అమరావతి సెక్రటరీ జనరల్ వైవిరావు,అసోసియేట్ ఛైర్మన్ టివి ఫణిపెర్రజు,కో ఛైర్మన్ అల్‌ఫ్రెడ్ గుంటూరు,కృష్ణాజిల్లాల ఏపిజేఏసి అమరావతి ఛైర్మన్లు కె.సంగీతరావు, డి.ఈశ్వర్,సిటి అధ్యక్షులు కే.సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.ఏపి డిప్యూటీ కలెక్టర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ధర్మచంద్రారెడ్డి,ఏపిఆర్ఎస్ఏ రాష్ట్ర కోశాధికారి వివి గిరికుమార్‌రెడ్డి,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్‌వి రాజేష్,రాష్ట్ర కార్యదర్శి ఎం.మాధురి,ఎ.పెంచలరెడ్డి,ఏపి విఆర్‌వో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోనా ఆంజనేయ కుమార్(చంటి),సాంబశివరావు,ఏపి డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ విఆర్వో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పేరిపోగు ప్రసన్న,గ్రేడ్2 విఆర్వో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు సుధాకర్ చౌదరి,అనుపమ,వీఆర్ఎ అసోసియేషన్ అధ్యక్షులు జయరాజు,ఏపి జేఏసి అమరావతి సెక్రటరీ జనరల్ పాల్గొన్నారు.

# ప్రధాని పర్యటనతో విశాఖకు ప్రత్యేక గుర్తింపు

**ప్రభాతవార్త, విశాఖపట్నం** విభజనతో సన్నబడిన ఆంధ్రప్రదేశ్‌కు రాజధానిగా విశాఖపట్నం నగరాని న కనీసం పరిశీలించడానికి నిరాకరించిన నాటి తెలుగుదేశం ప్రభుత్వం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత మూడేళ్ళుగా ఇస్తున్న ప్రాధాన్యంతో నేడు విశాఖపట్నం ప్రపంచపటంలో ప్రముఖ స్థానం సంపాదించడానికి సిద్ధమవుతోంది. అనేక ప్రాజెక్టుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల కోసం శుక్రవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీజీ వస్తున్న కారణంగా వైజాగ్ బ్రాండ్ వాల్యూ మరింత పెరుగుతోంది. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా ఒక్క తుఫాను సమయంలో తప్ప విశాఖపై దృష్టి పెట్టని తెలుగుదేశం పార్టీ ఇప్పుడు ఉత్తరాంధ్రపై ఎనలేని ప్రేమ ప్రకటిస్తోంది. కాని, 2014-19 మధ్య కాలంలో కేంద్ర సర్కారు అండతో పెద్ద ప్రాజెక్టులేవీ విశాఖకు తీసుకురాలేకపోయింది. తెలుగుదేశం గద్దె దిగిపోయాక నేడు పరిస్థితి ఉత్తరాంధ్రకు అనుకూలంగా మారింది. రూ.460 కోట్లతో విశాఖ రైల్వే స్టేషన్ సమగ్రాభివృద్ధి రైల్వే రంగంలో బహుముఖ ప్రగతికి దారితీస్తుంది. ప్రధాని మోదీ శనివారం శంకుస్థాపన చేయనున్న రైల్వేస్టేసన్ ప్రాజెక్టు విశాఖపట్నం శరవేగంతో అభివృద్ధిచెందుతున్న దశలో రావడం ఉత్తరాంధ్ర అభ్యుదయానికి రైలింజన్‌లా పనిచేస్తుంది. తెలుగుదేశం తన పాలనా కాలంలో విశాఖకు ఎలాంటి ప్రధాన ప్రాజెక్టు తీసుకురాలేకపోయింది. కాని ఇప్పుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ హయాంలో వైజాగ్‌కు ముఖ్య ప్రాజెక్టుకు ఏదీ రాకూడదని చంద్రబాబు అండ్ కంపెనీ కోరుకోవడం విడ్డూరంగా ఉంది. బతుకు దెరువు కోసం వచ్చిన అన్ని ప్రాంతాల ప్రజలను అక్కున చేర్చుకునే విశాఖపట్నం ప్రగతి ఇక నుంచి అనూహ్యరీతిలో ముందుకు సాగుతోందని ప్రధాని పర్యటన సూచిస్తోంది.

# మైనార్టీల సంక్షేమం కోసం రూ.20,330 కోట్లు

## డిప్యూటి సిఎం, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి అంజాద్ బాషా

**సచివాలయం. నవంబర్ 11. ప్రభాతవార్త.** మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారని డిప్యూటీ సీఎం, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి అంజాద్ బాషా అన్నారు. గుంటూరు నగరంలోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ఏర్పాటు చేసిన మైనార్టీ సంక్షేమ దినోత్సవంలో మంత్రి అంజాద్ బాషా మాట్లాడుతూ భారతరత్న మౌలానా అబుల్‌కలామ్ అజాద్ 135వ జయంతి సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అజాద్ అపర మేధావి, రాబోయే వందేళ్లలో విద్యా అవసరాలను గుర్తించి 1951లో ఐఐటీ ఖరగ్‌పూర్‌లో ఏర్పాటు చేయడమే కాక, యూజీసీతో పాటు అనేక సంస్థలను కూడా ఏర్పాటు చేశారన్నారు. అజాద్‌ను ఆదర్శంగా తీసుకుని ఏపీలో ఇంగ్లీష్ మీడియంను సీఎం జగన్ ప్రవేశపెట్టారన్నారు. జగన్ ప్రభుత్వంలో పని చేయడం నా అదృష్టం అన్నారు. గత టీడీపీ పాలనలో మైనార్టీల సంక్షేమం కోసం ఖర్చు చేసింది కేవలం రూ.2665 కోట్లు మాత్రమే అన్నారు. అయితే జగన్ సీఎం అయిన మూడున్నరేళ్ల కాలంలో మైనార్టీల సంక్షేమం కోసం ఖర్చు చేసింది రూ.20,330 కోట్లు అన్నారు. దీని ద్వారా 60,54,839 మైనార్టీలకు వివిధ పథకాల ద్వారా లబ్ది జరిగిందన్నారు. రాష్ట్రంలో ఇమామ్‌లు, మౌజమ్‌లకు ఇచ్చే గౌరవ భృతిని గత టీడీపీ ప్రభుత్వం పక్కనపెడితే, మా ప్రభుత్వం ఆ బకాయిలు చెల్లించడమే కాకుండా పెంచిన గౌరవభృతిని కూడా చెల్లిస్తుందన్నారు. మైనార్టీ వర్గాలకు రాజకీయ సాధికారతను జగన్ ప్రభుత్వం కల్పించిందన్నారు. మంత్రి వర్గంలో ఐదుగురు ఉప ముఖ్యమంత్రులు ఉంటే అందులో నలుగురు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఉన్నారన్నారు. నలుగురు మైనార్టీ ఎమ్మెల్యేలు, నలుగురు మైనార్టీ ఎమ్మెల్సీలు, అందులో ఒక ముస్లిం మహిళకి శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ పదవి ఇచ్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఉర్దూ భాషను రెండో అధికార భాషగా చట్టబద్దత కల్పించడమే కాకుండా దాని అమలుకు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.



# రెహానా ' పెన్‌డ్రైవ్'ను ఆవిష్కరించిన సిఎం జగన్

**విజయవాడ,నవంబరు11,ప్రభాతవార్తప్రతినిధి:** జర్నలిస్టులు సమకాలీన రాజకీయాంశాలపై అత్యంత అవగాహనతో వ్యవహరించడం ద్వారా మంచి ఫలవంతమైన సామాజిక ప్రయోజనాలను సాధించవచ్చునని ఏపీ సీఎం జగన్ వ్యాఖ్యానించారు.జర్నలిస్టు రెహాన రచించిన సమకాలీన రాజకీయ పరిశీలనా వ్యాసాల సంకలనం పెన్‌డ్రైవ్ పుస్తకాన్ని సీఎం జగన్ శుక్రవారం తన మజిలీ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నిబద్ధతతో జర్నలిస్టుగా వ్యవహరిస్తూ మంచి అంశాల ప్రస్తావనతో వ్యాసాలను రచించిన రెహానాను సీఎం జగన్ అభినందించారు.రాజకీయంశాలకు సంబంధించి నిబద్ధత,నిక్కచ్చితనంతో వ్యాసాలు రాయడం హర్షణీయమన్నారు.రెహానా వివిధ పత్రికల్లో,ఆయా సందర్భాలల్లో రాసిన వ్యాసాలను పెన్‌డ్రైవ్ పేరుతో పుస్తక రూపంలో తీసుకుని రావడం మంచి పరిణామమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు(ప్రజా వ్యవహారాలు) సజ్జల రామకృష్ణారెడ్డి,. ప్రభుత్వ సలహాదారు(కమ్యూనికేషన్స్) జీవీడీ కృష్ణమోహన్ ,సీఎం సీపీఆర్వో పూడి శ్రీహరి పాల్గొన్నారు.

# దక్షిణ మధ్య రైల్వేకి మెడికల్ డైరెక్టర్ - గుంతకల్లు సిఎంఎస్‌గా అదనపు విధులు

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 11 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే మెడికల్ డైరెక్టర్‌గా బి.సురేంద్రనాయక్‌ను నియమిస్తు సంబంధిత ఉన్నతాధికారులు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్ ఎం.డి.నాయక్‌ను, రైల్వే శాఖ, సదరన్ రైల్వే జోన్ ప్రిన్సిపాల్ సిఎండిగా పదోన్నతి కల్పించి చెన్నైకు బదిలీ చేసిన విషయం విధితమే. దీంతో ప్రస్తుతం రైల్వే జోన్ పరిధజలోని నాందేడ్ డివిజన్ సిఎంఎస్‌గా పనిచేస్తున్న డాక్టర్ సురేంద్ర నాయక్‌ను దక్షిణ మధ్య రైల్వే జోన్ మెడికల్ డైరెక్టర్‌గా నియమించారు. దక్షిణ మధ్య రైల్వే జోన్ మెడికల్ డైరెక్టర్‌గా నియమితులైె డాక్టర్ సురేంద్రనాయక్, రాయలసీమలోని ఉమ్మడి చిత్తూరు (ప్రస్తుతం అన్నమయ్య) జల్లాలోని మదనపల్లె ప్రాంతానికి చెందినవారు. 1986లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జాతీయ స్థాయిలో నిర్వహించే అఖిల భారత మెడికల్ సర్వీస్ పరీక్షలో ఉత్తీర్ణులై రైల్వే శాఖకు ఎంపికయ్యారు. ఇండియన్ రైల్వే మెడికల్ సర్వీసెస్ ఐఆర్ఎంఎస్ వైద్యాధికారిగా, నాటి హైదరాబాద్ డివిజన్ పరిధిలోని పూర్ణా సబ్ డివిజన్ ఆసుపత్రి వైద్యులుగా నియమితులైన ఆయన, తన ప్రతిభా సామర్థ్యాలతో డిఎంఒ, సీనియర్ డిఎంఒ, మెడికల్ సూపరింటెండెంట్, సీనియర్ మెడికల్ సూపరింటెండెంట్, అదనపు సిఎంఎస్‌గా వివిధ హోదాల్లో పూర్ణా, రామగుండం, తిరుపతి సిఆర్ఎస్, పాకాల, రేణిగుంటలలో నపిచేస్తూ 2020 డిసెంబర్‌లో నాందేడ్ డివిజన్ సిఎంఎస్‌గా నియమించబడి ప్రస్తుతం రైల్వే జోనల్ మెడికల్ డైరెక్టర్‌గా నియమితులైయ్యారు.

# అమరావతి మాస్టర్ ప్లాన్‌లో సవరణలపై గ్రామసభలు నిర్వహించండి - ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు


**విజయవాడ,నవంబరు11, ప్రభాత వార్తప్రతినిధి:** అమరావతి మాస్టర్ ప్లాన్‌లో సవరణలపై ఏపీ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి కీలకాదేశాలను ఇచ్చింది.సీఆర్డీఏలో ఏపీ ప్రభుత్వం కొన్ని సవరణలను చేసింది.ఈ మార్పులకు అనుగుణంగా అమరావతి మాస్టర ప్లాన్‌లో సవరణలు చేసింది.రాజధానిలో పేదల ఇళ్ళ కోసం ప్రత్యేకంగా ఆర్-5 అనే జోన్‌ను ఏర్పాటు చేసింది.అందులో బయట ప్రాంతాలకు చెందిన అల్పసంఖ్యాక,బడుగు సామాజిక వర్గాల్లో ఇళ్ళు నిర్మించేందుకు సెంటు భూమిని కేటాయించాలని నిర్ణయించింది. ఇందుకోసం 900 ఎకరాలను కేటాయించింది,ఐదు గ్రామాల పరిధిలోని తొమ్మిది వందల ఎకరాలను ఈ ఆర్-5 జోన్ పరిధిలోకి తీసుకున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది.ఇందుకు సంబంధించి రైతులకు ప్రభుత్వం నోటీసులు జారీ చేస్తే వాటిని వారు తిరస్కరించారు.వాటిలో ఇతర ప్రాంతాల వారికి ఇళ్ళ స్థలాలను కేటాయించడాన్ని రైతులు వ్యతిరేకించారు.దాంతో రైతుల అభ్యంతరాలను తెలుసుకునేందుకు దిన పత్రికల్లో నోటీసులు ప్రకటనలు ఇచ్చింది.15 రోజుల్లో సీఆర్డీఏకి తెలియజేయాలని పేర్కొంది.హైకోర్టులో ప్రభుత్వ ఉత్తర్వులను వ్యతిరేకిస్తూ రైతులు లంచ్‌మోషన్ పిటిషన్‌ను దాఖలు చేసారు.దీనిపై స్పందించిన ఏపీ హైకోర్టు రాజధానిలోని 17 గ్రామాల్లో రెండ్రోజుల వ్యవధిలో గ్రామ సభలు నిర్వహించి అభిప్రాయాలు సేకరించాలని స్పష్టం చేసింది.ఇప్పటి వరకు మందడం,లింగాయపాలెం, గ్రామ సభలను సీఆర్డీఏ నిర్వహించింది.మిగతా గ్రామాల్లోను గ్రామసభలు జరపాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# నక్కపల్లి డిగ్రీ కళాశాలకు స్థలపరిశీలన

## ప్రతిపాదనలు సిద్ధం చేయండి: కమిషనర్ పోలా భాస్కర్

**నక్కపల్లి (అనకాపల్లి జిల్లా), నవంబర్11,ప్రభాతవార్త :** ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న నక్కపల్లి నూతన డిగ్రీ కళాశాల నిర్మాణానికి సంబంధించిన స్థల పరిశీలన విషయమై శుక్రవారం రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ కమిషనర్ పోలా భాస్కర్ నక్కపల్లి వచ్చారు. ఈమేరకు నక్కపల్లి డిగ్రీ కళాశాలకు వచ్చిన కమిషనర్ పోలా భాస్కర్‌కు ప్రిన్సిపాల్ శివయ్య, అధ్యాపకులు, మండలపరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, తహశీల్దార్ సుబ్రహ్మణ శాస్త్రి స్వాగతం పలికారు. అనంతరం స్థలం లేక జూనియర్ కళాశాలలో నడపబడుతున్న తరగతుల వివరాలను పరిశీలించారు. ప్రధానంగా ప్రిన్సిపాల్‌ని నూతన డిగ్రీ కళాశాల విషయమై ఏఏ గ్రూపులు నడుపబడుతున్నాయి. ఎంతమంది అధ్యాపకులు ఉన్నారు. విద్యార్థుల శాతం ఉంది అనేది అడిగి తెలుసుకున్నారు. అధ్యాపకులు ప్రస్తుతం ఎక్కడ నుంచి వస్తున్నారు ఆరా తీశారు. కొన్నిగ్రూపుల్లో విద్యార్థులు చేరలేదని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఆ గ్రూపులు తక్షణమే తొలగించి, ఆసక్తి ఉన్న గ్రూపులకు విద్యార్థులు చేరేటట్లు ప్రయత్నించాలని ఆదేశించారు. దూర ప్రాంతాల నుంచి అధ్యాపకులు డిప్యూటేషన్‌పై వచ్చి తరగతులు బోధించడం కంటే దగ్గరలో ఉన్న కాకినాడ జిల్లా తుని డిగ్రీ కళాశాల నుండి తరగతులు బోధించేందుకు వచే ్చటట్లు చర్యలు తీసుకోండని ప్రిన్సిపాల్‌కు ఆదేశించారు. అనంతరం డిగ్రీ కళాశాల స్థల విషయమై ప్రిన్సిపాల్ గుర్తించిన స్థల వివరాలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై మండలపరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, ఆ స్థలం అనుకూలంగా ఉంటుందని, జాతీయ రహదారి ప్రక్కనే అటు కేజీబివి, ఇటు ఐసిడిఎస్, వెటర్నరీ ఆస్పత్రిని ఆనుకొని కళాశాల ఉంటుందని, అందుకు పంచాయితీ తీర్మాణం కూడా ఇచ్చామని చెప్పారు. సంతోషం వ్యక్తం చేసిన కమీషనర్ పోలా భాస్కర్ వేగవంతంగా సర్వేచేసి ఆస్థలాన్ని కళాశాలకు అప్పజెప్పాలని తహశీల్దార్ సుబ్రహ్మణ్యశాస్త్రికి ఆర్.ఐ, నరి సింగరావులకు సూచించారు. స్థలం ఎంత వేగంగా అప్పచెబితే అంతవేగంగా పనులు ప్రారంభమవుతాయని, ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అనంతరం రాష్ట్ర ఎన్నికల పరిశీలకులుగా నక్కపల్లిలో ఉన్న పోలింగ్ కేంద్రాలను కమీషనర్ పోలా భాస్కర్ పరిశీలించారు. ఈమేరకు నియోజకవర్గంలో ఉన్న పోలింగ్ కేంద్రం వివరాలు, బిఎల్ఓలు, ఓటర్ల వివరాలు ఎన్నికల డి.టి తాతాచార్యులు ఆయనకు వివరించారు. ఎట్టిపరిస్థితుల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు ఉండాలని, ఓటు హక్కు కోలో ్పయామనే పరిస్థితి ఉండకూడదని చెప్పారు. ప్రతీ ఒక్క బిఎల్ఓకు బాధ్యతగా అర్హత కలిగిన వారు ఓటు హక్కు వినియోగించుకునేటట్లు కృషిచేయాలని చెప్పారు.

ప్రతీ ఒక్కరూ బాధ్యతగా మైగ్రేషన్ ఉన్నవారిని జాబితా నుంచి ఎప్పటికప్పుడు తొలగించేటట్టు చర్యలు తీసుకోవాలని ఎన్నికల డి.టికి ఆదేశించార. ఆఫ్‌లైన్‌లోని, ఆన్‌లైన్‌లోని ఓటర్ల నమోదు నిర్లక్ష్యం కాకూడదని, నమోదు చేసుకునేటట్లు వారికి అవగాహన కల్పించాలన్నారు. ఇదిలా ఉండగా త్వరలో అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో ఉన్న బిఎల్ఓలకు, ఎన్నికల నిర్వాహణ బాధ్యులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. పోలింగ్ కేంద్రాలు ఎప్పటికప్పుడు వాటి స్థితిగతులను పరిశీలించేటట్టు చూసుకోవాలని విఆర్వో కామరాజు సచివాలయ సిబ్బందికి సూచించారు.



# 'యంగ్‌టైగర్' సూపర్‌లుక్ వైరల్..

యంగ్ టైగర్ ఎన్టీఆర్ త్వరలో తన తదుపరి 30వ చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు కొరటాల శివ దర్శకత్వంలో చేయబోతున్నారు.. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుదా ఆర్ట్స్ సంస్థలపై ఎంతోప్రతిష్టాత్మకంగా పాన్‌ఇండియస్థాయిలో ఈచిత్రం రూపొం దనుంది.. ఈ మూవీ కోసం ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రం కోసం తారక్ తన మేకోవర్‌ను పూర్తిగా మార్చేసిన ఎన్టీఆర్ శుక్రవారం రాత్రి ఆకట్టుకునేలా అల్ట్రా స్టైలిష్ లుక్‌లో ఉన్న ఒక ఫొటోను తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్‌చేసి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈఫొటోలో ప్రముఖ సెలబ్రిటీ హెయిర్ స్టైలిస్ట్ ఆలీం అఖిమ్ కూడ ఉన్నారు. ఈ సూపర్‌లుక్‌లో ఎన్టీఆర్‌ను చూస్తుంటే పదేళ్ల క్రితం వచ్చి 'బాద్షా' లుక్ గుర్తుకొస్తోంది అంటూ అభిమానులు సోషల్‌మీడియాలో కామెంట్లు చేయటం విశేషం.. ప్రస్తుతం ఈ ఫొటో వైరల్ అవుతోంది.

# 'ధమాకా' నుంచి 'వాట్స్ హ్యాపెనింగ్'



మాస్ మహారాజా రవితేజ హీరోగా శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్న తాజా చిత్రం ధమాకా.. త్రినాధరావు నక్కి న దర్శకత్వంలో ఈచిత్రం తెరకెక్కు తోంది.. యాక్షన్‌తో కూడిన కమర్షియల్ ఎంటర్ టైనర్‌గా అన్ని వర్గాల ఆడి యెన్స్‌ను అలరించేలా రూపొందు తోంది.. ఇప్పటికే ఈమూవీ నుంచి విడుదలైన మాస్ క్రాకర్ టీజర్‌తోపాటు రెండు సాంగ్స్ ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి. శుక్రవారం ఈ మూవీ నుంచి వాట్స్ హ్యాపెనింగ్ అనే పల్లవితో సాగే పెప్పి మెలోడి యస్ సాంగ్‌ను యూట్యూబ్‌లో రిలీజ్ చేశారు. రమ్య బెహరా భార్గవలి పిళ్లై పాడిన ఈ పాటను రామజోగయ్యశాస్త్రి రచించారు. వినగానే ఇట్టే ఆకట్టు కునే ఈ ట్యూన్‌ను అద్భుతంగా అందించారు సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో.. విజువల్స్ కూడ బాగున్నాయి.. ఈ లిరికల్ సాంగ్ ప్రస్తుతం యూత్‌ను ఎంతో ఆకట్టుకుంటోంది.. ఈచిత్రం డిసెంబర్ 23న గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ఈచిత్రాన్ని పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ , అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి.

# విశాల్ పాన్‌ఇండియా మూవీ 'లాఠీ'



యాక్షన్ హీరో విశాల్ హీరోగా , ఏ వినోద్ కుమార్ దర్శకత్వంలో రానా ప్రొడక్షన్స్‌పై రాబో తున్న హై ఆక్టివ్ యాక్షన్ ఎంటర్ టైనర్ లాఠీ. రమణ, నంద సంయుక్త నిర్మాణంలో భారీగా తెరకెక్కు తున్న ఈచిత్రం నుంచి ఇప్పటికే విడు దలైన ప్రమోషనల్ మెటీరియల్ సినిమాపై క్యూరియాసిటీని పెంచాయి.. లాఠీ మూవీ మేకర్స్ మరోబిగ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈచిత్రం టీజర్, ఫస్ట్ సింగల్, గ్లింప్స్‌ను నవంబర్ 13న సాయం త్రం 6.30 గంటలకు జెఆర్సీ కన్వెన్షన్ హాలు వేదికగా ప్రదర్శించనున్నట్టు తెలిపారు.. తెలుగు, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల కానున్న ఈ పాన్‌ఇం డియా చిత్రంలో విశాల్ సరసన సునయన హీరో యిన్‌గా నటిస్తోంది.. లాఠీలో అద్భుత మైన యాక్షన్ సీక్వెన్సులు ఉండబోతు న్నాయి. ద్వితీయార్ధంలో ఉండే 45 నిమి షాల యాక్షన్ సీక్వెన్స్‌లు సినిమాకే హైలెట్ కానున్నాయి.. దిలీప్ సుబ్బరాయణ ఫైట్ సీక్వెన్స్‌లను కంపోజ్ చేశారు.

# ఆది సాయికుమార్ 'సీఎస్‌ఐ సనాతన్'



చాగంటి ప్రొడక్షన్స్‌లో ఆది సాయికుమార్ హీరోగా నటిస్తున్న చిత్రం సీఎస్ఐ సనాతన్.. ఈచిత్రం లో క్రైమ్‌సీన్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ గా ఆది సాయికుమార్ ఒక రొత్త రోల్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. క్రైమ్ బ్యాక్‌డ్రాప్‌లోగ్రిప్పింగ్ థ్రిల్లర్‌గా రూపొందు తున్న ఈచిత్రం టీజర్‌ను ప్రముఖ దర్శకుడు బాబీ విడుదల చేశారు. టీజర్ బాగుందని ఆయన యూనిట్‌కు విషెస్ తెలిపారు. ఈ టీజర్‌ను పరిశీలిస్తే.. విక్రమ్ అనే ప్రముఖ పారిశ్రామికవేత్త యువకుడి హత్యకేసును ఛేధించ టానికి రంగంలోకి దిగిన క్రైమ్ సీన్ ఆఫీసర్‌గా ఆది సాయి కుమార్ ఇంటెన్స్ పెర్ఫా మెన్స్ చూపిం చారు. ఒక హత్య జరిగిం దంటే హంతకుడు తప్పకుండా ఉంటాడు. ఐదుగురు అనుమానితులు ఐదు డిఫరెంట్ వెర్షన్స్ విన్పిస్తున్నారు. వాటిలో ఏది నిజం అనేది ఆయన విచారణలో తెలుసుకునే క్రమం ఆసక్తిగా ఉండనుంది. తుది మెరుగులు దిద్దుకుంటున్న ఈసినిమాను త్వరలోనే ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తామని యూనిట్‌తెలిపింది.

# 'మట్టి కుస్తీ' వచ్చే నెల 2న



హీరో విష్ణు విశాల్ హీరోగా చెలాన అయ్యావు దర్శకత్వంలో తెరకెక్కు తున్న స్పోర్ట్స్ డ్రామా మట్టి కుస్తీ.. ఆర్‌టి టీమ్‌వర్క్స్, విష్ణువిశాల్ స్టూడి యోస్ బ్యానర్లపై మాస్ మహారాజా రవితేజతో కలిసి విష్ణు విశాల్ నిర్మిస్తు న్నారు. ఎఫ్ఐఆర్ తర్వాత రవితేజతో విష్ణువిశాల్‌కి ఇది రెండో బ్యాక్‌టు బ్యాక్ అసోసి యేషన్,. విష్ణు విశాల్‌కు జోడీగా ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్‌గా నటిస్తోం ది. మేకర్స్ తాజాగా సినిమా విడు దల తేదీని ప్రకటించారు. ఈ చిత్రం డిసెంబర్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో ఫిరోషియస్ లుక్‌లో ఐశ్వర్య కుర్చీపై కూర్చొని ఉండగా, విష్ణువిశాల్ ఆమె వెనుక నిలబడి ఉన్నారు. ఫస్ట్, సెకండ్ పోస్టర్స్ ద్వారా మేకర్స్ సినిమాలోని యాక్షన్, రొమాంటిక్ సైడ్స్ చూపించారు. రిలీజ్ డేట్ పోస్టర్ సినిమాలో స్త్రీ పాత్రకు ఉన్న ప్రాధాన్యతను తెలియ జేస్తోంది. హైయాక్షన్‌తో సినిమాలో విష్ణువిశాల్ రెజ్లర్‌గా నటిస్తున్నారు. ఈసినిమా ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ దశలో ఉంది. జస్టిస్ ప్రభాకరన్ సంగీతం అందిస్తున్నారు.




న్యూ ఫొటోలుక్ పాయల్ రాజ్‌పుత్

# అయిదు కథలతో ..మీట్ క్యూట్



వాల్‌పోస్టర్ సినిమా బ్యానర్‌పై వైవిధ్యమైన చిత్రాలను రూపొం దిస్తున్న నాచురల్‌స్టార్ నాని, ప్రశాంతి త్రిపురనేని మరో యూనిక్ ప్రాజెక్టు మీట్ క్యూట్.. నాని సోదరి దీప్తి గంటా ఈచిత్రంతో దర్శకురాలిగా పరిచయం అవుతు న్నారు.. మీట్ క్యూట్ అయిదు కథలతో క్యూట్ ఎంథాలజీగా ఉండబో తోంది.. ఒక కథలో సత్యరాజ్ కీలక పాత్ర పోషిస్తు న్నారు. రోహిణి మొల్లేటి, ఆదాశర్మ, వర్షా బొల్లమ్మ, ఆకాంక్ష సింగ్,రుహానీ శర్మ, సునైనా , సంచిత పూనాచ ఫీమేల్ లీడ్స్‌గా, అశ్విన్ కుమార్, శివ కందుకూరి, దీక్షిత్ శెట్టి, గోవింద్ పద్మ సూర్య,రాజా కథానా యకులుగా నటిస్తున్నారు. ప్రముఖ స్ట్రీమింగ్ ఫ్లాట్‌ఫామ్ సోనీ లివ్ ఈ ఎంథాలజీ హక్కులను పొందింది.. త్వరలో ప్రత్యే కంగా ఓటిటి ఫ్లాట్ ఫామ్‌లో స్క్రీనింగ్ చేయనుంది.. ఓ క్యూట్ పోస్టర్ ద్వారా మేకర్స్ అదే విషయాన్నిన ప్రకటించారు. ఈ చిత్రం టీజర్‌ను శనివారం విడుదల చేయనున్నారు. ఈ ఎంథాలజీ అంతా అందమైన యాదృచ్ఛిక సంఘటనలు, గొప్పసంభాషణలు హార్ట్ వార్మింగ్ క్షణాల సమా హారంగా ఉండబోతోంది.. ఈ ఎంథాలజీలో ప్రముఖ తారాగణంతోపాటు ప్రతిభావంతులైన సాం కేతిక నిపుణులు పనిచేస్తున్నారు. వసంత్ కుమార్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తున్నారు.

# చంద్ర సిద్ధార్ధచే 'అనంత' టీజర్



డిఫరెంట్ కాన్సెప్ట్‌తో సైంటిఫిక్ థ్రిల్లర్‌గా అనంత సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తు న్నారు. ప్రశాంత్‌కార్త, రిత్తిక చక్రవర్తి హీరోహీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈచిత్రానికి మధు బాబు దర్శక త్వం వహిస్తున్నారు. ఎ ప్రశాంత్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. చిత్రంలో అనీష్ కురువిళ్ల, లయన సింప్సన్, శ్రీనివాస్ జె. గడ్డం, రమేష్‌కె, అనిల్‌కుమార్, కీర్తి ఇతర ముఖ్యపాత్రలు చేస్తున్నారు. ఘంటసాల విశ్వనాథ్ సంగీతం అందిస్తు న్నారు. ఓవైపు షూటింగ్ చేస్తూనే, మరోవైపు ప్రమోషన్స్ నిర్వహిస్తున్నారు. తాజాగా ప్రముఖ దర్శకుడు చంద్ర సిద్ధార్థ చేతులమీదుగా ఈచిత్రం టీజర్‌ను విడుదల చేశారు. ఒక నిమిషం రెండు సెకనుల నిడివితో కట్ చేసిన ఈ టీజర్‌లో సినిమాసోల్ ఏంటనేది స్పష్టమయ్యేలా ఆసక్తికర సన్నివేశాలు చూపించారు. చిత్రంలో ఇన్వెస్టి గేషన్‌తోపాటు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఉంటాయని టీజర్‌ద్వారా ప్రేక్షకులకు తెలిపారు. ఈ వీడియో లో ఘంటసాల విశ్వనాథ్ బ్యాగ్రౌండ్ స్కోర్ , సిద్ధు సోమిశెట్టి డిఒపి హైలెట్‌గా నిలిచాయి.. ఈసందర్భంగా చంద్ర సిద్ధార్థ మాట్లాడుతూ, సినిమా చాలా బాగా వచ్చిందని తెలుస్తోందన్నారు. ఇది రెగ్యులర్ సినిమాలా కాదని డిఫరెంట్ పాయింట్స్ టచ్ చేస్తూ ఈ అనంతను రూపొందించినట్టు తెలుస్తోం దన్నారు.. ఇలాంటి సినిమా లను ఎంకరేజ్ చేయాలని ప్రేక్షకులను కోరుకుంటున్నట్టు తెలిపారు. చిత్ర దర్శకుడు మధుబాబు మాట్లాడుతూ, ఈసినిమాలో ఓ ప్రయోగం చేశామని తెలిపారు. కథ వినగానే ప్రశాంత్ ముందు కొచ్చి ఈసినిమా చేశారన్నారు. గ్లోబల్ సబ్జెక్టుతో రాబోతోందన్నారు. కార్యక్రమంలో హీరో ప్రశాంత్‌రాజు తదితరులు మాట్లాడారు.

# పాన్‌ఇండియా స్టార్..
# 20 ఏళ్ల సినీ ప్రస్థానం




రెబల్ స్టార్ వారసత్వంతో పాటు కొండత ఆత్మవిశ్వాసం,, ప్రతిభతో బాలీవుడ్‌లో 'ఈశ్వర్' మూవీతో అడుగుపెట్టారు ప్రభాస్.. తొలి చిత్రంలోనే ఆయన చూపించిన మెచ్యూర్డ్ పెర్ఫామెన్స్ ఇండస్ట్రీకి మరోస్టార్ దొరికేశాడనే ఇండికేషన్స్ పంపించింది.. ఈశ్వరసినిమా ఘన విజయం సాధించటంతో ప్రభాస్ స్టార్‌డమ్ ఖాయమైంది.. ఈసినిమా విడుదలై శుక్రవారానికి 20 ఏళ్లు.. నవంబర్ 11, 2002లో ఈశ్వర్ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈసినిమా 20వ యానివర్సటీ అంటే ట్వంటీ ప్యాబులస్ ఇయర్ టు డార్లింగ్ ప్రభాస్ అని సెలబ్రేట్ చేసుకుంటున్నారు. ఈశ్వర్ సినిమా వేసిన బలమైన పునాదతో పాన్‌ఇండియాస్టార్‌డమ్ అనే సౌధాన్ని అందంగా నిర్మించుకున్నారాయన.. సక్సెస్ వెంట పరుగులు పెట్టే స్వభావం ఆయనలో ఎక్కడా చూడం.. మనసుకు నచ్చిన కథలను ఎంచుకుంటూ వాటితోనే సక్సెస్‌లు సాధించారు. మచ్చలేని తన వ్యక్తిత్వం, సింప్లిసిటీ ఆయనకు కోట్లాది మంది అభిమానులను సంపాదించి పెట్టింది.. వర్షం, చత్రపతి, బిల్లా,డార్లింగ్, మిస్టర్ పర్ఫెక్ట్, మిర్చి, బాహుబలి , సాహో వంటిభారీ విజయాలను సాధిస్తూ బాక్సాఫీసుకు కింగ్ సైజ్ కలెక్షన్లు చూపించారు. 20 ఏళ్ల ప్రభాస్ నటన ప్రస్థా నం తెలుగు చలన చిత్ర పరిశ్రమలో చరిత్రలోసువర్ణా ధ్యాయమే .. ఆయన సృష్టించబోతున్న కొత్త చరిత్రకు ఆరంభమే. బాహుబలి ప్రపంచస్థాయి విజయం తర్వాత ప్రభాస్ పాన్ వరల్డ్ స్టార్ అయ్యారు. దానికి తగ్గట్టే ఆయన తన లైనప్ చేసుకున్నారు.. అన్నీ పాన్‌ఇండియా పాన్ వరల్డ్‌సినిమాలే.. ఇలా కాక మరోలా ఆయన ఇమేజ్ అంగీక రించే పరిస్థితి లేదు. ప్రభాస్‌తో కేవలం తెలుగుకు పరిమి తమయ్యే సినిమాలు ఊహించలేం.. స్కై రేంజ్‌లో ఎదిగిన డార్లింగ్ ఇమేజ్ ఆయన రానున్న సినిమాలన్నీ మంచి ఉదాహరణలే.. ప్రస్తుతం ఆయన నటస్తున్న మూడు చిత్రాలు ఆదిపురుష్, ప్రాజెక్టు కె. సలార్ సెట్స్‌మీద ఉన్నాయి. ఈ మూడు చిత్రాలను వీలైనంత త్వరగా మూర్తిచేసి ఒక్కొక్కటిగా తెరపై తీసుకురాబోతున్నారు.. ఈ సినిమాలన్నీ భారతీయ సినీ పరిశ్రమ గర్వించేస్థాయి ప్రొడక్షన్ వాల్యూస్‌తో తెరకెక్కుతున్నాయి. బ్యాక్ టు బ్యాక్ రిలీజెస్‌తో ఇక రానున్నది ప్రభాస్ అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలే అని చెప్పవచ్చు. ఇరవై ఏళ్లలో ప్రభాస్ సాధించిన ఘనత ఇది. అయినా ఇది ఆరంభమే అనేంత ఉత్సాహం ఈ పాన్‌ఇండియా స్టార్‌ది.. ఇదే ఉత్సాహంతో మరెన్నో మంచి వండర్‌ఫుల్ ఇయర్స్ ఆయన జర్నీ చేయాలని కోరుకుందాం.



**ఇష్టపడి సినిమా చేయటమే ఆయనకు తెలుసు. ఇదెలాంటి విజయాన్ని సాధిస్తుందనే లెక్కలు వేసుకోవటం ఆయనకు తెలియదు.. కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉన్నపుడు బాహుబలి రెండు భాగాల కోసం నాలుగైదేళ్లు డేట్స్ కేటాయించటం ప్రభాస్ సాహసానికి నిదర్శనం.. ఆ సినిమాల కోసం ప్రభాస్ పడిన కష్టాన్ని దర్శకుడు రాజమౌళి స్వయంగా పలు సందర్భాల్లో తెలిపారు. సహజంగా, ఒక స్టార్ హీరో సినిమా విడుదలైతే ఆయన అభిమానులు థియేటర్ల వద్ద సందడి చేస్తుంటారు.. కానీ ప్రభాస్ సినిమా అభిమా నులందరిదీ.. ఆ గ్రాండియర్‌ను తెరపై ఎంజాయ్ చేసేందుకు పలానా హీరోఫ్యాన్స్ అనే బేధమే లేదు. హీరోలందరి ఫ్యాన్స్ ఇష్టపడే స్టార్ ఆయన..**


# కార్తీక్ రాజు, త్వరితనగర్ జంటగా కొత్త చిత్రం

కార్తీక్ రాజు, త్వరిత నగర్ హీరోహీరోయిన్లుగా దండమూడి బాక్సాఫీస్, సాయి స్రవంతి మూవీస్ ప్రొడక్షన్ నెం2 శుక్రవారం లాంఛనంగా ప్రారంభమైంది.. అంజీరామ్ దర్శకత్వంలో దండమూడి అవనింద్రకుమార్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు.. తొలిసన్నివేశానికి నిర్మాత దండమూడి అవనింద్రకుమార్ క్లాప్ ఇచ్చారు.. ప్రముఖ సింగర్ మనో కెమెరా స్విచ్చాన్‌చేశారు.



ఆకాష్ పూరి గౌరవ దర్శకత్వం వహించారు. ప్రముఖ పాటల రచయిత భాస్కరభట్ల స్క్రిప్టును అందించారు. ఈసందర్భంగా నిర్మాత దండమూరి అరవింద్‌కుమార్‌మాట్లాడుతూ,మా ప్రొడక్షన్2 పూజా కార్యక్రమాలు జరిగాయని, సినిమాను ప్రారంభించామన్నారు. హైదరాబాద్, బ్యాంకాక్, పుకెట్ సహా పలు ప్రాంతాల్లో చిత్రీకరించటానికి సన్నాహాలు జరుగుతున్నాయ న్నారు. 35-40 రోజుల్లో మూవీ షూటింగ్ పూర్తిచేయాలనే ప్లాన్‌చేసినట్టు తెలిపారు. హీరో కార్తిక్‌రాజు మాట్లాడు తూ నిజ సంఘటనల ఆధారంగా రూపొందుతున్న లవ్ యాక్షన్ క్రైమ్ డ్రామా మూవీ అన్నారు. అనుదీప్‌సంగీతం అందిస్తున్నారని తెలిపారు. కొత్తగా ఉంటుందని, డిఫరెంట్ స్క్రిప్టు అని కచ్చితంగా చెప్పగలను అన్నారు. మంచి టీం దొరికిందన్నారు. మంచి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నామని తెలిపారు. హీరోయిన్ త్వరిత నగర్ మాట్లాడుతూ ఈ బ్యానర్‌లో పనిచేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. దర్శకుడు అంజీ రామ్ మాట్లాడుతూ, మంచి నిర్మాతలతో కలిసి పనిచేయటం గర్వంగా ఉందన్నారు. ఈ బ్యానర్‌కు మంచి పేరు తెచ్చేలా సినిమాచేస్తామని అన్నారు. కుమార్‌గారి ప్రొడక్షన్‌లో సినిమాచేయటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సోషల్ క్రైమ్‌ఇష్యూస్ ఆధారంగా రాసుకున్న కథ అన్నారు. స్క్రిప్టు చాలా అద్భుతంగా వచ్చిందన్నారు. నవంబర్ 14 నుంచి సింగిల్ షెడ్యూల్‌లో సినిమాను పూర్తిచేయాలనేది ప్లాన్‌గా తెలిపారు. హీరో కార్తీక్ రాజు, హీరోయిన్ త్వరిత నగర్ సహా మంచి టీమ్ కుదిరిందన్నారు.

# 'మాయా పేటిక' ఫస్ట్‌లుక్



జస్ట్ ఆర్డినర్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నెం2గా రాబోతున్న చిత్రం 'మాయా పేటిక' రమేష్ రాపార్తి దర్శకత్వం వహిస్తు న్నారు.. మాగుంట శరత్‌చంద్రారెడ్డి, తారక్ నాథ్ బొమ్మిరెడ్డినిర్మాతలుగా వ్యవహరి స్తున్నా రు. ఈచిత్రానికి గుణ బాల సుబ్రమణి యమ్ సంగీతం అందిస్తున్నారు. కామెడీ, డ్రామా జోనర్‌లో రూపొందు తోంది.. ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను అనసూయ భరధ్వాజ్ విడుదలచేశారు. అనంతరం యూనిట్ మీడియాతో మాట్లాడింది. హీరోయిన్ పాయల్‌రాజ్‌పుత్‌మాట్లాడుతూ, మరోమంచి చిత్రం మాయాపేటికతో మళ్లీ రాబోతున్నానని అన్నారు. అభిమానుల ప్రేమ, , సపోర్ట్ మాత్రం ఎపుడు ఉంటూనే ఉందన్నారు. వారిప్రేమను ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు. కార్యక్రమంలో రజత్ రామన్, సునీల్, యాంకర్ శ్యామల, విరాజ్, సిమ్రత్‌కౌర్, హిమజ, శ్రీనివాస్ రెడ్డి, దర్శకుడు రమేష్, నిర్మాత శరత్, అనసూయ భరద్వాజ్ తదితరులు మాట్లాడారు.

## కర్ణాటక ఆర్టీసిలో లాప్‌టాప్‌కు అదనపు ఛార్జీలు!
# ప్రయాణికుల్లో వెల్లువెత్తిన నిరసన

**బెంగళూరు, నవంబరు 11:** ఆర్టీసీబస్సుల్లో లాప్‌టాప్‌లు తీసుకెళితే అదనపు ఛార్జీల బాదుడు పెరుగుతోంది. కర్ణాటకలోని వాయవ్య కర్ణాటక రవాణ సంస్థ నడుపుతున్నఒ బస్సులో కండక్టర్ ప్రయాణికుడినుంచి లాప్‌టాప్ ఉందని టికెట్‌ఛార్జీతో పాటు అదనపు ఛార్జీని వసూలుచేయడం ఇపుడు నెట్టింట వైరల్ అవుతోంది. దీనిపై ప్రభుత్వం తీరును నిరసిస్తూ పోస్టులు వెల్లువెత్తాయి. గడగ్ జిల్లానుంచి హుబ్బల్లికి వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు ఎక్కాడు. ఆ వ్యక్తి బస్సు ఎక్కిన వెంటనే తన ప్రయాణానికి టికెట్ తీసుకున్నాడు. అయితే ఆతని దగ్గర ల్యాప్‌టాప్ ఉందనే కారణంతో అదనంగా రూ.10 ఇవ్వాలని కండక్టర్‌పట్టుబట్టాడు. ప్రయాణీకుడు ఎందుకని ప్రశ్నిస్తే అదనపు లగేజి తీసుకెళుతున్నందుకని చెప్పాడు. 30 కిలోల బరువుదాటితేనే అదనపు ఛార్జి వసూలుచేయాలని ఆప్రయాణీకుడు వాదించినా నిర్లక్ష్యంగా చెపుతూ అదనపు ఛార్జి వసూలుచేసిన వైనం ప్రయాణీకుల్లో తీవ్రనిరసనకు దారితీసింది. కిలో బరువుండే లాప్‌టాప్‌కి అసలు ఛార్జీలే ఉండవు. గతనెల 29వ తేదీనుంచి కొత్తనిబంధనలు జారీచేసింది. 30 కిలోలు దాటితేనే అదనపు ఛార్జి వసూలుచేయాలి. అంతేకాదు బస్సుల్లో పెంపుడు జంతువులు తీసుకెళితే గతంలో వాటికి ఫుల్ టికెట్ తీయించేవారు. మారిన నిబంధనలప్రకారం ఇపుడు వాటికి అరటికెట్ సరిపోతుంది. ఈక్రమంలోనే లాప్‌టాప్‌కు అదనంగా సొమ్ములు గుంజడం ప్రయాణీకుల్లో తీవ్రనిరసనకు దారితీసింది.



## మధ్యాహ్న భోజనం తిని 200 మంది విద్యార్థులు ఆసుపత్రిలో!

**పాట్నా, నవంబరు 11:** బల్లి పడినట్లు అనుమానిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని బలవంతంగా తినిపించడంతో 200 మంది విద్యార్థులు ఆస్పత్రిపాలైన ఘటన బీహార్‌లోని భాగల్పూర్‌లో చోటు చేసుకొంది. మధ్యాహ్న భోజనం చేసిన విద్యార్థులు కాసేపటికే వాంతులు చేసుకుని అనారోగ్యానికి గుర య్యారు. దీంతో పాఠశాల సమీపంలోని ఓ వైద్యకేంద్రానికి విద్యార్థులను తరలించి పోలీ సులకు సమాచారం అందించారు. 8వ తరగతి విద్యార్థి ప్లేట్‌లో చనిపోయిన బల్లి కనిపించడంతో ఈ విష యాన్ని విద్యార్థులు ప్రధానో పాధ్యాయుడికి చెప్పారు. కానీ ఆయన దానిని బల్లి కాదని, వంకా యని విద్యార్థులకు చెప్పా డు. పాఠశాల అధికారులు కూడా విద్యార్థులను ఆహా రం తినాలని బలవంతంచేశారు. ఆ ఆహారం తిన్న తర్వాతే విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనను విద్యాశాఖ తీవ్రంగా ఖండించింది. పోలీసులు కూడా ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టారు. ప్రధానోపాధ్యాయుడు, సిబ్బంది తప్పుచేసినట్లు తేలితే అరెస్టు చేస్తామని పేర్కొన్నారు.



## గుజరాత్ ఎన్నికల్లో 'సౌరాష్ట్ర'పైనే ఎక్కువ ఫోకస్
# కోస్తాబెల్ట్‌పై కాంగ్రెస్, బిజెపి, ఆప్‌ల పిల్లిమొగ్గలు

**అహ్మదాబాద్, నవంబరు 11:** గుజరాత్ అసెంబ్లీ ఎన్నికలకు సౌరాష్ట్ర ప్రాంతం ఎంతో కీలకంగా మారుతుంది. ఈప్రాంతంలో ఉన్న 48 సీట్లే ఏ పార్టీ అధికారంలోకి రావాలన్నా గుజరాత్‌లో కీలకంగా మారుతుంది. మొత్తం 182 అసెంబ్లీస్థానాల్లో సౌరాష్ట్ర ప్రాంతంలో 48 స్థానాలున్నాయి. ఈ ప్రాంతంలో చెప్పుకోదగిన జనాభా పటీదార్లే ఉన్నారు. ఇతర వెనుకబడిన తరగతుల జనాభా కూడా ఇక్కడ అధికమే అందువల్లఎన్నికల్లో అధికారం చేపట్టాలంటే ఈ 48 స్థానాల ఓటర్లు ఎంతో కీలకంగామారుతున్నారు. యఅధికారంలోని బిజెపి రావాలనా, విపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ గెలవాలన్నా ఈ సీట్లే కీలకం. 2017 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఈప్రాంతంలో 28స్థానాలు లభించాయి. అంతకుముందు ఎన్నికలకంటే 15స్థానాలు ఎక్కువ సాధించింది. భారతీయ జనతాపార్టీ మెజార్టీ సీట్లను సాధించుకోకుండా 99 స్థానాలకే పరిమితం చేయగలిగింది. శతాధిక వర్షపార్టీ చెప్పుకోదగిన స్థాయిలో ఈప్రాంతంలో ఓటుబ్యాంకును సాధించింది. 2015లో పటీదార్ రిజర్వేషన్‌కోటా ఉద్యమంలో కాంగ్రెస్ ఇక్కడి ఓటర్లకు వెన్నుదన్నుగా నిలిచింది. అయితే వచ్చేనెలలో జరిగే ఎన్నికల్లో అంతకుమించిన స్థానాలను ఈప్రాంతంలో సాధిస్తుందా అన్నది చెప్పలేం. పటీదార్ ఉద్యమనేత బిజెపి టికెట్‌సాధించుకున్నాడు. వీటికితోడు అరవింద్‌కేజ్రీవాల్ ఆధ్వర్యంలోని ఆమ్ ఆద్మీపార్టీ కూడా ఈప్రాంతంలో పట్టుసాధిస్తోంది. ఆపార్టీకూడా పటీదారు ఓటుబ్యాంకుపై కన్నేసింది. గత ఎన్నికల్లో బిజెపికి ఈ ప్రాంతంలో కేవలం 19స్థానాలుమాత్రమే లభించాయి. 2012లో అయితే 30స్థానాలు రాబట్టింది. ఎమ్మెల్యేలను ఫిరాయింపులకు ప్రోత్సహించడంద్వారా ఈప్రాంతంలో పట్టును నిరూపించుకునే యత్నాలు భారీగానే చేసింది. 11జిల్లాలు ఈప్రాంతంలో ఉన్నాయి. సురేంద్రనగర్, మోర్బి, రాజ్‌కోట్, జామ్‌నగర్; దేవ్‌భూమిద్వారక, పోర్బందర్, జునాగఢ్, గిర్‌సోమ్‌నాథ్, అమ్రేలి, భావ్‌నగర్, బోటాడ్‌జిల్లాలు సౌరాష్ట్ర రీజియన్‌లోనే ఉన్నాయి. 2017 ఎన్నికల్లో బిజెపి మోర్బి, గిర్‌సోమ్‌నాథ్, అమ్రేలిజిల్లాల్లో ఒక్కసీటుకూడా గెలవలేకపోయింది. రెండుదశాబ్దాలుగా గుజరాత్‌లో అధికారానికి దూరం అయిన కాంగ్రెస్ 2017నాటి ప్రాభవం అయినా దక్కించుకుంటుందా అన్నదే ఇపుడు చర్చనీయాంశం అవుతోంది. 2015లో పటీదార్లు అధికారంలోని బిజెపికి వ్యతిరేకంగా ఉన్నారు. కానీ ఇపుడు ఆతీరు మారింది. 2019లో కాంగ్రెస్‌పార్టీలోచేరి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితుడయిన హార్దిక్‌పటేల్ బిజెపిలో చేరి విరంగం స్థానంనుంచి పోటీచేస్తున్నారు. మొట్టమొదటిసారి 182 స్థానాలకు పోటీచేస్తున్న ఆమ్ ఆద్మీపార్టీ కాంగ్రెస్ ఓటు బ్యాంకును ఎంతోకొంత చీలుస్తుందన్నది నిర్వివాదాంశం. పటీదార్ కులస్తుల్లోని యువజనాభా అరవింద్‌కేజ్రీవాల్‌కు ఆకర్షితులవుతున్నారు. పటీదార్లనుంచి కోల్పోయిన మద్దతును ఈసారి బిజెపి ఒబిసి ఓటుబ్యాంకునుంచి రాబట్టేయత్నాలు చేస్తోంది. ఈ 11 జిల్లాల్లోను కోస్తా ప్రాంతంలో 40శాతం స్థానాల్లో ఓటుబ్యాంకును కలిగి ఉంది. సౌరాష్ట్రలోని సూరత్‌ప్రాంత యువ ఓటర్లు ఈసారి ఆప్‌కు ఆకర్షితుల వుతున్నారు. బిజెపి, కాంగ్రెస్‌లను పక్కనపెట్టాలని చూస్తున్నారు. దీనితో బిజెపికంటే ఇపుడు కాంగ్రెస్‌కే ఎక్కువ నష్టం కలుగుతుంది. దీంతో కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాంతంలో మెజార్టీ జనాభా ఉన్న కోలి, ఇతర ఒబిసి కులాల ఓటుబ్యాంకుపైనే ఆధారపడుతోంది. పటీదార్ కోటా ఉద్యమం కారణంగానే సౌరాష్ట్ర ప్రాంతంలో కాంగ్రెస్‌కు ఎక్కువస్థానాలు లభించాయి. ఐదేళ్ల తర్వాత ఇపుడు ఆప్రాంతంలో ఆనాటి ఉద్వేగంలేదు. సరికదా నాయకులు కూడా అధికార పక్షంవైపునకు వచ్చేసారు. 2017 ఎన్నికలతర్వాతనుంచి కూడా బిజెపి ఈ ప్రాంతంలోని ఎమ్మెల్యేలను ప్రలోభపెట్టడం ప్రారంభించింది. వీరిలో కొందరు అత్యంత శక్తివంతమైన నాయకులు, కుల ఓటుబ్యాంకును ప్రభావితం చేయ గలిగే వారున్నారు. బిజెపి టికెట్ల కేటాయింపుపరంగా కాంగ్రెస్‌నుంచి వచ్చిన ఎమ్మెల్యేలు, కొత్తముఖాలకే ప్రాధాన్యతనిచ్చింది. మొత్తం 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో పార్టీ ఫిరాయించిన సగం మంది ఎమ్మెల్యేల్లో సగం మంది సౌరాష్ట్ర ప్రాంతంలోని వారే ఉన్నారు. బిజెపి 160 మంది మొదటిజాబితాలో కాంగ్రెస్‌నుంచి ఫిరాయించిన ఎమ్మెల్యేలో అధికులకే సీట్లు కేటాయించింది. సుమారు డజనుకుపైగా సిట్టింగ్‌లకు టికెట్ తిరస్కరించిన బిజెపి ఈసారి కొత్తముఖాలకు ప్రాధాన్య తనిచ్చింది. మాజీ ముఖ్యమంత్రి విజయ్‌రూపాని, సీనియర్ నేత ఆర్‌సి ఫాల్దు వంటివారికి కూడా టికెట్లు ఇవ్వలేదు. కాంగ్రెస్ పార్టీపరంగా ఈ కోస్తాబెల్ట్‌లో ఒబిసి ఓటుబ్యాంకుతో కొంత పటిష్టంగా కనిపిస్తోంది. మొత్తంగాచూస్తే ఇపుడు గుజరాత్ ఎన్నికల్లో మూడు పార్టీలకు కూడా సౌరాష్ట్రప్రాంతం అత్యంత కీలకంగా మారుతోంది.

## రెట్టింపుస్థాయిలో నగదు మద్యం స్వాధీనం
### హిమాచల్, గుజరాత్‌లలో పెరిగిన అధికారుల సోదాలు

**న్యూఢిల్లీ, నవంబరు 11:** హిమాచల్‌ప్రదేశ్ అసెంబ్లీకి జరగనున్న ఎన్నికల సందర్భంగా అధికారులు భారీ మొత్తంలో నగదు, మద్యం స్వాధీనంచేసుకున్నారు. గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో ఎన్నికలకు సంబంధించి పార్టీలు గుప్పించిన ఉచితాలపైనా ఎన్నికల సంఘం దృష్టిసారించింది. హిమాచల్‌ప్రదేశ్‌లో స్వాధీనం చేసుకున్న వాటి విలువ మొత్తం 50.28 కోట్లుకాగా, గుజరాత్‌లో ఈ మొత్తం 71.88 కోట్లవరకెఊ ఉంది. ఎన్నికలసంఘం శుక్రవారం రికార్డుస్థాయిలో నగదు, మద్యం, ఇతర ఉచితాల హామీల ఉత్పత్తులను రెండురాష్ట్రాలనుంచి స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించింది. గత ఎన్నికల్లో 9.03 కోట్లు స్వాధీనంచేసుకుంటే ఈసారి హిమాచల్‌ప్రదేశ్‌లో మొత్తం 50.28 కోట్లు స్వాధీనంచేసుకున్నారు. గుజరాత్‌లో అయితే ఎన్నికల ప్రకటన వెలువడిన తర్వాతనుంచి ఇప్పటివరకూ గుజరాత్‌లో 71.88 కోట్లు మొత్తం స్వాధీనంచేసుకున్నారు. 2017 అసెంబ్లీ ఎన్నికల్లో అయితే 27.21 కోట్లు పట్టుకున్న అధికారులకు ఈసారి రెట్టింపు స్థాయిలో ఉంది. హిమాచల్‌ప్రదేశ్‌లో ఎన్నికల పోలింగ్ శనివారం జరగ నుండగా గుజరాత్‌లో డిసెం బరు ఒకటి, ఐదు తేదీల్లో జరగనున్నట్లు ఎన్ని కల సంఘం ప్రకటించింది.

## మా అమ్మమ్మే నాకు రోల్‌మోడల్
# ఒడిశా పర్యటనలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**భువనేశ్వర్, నవంబరు 11:** చిన్నతనంనుంచి తనకు తన బామ్మ స్ఫూర్తిదాయకంగా నిలిచిందని, ఆమే తనకు రోల్‌మోడల్ అని రాష్ట్రపతి ద్రౌపది ముర్మ వెల్లడించారు. తన స్వరాష్ట్రం ఒడిశాలో రెండురోజులపర్యటనకు వచ్చిన ద్రౌపది ముర్మురెండోరోజు తాను చదువుకున్న పాఠశాలను సందర్శించి అక్కడి విద్యార్థులు, ఆనాడు తనతో చదువుకున్న సహచరులతో ముచ్చటించారు. తపోబన్ హైస్కూలును రాష్ట్ర ఎస్‌సిఎస్టీ విభాగం నిర్వహిస్తున్నది. తాను ఈస్కూలుకు తరచూ వస్తుంటానని, తనతోపాటు తన కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితులు అనేకమంది ఈ స్కూలులోనే చదువుకున్నారని అన్నారు. ఆనాటి స్కూలుకు ఇప్పటికీ ఎంతో తేడా ఉందని, ఆనాడు అంతా మట్టితోనే స్కూలు ఉండేదని, ఇపుడు కాంక్రీటు రూఫ్‌తో పటిష్టంగా మారిందని సంతోషం వ్యక్తంచేసారు. ప్రోటో కాల్‌ను కూడా పక్కనపెట్టి, టీచర్లు, విద్యార్థినులతో ఫోటోలు దిగారు. తాను ఉపర్‌బేదా గ్రామానికి చెందిన పాఠశాలలోనే చదివిన అంశాన్ని ఆమె గుర్తుచేసారు. ఈస్కూలుకు రావడంతోనే తనకు తాను చదివిన పాత రోజులు అక్కడ గడిపిన సమయం గుర్తుకువస్తోందన్నారు. మారుమూల గ్రామంలో ఉండటంతో బయటి ప్రపంచంలో ఏంజరుగుతుందో కూడా తనకు తెలియదని తనకు రోల్‌మోడల్ అంటూ అప్పట్లో ఎవరూ లేరని, తన బామ్మగారే తనకు రోల్‌మోడల్ అని అన్నారు. ఆమె ఎంతో సాహస వంతురాలని, అందరికీ ఎంతో కొంత సాయం చేసేవారని, అస్వస్థతకు లోనయిన అందరికీ సేవలం దించే వారని, గర్భిణీలకు వారి ప్రసవసమయాల్లో ఎంతో సాయంచేసేవారని పేర్కొన్నారు. తాను విద్యార్థిగా ఉన్న కాలంలో బస చేసిన హాస్టల్ కూడా ఆమె సందర్శించారు. 1970 నుంచి 74 వరకూ తబోబన్ హైస్కూలులోనే చదివారు. దేశ ప్రథమ మహిళ శుక్రవారం అక్కడి విద్యార్థినులందరితోను ప్రేమగా మాట్లాడారు. స్కూలుపరిధిలోని కుంతలకుమారి సబత్ గిరిజన బాలికల హాస్టల్‌ను సందర్శించడం పట్ల ఎంతో సంతోషంగా ఉందని ఆమె అన్నారు. తన విద్యార్థిజీవితంలో మరపురాని గుర్తులన్నీ ఇక్కడే ఉన్నాయని ఆమె చెప్పారు. హాస్టల్ విద్యార్థినులు, ఉపాధ్యాయులందరితోను ఆమె ఆప్యాయంగా మాట్లాడారు. సందర్శకుల రిజిస్టరులో ఆమె సంతకంచేసారు.



## ఒక్కరోజులో కరోనా కేసులు 837, ఒకరు మృతి
### దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,46,64,810

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,నవంబర్11:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 837 కేసులు నమోదయ్యాయి. ముగ్గురు మరణించారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,64,810కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,21,538మంది కోలుకోగా 12,752మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,520కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.78 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,33,981కి చేరగా,79,84,359మంది వరకు కోలుకున్నారు.1,48,398మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,23,897కి చేరింది.అందులో 67,49,997మంది కోలుకున్నారు.71,427మంది మర ణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,70,198కి చేరింది.అందులో 40,28, 055మంది కోలుకున్నారు.40,300మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,93,207కి చేరింది.35,54,333మంది కోలుకున్నారు. 38,048 మంది మరణించారు.

## భారత్‌జోడో యాత్రలో శివసేన
# రాహుల్ వెంట నడిచిన ఆదిత్యథాకరే

**ముంబయి, నవంబరు 11:** కాంగ్రెస్‌పార్టీ మాజీ అధ్యక్షుడు వాయనాడు ఎంపి రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్‌జోడో యాత్ర మహారాష్ట్రలోకి ప్రవేశించిన వెంటనే శివసేన ఉద్ధవ్‌థాకరే తనయుడు ఆదిత్యథాకరే రాహుల్‌కు మద్దతుగా భారత్‌జోడో యాత్రలో పాల్గొన్నారు. మహారాష్ట్రంలోని హింగిఓలిలో ఇద్దరు నాయకులు పక్కపక్కనే నడుస్తూ ప్రజలకు అభివాదంచేసారు. ఆపార్టీ నాయకుడు మహారాష్ట్ర శాసన మండలి ప్రతిపక్షనేత అంబాదాస్ దాన్వే ఆదిత్యథాకరేతోపాటే మార్చ్‌లో పాల్గొ న్నారు. మాజీ ఎమ్మెల్యే సచిన్ ఆహిర్ కూడా యాత్రకు మద్దతుగా రాహుల్‌తో కలిసి పాల్గొనడం కాంగ్రెస్; ఎంవిఎ పార్టీలకు మంచి ఊతం ఇచ్చినట్లయింది. మహారాష్ట్రకు చెందిన పలువురు ప్రముఖ నాయకులు కూడా ఆజోడో యాత్రలో పాల్గొన్నారు. జోడోయాత్రలో ప్రతిచోటా కూడా ఎన్‌డిఎ ప్రభుత్వం, బిజెపి నేతల తీరుతెన్నులు, ప్రధానిమోడీనే ఎక్కుపెట్టి విమర్శలు సంధిస్తూ ప్రజలకు ఆసక్తిని రేకెత్తిస్తున్నారు. మహారాష్ట్రలోని బిజెపి ప్రభుత్వాన్ని కూడా ఇందులోభాగంగానే ఆయన భారీ విమర్శలతో ముంచెత్తారు. మహారాష్ట్రలోని బిజెపి ప్రభుత్వం అనేక పెద్ద ప్రాజెక్టులను ఇతర రాష్ట్రాలకు తరలిపోయేలా వ్యవహరిస్తోందని విమర్శించారు. రానున్న రోజుల్లో మహారాష్ట్రలోని ముంబయి బిఎంసి ఎన్నికలు జరగనున్న తరుణంలో ఆదిత్యథాకరే వెనువెంటనే వచ్చి కాంగ్రెస్ జోడోయాత్రలోపాల్గొనడంచూస్తే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ఈ రెండుపార్టీలు కలిసి పోటీచేస్తాయన్న సంకేతాలిచ్చినట్లయింది. మహారాష్ట్రలోని నాందేడ్‌జిల్లా సేని గ్రామంలో అర్ధాపూర్‌తాలూకాలోకి వచ్చిన వెంటనే ప్రజలు రాహుల్‌పై పూలవర్షం కురిపించారు. హింగోలి జిల్లాలోని చరోంబా ఫాటావద్ద మహారాష్ట్రలోకి ప్రవేశించింది. హింగోలిలో అత్యధికశాతం మహిళలు యాత్రలో పాల్గొనేందుకు ఉత్సాహం చూపించారు. ర్యాలీలో పలువురు మాజీ సైనికులు కూడా మద్దతుగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ వన్‌ర్యాంక్ వన్‌పెన్షన్‌ను అమలు చేయాలని సూచించారు.

ముందురోజు ఎన్‌సిపి నాయకులు సుప్రియా సూలే, జితేఊంద్ర అవద్‌లు ర్యాలీలో పాల్గొన్నారు. ఎన్‌సిపి చీఫ్ శరద్‌పవార్‌ను కూడా యాత్రలో పాల్గొనాలని ఆహ్వానించారు. అయితే అస్వస్థతకు లోనుకావడంతో యాత్రలో పాల్గొన లేకపోయారని ఎన్‌సిపి నేతలు వెల్లడించారు.



## ప్రపంచదేశాల్లో 63.95 కోట్లకు చేరిన వైరస్ బాధితులు
# 66.12 లక్షలకు పెరిగిన మరణాలు

**జెనీవా, నవంబరు 11:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ వస్తున్నాయి. తగ్గినట్లే తగ్గిన వైరస్ మళ్లీ విజృంభిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా 63.95 కోట్లమందికి కరోనా సోకి 66.12 లక్షల మంది చనిపోయారు. మరో 35,802 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 61.90 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.38 కోట్లమందికిపైగా ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 23.56 కోట్లమందికికరోనాసోకి వారిలో 19.49 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 22.95 కోట్లకుపైగా నమోదుకాగా మరో 41.03 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.83 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 15.57 లక్షలమంది చనిపోయారు. మరో 7867 మందిపరిస్థిఇ ఆందోళనగా ఉంది. రికవరీలు 11.38 కోట్లకుపైగ ఆన మోదు కాగా మరో 29.92 లక్షలమందిపరిస్థితి విషమంగా ఉన్నట్లు తేలింది. ఆసియా దేశాల్లో మొత్తం 19.55 కోట్ల కుపైగా కరోనా కేసులుంటే వారిలో 14.92 లక్షలమంది చనిపోయారు. మరో 9184 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 18.82 కోట్లకుపైగా నమోదుకాగా మరో 58.17 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తు న్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.45 కోట్లకు పైగా కరోనా బాధితులుంటే వారిలో 13.34 లక్షల మంది చని పోయారు. మరో 10,115 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.29 కోట్లకుపైగా నమోదుకాగా మరో 3.29 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,57,959 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 4.19 లక్షలమంది ఇప్పటికీ ఆసు పత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఇక 19 ద్వీప కల్ప దేశాలపరంగాచూస్తే మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 21,821 మందిచనిపోయారు. రికవరీలు 1.25 కోట్లకుపైబడితే మరో 2,04,619 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేసు న్నారు. మొత్తంగాచూస్తే అగ్రరాజ్యాలకంటే చిన్నదేశాల్లోనే వైరస్ మరింతగా వ్యాప్తిచెందుతున్నట్లు తెలుస్తోంది.

## చైనాలో మళ్లీ పెరుగుతున్న
# కొత్త కేసులు

**బీజింగ్, నవంబరు 11:** కరోనా మహమ్మారి చైనాను వదలడం లేదు. దశలవారీగా వైరస్ ఆ దేశ ప్రజలను ఇబ్బందిపెడుతూనే ఉంది. వైరస్ కట్టడికి అనుసరిస్తోన్న జీరో కోవిడ్ విధానంతో చైనీయులు విలవిల్లాడుతున్నారు. తాజాగా బీజింగ్, జెంగ్‌ఝౌ నగరాల్లో భారీగా కొత్త కేసులు వెలుగుచూశాయి. ఒక్క శుక్రవారమే 10,535 మందికి వైరస్ సోకింది. ఏప్రిల్ 29 తర్వాత ఇదే అత్యధికం కావడం విశేషం. ప్రస్తుతం గాంగ్‌ఝౌ నగరం కరోనా వైరస్ కేంద్రంగా మారింది. అక్కడ కొద్దిరోజులుగా రెండు వేలకుపైగా కొత్త కేసులు వస్తున్నాయి.

## చెన్నైలో వర్ష బీభత్సం - విద్యాసంస్థల మూసివేత



**చెన్నై, నవంబరు 11:** బంగాళాఖాతంలో నెలకొన్న అల్పపీడన ద్రోణి కారణంగా తమిళనాడు వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇదే క్రమంలో గురువారం అర్ధరాత్రి నుంచి కురుస్తున్న వర్షాలతో చెన్నై మహానగరంలో పలు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. మరో 24 గంటల పాటు వర్షాలు తప్పవన్న హెచ్చరికలతో ప్రభుత్వం అప్రమత్తమైంది. రాష్ట్రవ్యాప్తంగా 5వేలకుపైగా పునరావాస శిబిరాల్ని ఏర్పాటు చేసి జనాన్ని తరలిస్తున్నారు. ఇందులో ఒక్క చెన్నై నగరంలోనే 169 క్యాంపులు ఏర్పాటు చేశారు. చెన్నైతో పాటు పలు ప్రాంతాల్లో జనాన్ని వర్షాల నుంచి రక్షించేందుకు ఎస్టీఆర్‌ఎఫ్, ఎన్టీఆర్‌ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి. దాదాపు 2వేల మందికిపైగా సహాయక సిబ్బంది సహాయక చర్యల్లో పాల్గొంటున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. చెన్నైతో పాటు తిరువల్లూరు, కాంచీపురం, చెంగల్పట్టు, రాణిపేట, వెల్లూరు, సాలెం, నమక్కల్, తిరువణ్ణామలై, కల్లకురుచ్చి, రామనాథపురం జిల్లాల్లో రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఇందులో రాణిపేట, తిరువల్లూరు, కాంచీపురం జిల్లాల్లో భారీ వర్షాలు తప్పవని వాతావరణ శాఖ హెచ్చరించింది. మిగతి జిల్లాల్లోనూ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ప్రస్తుతం తమిళనాడు-పుదుచ్చేరి మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన అల్పపీడన ద్రోణి శనివారం తీరం దాటవచ్చని తెలుస్తోంది. దీంతో రాబోయే 48 గంటల పాటు వర్షాల బెడద తప్పేలా లేదు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కూడా ఎక్కడికక్కడ జనాన్ని అప్రమత్తం చేసేందుకు ప్రయత్నిస్తోంది. అధికారులతో సిఎం స్టాలిన్ వరుస రివ్యూలు నిర్వహిస్తున్నారు.

## జిమ్‌లు, పార్కుల్లో మహిళల ప్రవేశంపై తాలిబన్ల నిషేధం

**కాబూల్, నవంబరు11:** అఫ్ఘానిస్థాన్‌లోని తాలిబన్లు తమ దేశ మహిళలపై మరిన్ని ఆంక్షలు విధించారు. జిమ్‌లు, పార్కుల్లోకి మహిళల ప్రవేశంపై నిషేధం విధిస్తున్నట్లు అక్కడి తాలిబన్ల ప్రభుత్వం తమ తాజా ఆదేశాల్లో పేర్కొంది. అమెరికా సైనికులు ఆఫ్ఘన్ నుంచి వెళ్లిపోయిన తర్వాత 2021 ఆగస్టులో ఆ దేశాన్ని తాలిబన్లు తమ చేతుల్లోకి తీసుకున్న విషయం తెలిసిందే. అప్పటి నుంచి తాలిబన్లు మహిళలపై, విద్యా సంస్థలకు వెళ్లే బాలికలపై కఠిన ఆంక్షలు విధిస్తూ వస్తున్నారు. బాలికలు, బాలురకు వేర్వేరు పాఠశాలలు నిర్వహించాలని ఆదేశించడం, మహిళా ఉపాధ్యాయులపైనా ఆంక్షలు విధించడం జరిగింది. బహిరంగ ప్రదేశాల్లో మహిళలు తల నుంచి కాలి వరకు దుస్తులు ధరించాలని ఆదేశించారు. తాజా ఆదేశాల గురించి తాలిబన్ల అధికార ప్రతినిధి మహ్మద్ అకెఫ్ మొహజెర్ వివరణ ఇచ్చారు.



## పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ స్వదేశానికి..
### దౌత్య పాస్‌పోర్టును జారీ చేసిన పాకిస్థాన్ ప్రభుత్వం

**న్యూఢిల్లీ, నవంబరు11:** పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ స్వదేశానికి వెళ్లడానికి ద్వారాలు తెరుచుకుంటున్నాయి. 2019 నుంచి ఆయన లండన్‌లో ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు తాజాగా పాకిస్థాన్ ప్రభుత్వం దౌత్య పాస్‌పోర్టును జారీ చేసింది. ఈ విషయాన్ని పాక్ మీడియా వెల్లడించింది. పిఎంఎల్ ఎన్ నేతృత్వంలోని పాక్ ప్రభుత్వం నవాజ్ షరీఫ్ ఐదేళ్లు ఉండేలా ఈ పాస్‌పోర్టు జారీ చేసినట్లు ఆయన కుటుంబ వర్గాలు వెల్లడించాయి. దీంతో ఆయన స్వదేశానికి వచ్చేందుకు అవకాశం లభించింది. ఇటీవల పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మంత్రులతో కలసి లండన్ వెళ్లారు. అక్కడ ఆయన నవాజ్‌షరీఫ్‌తో భేటీ అయ్యారు. ఆ తర్వాత ఈ పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ యేడాది ఫిబ్రవరిలో పాకిస్థాన్ ఇంటీరియర్ మంత్రిత్వశాఖ నవాజ్‌కు మూడేళ్ల కాలవ్యవధితో సాధారణ పాస్‌పోర్టు జారీ చేసింది. కానీ దీనిపై నవాజ్ అసంతృప్తితో ఉన్నారు. ఆయన ఎప్పటి నుంచో ఉన్న దౌత్య పాస్‌పోర్టు గడువు తీరిపోయింది. దానిని ఇమ్రాన్ ఖాన్ ప్రభుత్వం మాత్రం పునరుద్ధరించలేదు. ఆ ప్రభుత్వం నవాజ్‌పై పలు అవినీతి కేసులు నమోదు చేసింది. ఈ నేపథ్యంలో 2019లో నవాజ్ లండన్ వెళ్లిపోయారు. దాదాపు మూడేళ్ల తర్వాత ఆయన పాకిస్థాన్‌కు వచ్చేందుకు సిద్ధమయ్యారు. ఇమ్రాన్ ప్రభుత్వం కూలిపోయిన తర్వాత షెహబాజ్ పాస్‌పోర్టు ఇవ్వడానికి ప్రయత్నాలు మొదలుపెట్టింది.

## రిజర్వేషన్లను 77 శాతానికి పెంచుతూ జార్ఖండ్ అసెంబ్లీలో చట్ట సవరణ బిల్లు
### సభ ఆమోదం, 9వ షెడ్యూల్‌లో చేర్చాలని కేంద్రానికి విజ్ఞప్తి



**రాంచి, నవంబరు11:** ఉద్యోగాల్లో రిజర్వేషన్లను 77 శాతానికి పెంచుతూ జార్ఖండ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లుకు సభ ఆమోదం తెలిపింది. 2001 రిజర్వేషన్ల చట్టానికి సవరణ చేస్తూ ఈ బిల్లును జెఎంఎం నేతృత్వంలోని ప్రభుత్వం శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. జార్ఖండ్‌లో జెఎంఎం, కాంగ్రెస్, ఆర్‌జెడి కూటమి అధికారంలో ఉంది. ఈ మూడు పార్టీలు రిజర్వేషన్ల పెంపుకు 2019 అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చాయి. తాజా బిల్లు ప్రకారం ఎస్‌సిలకు 12 శాతం, ఎస్‌టిలకు 28 శాతం, అత్యంత వెనకబడిన వర్గాలకు(ఇబిసిలకు) 15 శాతం, ఒబిసిలకు 12 శాతం, ఆర్థిక బలహీనవర్గాలకు(ఇడబ్ల్యూఎస్ వర్గాలకు) 10 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి. గతంలో ఎస్‌సిలకు 10 శాతం, ఎస్‌టిలకు 26 శాతం, ఒబిసిలకు(ఇబిసి,ఒబిసికి కలిపి) 14 శాతం మాత్రమే రిజర్వేషన్లు ఉండేవి. పెంచిన రిజర్వేషన్లను రాజ్యాంగంలోని తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చాలని జార్ఖండ్ ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల వల్ల పెంచిన రిజర్వేషన్లను ఎవరైనా కోర్టులో సవాల్ చేస్తే చెల్లుబాటయ్యే అవకాశంలేదు. మొత్తమ్మీద రిజర్వేషన్లు 50 శాతానికి మించి ఉండేందుకు వీల్లేదు. అయితే, తాజాగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్లతో కలిపి 60 శాతం వరకూ రిరజర్వేషన్లు అమలు చేయవచ్చును. 10 శాతం ఇడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల విషయంలో పార్లమెంట్ రాజ్యాంగ సవరణ చేసిందన్నది గమనార్హం. జార్ఖండ్ అసెంబ్లీలో రిజర్వేషన్ల పెంపు బిల్లు ప్రవేశపెట్టినపుడు బిజెపి ఎమ్మెల్యేలు నిరసన తెలిపారు. తమిళనాడులోనూ ఇడబ్ల్యూఎస్ కాకుండానే 50 శాతానికిమించి రిజర్వేషన్లు అమలవుతున్నాయి. అయితే, అందుకు సంబంధించిన చట్టాన్ని తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చడం వల్ల కోర్టులో సవాల్ చేయడానికి వీల్లేకుండా పోయింది. కానీ, ప్రస్తుతం దీనిపైనా సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్లపై విచారణ పెండింగ్‌లో ఉంది.

सत्यमेव जयते
Government of India

Azadi Ka Amrit Mahotsav

# ఆంధ్ర ప్రదేశ్‌కు రూ. 10,700 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టుల బహుమతి



## శ్రీ నరేంద్ర మోది

ప్రధాన మంత్రి

ద్వారా

## శంకుస్థాపన మరియు 7 అభివృద్ధి ప్రాజెక్టులు జాతికి అంకితం

### శంకుస్థాపన చేయబడుతున్న ప్రాజెక్టులు

శ్రీకాకుళం - అంగుల్ నేచురల్ గ్యాస్ పైప్‌లైన్ (745 కిమీ) (రూ. 2658 కోట్లు)

ఎన్‌హెచ్-130సిడి యొక్క రాయ్‌పూర్ - విశాఖపట్నం ఎకనామిక్ కారిడార్‌లో 6-లేన్ల గ్రీన్ ఫీల్డ్ (రూ. 3778 కోట్లు)

విశాఖపట్నంలోని ఎన్‌హెచ్-516సి పైన కాన్వెంట్ జంక్షన్ నుంచి షీలా నగర్ జంక్షన్ వరకు 6 లేన్ల రోడ్డు మెరుగుపరచడం మరియు విశాఖపట్నం పోర్ట్ కనెక్టివిటీ కోసం అదనంగా 4 లేన్ల డెడికేటెడ్ పోర్ట్ రోడ్డు (రూ. 566 కోట్లు)

విశాఖపట్నం ఫిషింగ్ హార్బర్ ఆధునీకరణ మరియు అభివృద్ధి చేయడం (రూ. 152 కోట్లు)

విశాఖపట్నం రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి (రూ. 460 కోట్లు)

### జాతికి అంకితమిచ్చే ప్రాజెక్టులు

కృష్ణా గోదావరి డీప్ వాటర్ బ్లాక్‌లో ఓఎన్‌జిసి-యు-ఫీల్డ్ ఆన్‌షోర్ సదుపాయాలు (రూ. 2917 కోట్లు)

ఎన్‌హెచ్-326ఎ యొక్క నరసన్నపేట నుండి పాతపట్నం వరకు పునరావాసం మరియు అభివృద్ధి, శ్రీకాకుళం-గజపతి కారిడార్‌లో పవెడ్ షోల్డర్‌తో 2 లేన్లకు విస్తరించడం (రూ. 211 కోట్లు)

### ఈ ప్రాజెక్టుల యొక్క ప్రయోజనం

పైప్‌లైన్ నెట్‌వర్క్ ద్వారా ఆంధ్ర ప్రదేశ్ మరియు ఒడిషాలు పరిశుభ్రమైన గ్యాస్‌ను సరఫరా చేయడంలో స్వయం సమృద్ధి సాధిస్తాయి మరియు తమ హరిత శక్తి అవసరాలను నెరవేరుస్తాయి

జాతీయరహదారుల అభివృద్ధి తత్సంబంధిత ప్రాంతంలో సామాజిక, ఆర్థికాభివృద్ధిని ప్రోత్సహించడంతో పాటు ట్రాఫిక్‌ను కూడా సాఫీ చేస్తుంది

ఫిషింగ్ హార్బర్ అభివృద్ధి మరియు ఆధునీకరణలు, మత్స్యకారులకు మరియు చేపల వ్యాపారాలకు ఆర్థిక సుసంపన్నతను తెస్తాయి

డీప్ వాటర్ బ్లాక్‌లో కనుగొన్న గ్యాసు విలువ శక్తి భద్రతను పెంచుతుంది

శక్తివంతమైన రహదారి నెట్ వర్క్ ద్వారా స్థానిక ఉత్పత్తులు మరింత వ్యాపారాన్ని సృష్టించడం మరియు స్థానిక యువత కోసం కొత్త ఉపాధి అవకాశాలు ఏర్పాటు

విశాఖపట్నం రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి చేయడం ద్వారా ప్రయాణికులకు ప్రపంచ స్థాయికి చెందిన సదుపాయాలు

ఈ ప్రముఖుల సమక్షంలో

**శ్రీ బిశ్వభూషణ్ హరిచందన్**
గవర్నర్, ఆంధ్ర ప్రదేశ్

**శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి**
ముఖ్యమంత్రి, ఆంధ్ర ప్రదేశ్

**శ్రీ అశ్విని వైష్ణవ్**
కేంద్ర రైల్వేలు, కమ్యూనికేషన్లు, ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి

**శ్రీ ఎం.వి.వి. సత్యనారాయణ**
పార్లమెంట్ సభ్యులు (లోక్ సభ), విశాఖపట్నం

**శ్రీ జి.వి.ఎల్. నరసింహారావు**
పార్లమెంట్ సభ్యులు (రాజ్య సభ)

**శ్రీ సి.ఎం. రమేష్**
పార్లమెంట్ సభ్యులు (రాజ్య సభ)

**శ్రీ వాకాటి నారాయణ రెడ్డి**
శాసన మండలి సభ్యులు

**శ్రీ పి.వి.ఎన్. మాధవ్**
శాసన మండలి సభ్యులు

(డిడి న్యూస్‌లో లైవ్ ప్రసారం చూడండి)

**శనివారం, 12 నవంబరు, 2022 న ఉదయం 10:15 గం.లకు.**
**యూనివర్సిటీ గ్రౌండ్, విశాఖపట్నం, ఆంధ్ర ప్రదేశ్**




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.